
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
మంగళవారం 1 ఆగస్టు 2017





ముడసర్లోవ పార్కు ఆధునీకరణ నమూనా

'ముడసర్లోవ'కు మహర్దశ

- రూ.20 కోట్లతో ఆధునిక హంగులు
- సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీతో వుడా ఒప్పందం

థీమ్ పార్క్

ఒకప్పుడు సినిమా షూటింగ్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా వుండే ముడసర్లోవ పార్క్‌కు మళ్లీ పూర్వవైభవం రానుంది. జలాశయాన్ని ఆనుకుని దాదాపు ఎనభై ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి వున్న పార్క్‌ను ఆధునిక హంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ, వుడా సిద్ధమయ్యాయి. ప్రస్తుతం డిజైన్ల పరిశీలన జరుగుతుండగా అన్ని అనుకున్నట్టు జరిగితే త్వరలోనే సుందర నందన వనం మనకు కనువిందు చేయనుంది.

... వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో

- గోల్ఫ్ కోర్టు, కన్వెన్షన్ సెంటర్, వాటర్ వరల్డ్ ఏర్పాటు
- పరిశీలన దశలో పలు డిజైన్లు



పార్కులో ఏర్పాటు చేసే మినియేచర్ నమూనా

సిటీ బస్సులో కనీస ధర రూ. 5

తగ్గిన ఆర్టీసీ చార్జీ



- రెండు రూపాయలు తగ్గింపు
- మెట్రోల్లో రూ.8 నుంచి రూ.5కి...
- మూడు నెలలపాటు ప్రయోగాత్మకంగా అమలు
- నేటి నుంచే ప్రారంభం
- ఆర్టీసీ ఆర్ఎం సుధేశ్‌కుమార్

14

ఒకే రోజు 500 రిజిస్ట్రేషన్లు



- ఆనందపురం, మధురవాడల్లో వందేసి... 11
- కిటకిటలాడిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు
- ప్రభుత్వానికి రూ.50 కోట్ల వరకు ఆదాయం

భూ ఆక్రమణ ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా



- అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ
- విచారణ జరిపి న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం
- సిట్ విచారణ తీరు బాగాలేదన్న ఆరోపణ

... మెయిన్‌లో

భీమిలి మండలం చిప్పాడ, అన్నవరం గ్రామాల్లో 150 ఎకరాలు అన్యాక్రాంతం

- ఇష్టానుసారంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చేసిన తహసీల్దార్ రామారావు
- మామ పేరిట 1.5 ఎకరాలు తీసుకున్నందుకు జైలు
- మరి పెద్దల్ని సిట్ ఏమి చేయబోతోంది?



భీమిలి మండలం చిప్పాడలోని భూములు

మాన్సాస్ భూములు మెక్కిందెవరు?



మాజీ తహసీల్దార్ రామారావును ద్విచక్ర వాహనంపై జైలుకు తీసుకువెళ్తున్న దృశ్యం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖపట్నం జిల్లాలో విజయనగరం మహారాజులకు చెందిన మాన్సాన్ ట్రస్ట్ భూముల వ్యవహారం కలకలం రేపుతోంది. భీమిలి, పద్మనాభం మండలాల్లో ట్రస్టుకు వందలాది ఎకరాల భూములు వున్నాయి. ఇటీవల వైద్య కళాశాల కోసం కొన్ని భూములను వుడా ద్వారా విక్రయించారు. అప్పుడే వాటిపై భూ బకాసురుల కళ్లు పడ్డాయి. అంతే రికార్డులు రాత్రికి రాత్రి మారిపోయాయి. భీమిలి మండలం అన్నవరం, చిప్పాడ గ్రామాల్లో 150 ఎకరాల మాన్సాస్

... మిగతా 14వ పేజీలో



దేవాంతకుడు

భూ కుంభకోణంలో భీమిలి పూర్వపు తహసీల్దార్ బీవీ రామారావు అరెస్టు

- రిమాండ్ కోసం ఏసీబీ కోర్టులో హాజరుపరచిన శాంతిభద్రతల పోలీసులు
- నగర పోలీస్ కమిషనరేట్‌లో ఇదే మొదటిసారి

14



వుడా వీసీ బసంతకుమార్‌తో కరచాలనం చేస్తున్న సాయి కన్సల్టెంట్స్ ప్రతినిధి నితిన్ షా

కైలాసగిరి అభివృద్ధికి డీపీఆర్

విశాఖపట్నం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కైలాసగిరిని అధునాతనంగా అభివృద్ధి చేయడానికి విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా) మరో సంస్థతో సోమవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అంతర్జాతీయ స్థాయిలో కైలాసగిరిని అభివృద్ధి చేయడానికి గ్లోబల్ టెండర్లను ఆహ్వానించగా అహ్మదాబాద్‌కు చెందిన సాయి కన్సల్టెంట్స్ అర్హత సాధించింది. ఈ కంపెనీ ఆర్కిటెక్టులు, ఇంజనీర్లు, ల్యాండ్ స్కేపర్లు, అసోసియేట్ మేనేజర్లతో కైలాసగిరిని సందర్శించి అభివృద్ధికి సమగ్ర నివేదిక (డీపీఆర్)ను సమర్పిస్తుంది. ఇందుకు ఆరు నెలల గడువు ఇచ్చారు. ఆ తర్వాత దానికెంత వ్యయం అవుతుంది? పనులు ఎవరు చేపట్టాలనే అంశాలపై చర్చిస్తారు. కైలాసగిరి 380 ఎకరాల్లో విస్తరించి వుందని, ప్రస్తుతం అక్కడున్న తెలుగు మ్యూజియం, త్రీడీ థియేటర్, సర్క్యులర్ ట్రైన్ తదితరాలతో పాటు కొత్తగా ఏం చేయవచ్చనే అంశాలపై సాయి కన్సల్టెంట్స్ నివేదిక ఇస్తుందని వీసీ తెలిపారు.

జీవో నంబర్ 279ను రద్దు చేయకపోతే నిరవధిక సమ్మె

విశాఖపట్నం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మెకు దిగనున్నారు. పారిశుధ్య నిర్వహణను ప్రైవేటు ఏజెన్సీలకు కట్టబెడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 279ని రద్దు చేయాలని కోరుతూ జీవీఎంసీ గుర్తింపు సంఘం నేతలు జీవీఎంసీ అదనపు కమిషనర్ (జనరల్) జీవీఎస్ఎన్ మూర్తికి సోమవారం అందజేశారు. ఈ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పారిశుధ్య కార్మికులు జూలై 11 నుంచి మూడు రోజుల పాటు సమ్మె నిర్వహించారు. దీంతో జీవో అమలును రాష్ట్ర ప్రభుత్వం 15 రోజులు వాయిదా వేసి కార్మిక సంఘాలను చర్చలకు పిలిచింది. అయితే చర్చల్లో ఎలాంటి పురోగతిలేకపోవడం, జీవో అమలుకే మొగ్గు చూపుతుండడంతో కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణ పనులకు ప్రైవేటుకు అప్పగిస్తే నగరవాసులపై సర్వీసు చార్జీల భారం పడడంతో పాటు అధికారుల పర్యవేక్షణ లోపించి పనుల నాణ్యత తగ్గిపోయే ప్రమాదం వుందని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. పారిశుధ్య కార్మికులకు ఉద్యోగభద్రత లోపిస్తుందని కూడా వాదిస్తోంది. ఈ నేపథ్యలంలో నిరవధిక సమ్మెకు దిగాలని నిర్ణయించినట్టు గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.ఆనందరావు తెలిపారు. బుధవారం విజయవాడలో జరిగే చర్చల తర్వాత సమ్మె తేదీని ప్రకటిస్తామన్నారు.

వుడా సీయూపీ ఎవరు?

విశాఖపట్నం, జులై 31 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా)లో చీఫ్ అర్బన్ ప్లానింగ్ అధికారి రామతీర్థ సోమవారం పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో ప్రభుత్వం ఇంకా ఎవరినీ నియమించలేదు. తాత్కాలికంగా ప్లానింగ్ అధికారి సుబ్రహ్మణ్యానికి బాధ్యతలు అప్పగించారు. అయితే ఇప్పుడు పదవీ విరమణ చేసిన రామతీర్థ కూడా ప్లానింగ్ అధికారే. ఇక్కడ సీయూపీగా పనిచేసిన విద్యుల్లత సీఆర్‌డీఏకు బదిలీ అయ్యాక ఆ స్థాయి అధికారి ఎవరూ లేకపోవడంతో సీనియర్ పీఓ రామతీర్థను ఇన్‌చార్జిగా నియమించారు. ఇదిలావుండగా నెల రోజుల కిందట టౌన్ కంట్రీ ప్లానింగ్ విభాగం నుంచి చక్రపాణి అనే అధికారిని సీయూపీగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అప్పుడు రామతీర్థ తనకు పదవీ కాలం ఇంకా నెల రోజులే ఉందని, అంతవరకు తనను కొనసాగించాలని కోరగా... ప్రభుత్వం చక్రపాణి ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది. ఇప్పుడు తిరిగి ఆయన్నే సీయూపీగా నియమిస్తారా? లేదా మరొకరు ఎవరైనా వస్తారా? అన్నది తేలాల్సి ఉంది.

ఈహెచ్‌ఎస్‌తో ఎంతో మేలు

అవుట్ పేషెంట్లుగా ప్రభుత్వ ఆస్పత్రులలో చేరేందుకు ఉద్యోగులకు అవకాశం

దీర్ఘకాలిక రుగ్మతలకు వైద్యం పొందే వెసులుబాటు





ఉద్యోగపర్వం

(భీమునిపట్నం-రూరల్)

ప్రభుత్వ ఉద్యోగులు వివిధ ప్రైవేట్ ఆస్పత్రులలో అవుట్ పేషెంట్లుగా చేరడానికి ప్రభుత్వం ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. ప్రధాన నగరాల్లో నిర్ణయించిన కొన్ని ఆస్పత్రులలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) అమలోలు ఉంది. మరికొన్ని ఆస్పత్రులలో ఉద్యోగస్తులకు ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులను అనుమతిస్తున్నారు. ఈ అవకాశాలను చాలామంది వినియోగించుకుంటున్నారు. అయితే వివిధ రుగ్మతలకు సంబంధించి ముందుగా ఆయా ఆస్పత్రులలో అవుట్ పేషెంట్లుగా చేరడానికి కూడా వైద్య, ఆరోగ్యశాఖ అవకాశాన్ని కల్పించింది. తద్వారా రోగాలకు సంబంధించిన చికిత్సలను, శస్త్రచికిత్సలను చేయించుకోకముందే అందుకు సంబంధించిన టెస్టులు, ఇతర లాంఛనాలను పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుంది. ఇది ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తామని ప్రకటించిన ఆరోగ్య కార్డులు పంపిణీ ఇంతవరకు పూర్తిస్థాయిలో జారీ కానందున చాలామందికి అందలేదు. ఈ నేపథ్యంలో అటువంటి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే గుర్తింపు పొందిన ఆస్పత్రులలో అవుట్ పేషెంట్లుగా చేరడానికి అవకాశం కల్పించారు. అలా చేరిన సమయంలో ఉచితంగా మందులను అందించడంతో పాటు కొన్ని ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తారు. ఈ మేరకు రాష్ట్ర ఆరోగ్య కార్యదర్శి 135 నంబర్‌తో కూడిన ఉత్తర్వులను తాజాగా జారీ చేశారు.

ఆరోగ్య చికిత్సలకు అవకాశం

ఈ జీవో వల్ల ఉద్యోగులు వివిధ రుగ్మతలకు సంబంధించి గుర్తింపు పొందిన (రిఫరల్) ఆస్పత్రులలో చికిత్స పొంది అందుకయ్యే ఖర్చులను ప్రభుత్వం నుంచి పొందడానికి అవకాశం ఉంది. దీనిని మెడికల్ రీయింబర్స్‌మెంట్ విధానమని అంటారు. వీటితో పాటు ఉద్యోగుల హెల్త్ కార్డులను అనుమతిస్తున్న కార్పొరేట్ ఆస్పత్రులలో చికిత్స కోసం చేరినప్పుడు అక్కడ ఉన్న ఈహెచ్ఎస్ విభాగం సిబ్బంది, వైద్యులు అందించే ఖర్చుల ప్రతిపాదనలతో ఉద్యోగులు తమ హెల్త్ కార్డు నంబర్‌తో ఆరోగ్యట్రస్టును సంప్రదిస్తే 24 గంటల్లోగా అనుమతి లభిస్తుంది. అప్పుడు ఆయా ఆస్పత్రులలో చేరి శస్త్రచికిత్సలు చేయించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ విధంగా ఆపరేషన్లు చేయించుకున్న ఉద్యోగులు ఎటువంటి చార్జీలను ఆయా ఆస్పత్రులకు చెల్లించనవసరం లేదు. కార్పొరేట్ ఆస్పత్రులు తమ వద్ద ఉద్యోగులు చేయించుకున్న శస్త్రచికిత్సలు, మందుల ఖర్చులను నేరుగా ప్రభుత్వం నుంచి పొందుతాయి. ఈ రెండు పద్ధతుల వల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగులు చికిత్స పొందుతున్నారు. అయితే తాజా ఉత్తర్వుల వల్ల కొన్ని దీర్ఘకాలిక రోగాలకు కూడా అవుట్ పేషెంట్లుగా ఆయా ఆస్పత్రుల నుంచి వివిధ రకాల సదుపాయాలను పొందే అవకాశం లభించింది.

అవుట్ పేషెంట్లకు లభించే సదుపాయాలు



- అవుట్ పేషెంట్లుగా ఆస్పత్రులలో చేరిన ఉద్యోగులు వైద్యుని పర్యవేక్షణ, రేడియాలజీ సర్వీసు, క్లినికల్ లేబొరేటరీ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.
- అవుట్ పేషెంట్లుగా ఉన్నప్పుడు అవసరమైన మందులు ఇతర ఉపకరణాలను కూడా ఉచితంగా అందిస్తారు.
- ఆపరేషన్‌కు అవసరమైన ఎక్సరే, సిటిస్కాన్ ఏంజియోగ్రామ్, బీపీ, షుగర్ టెస్టులు, ఇతర పరీక్షలను కూడా ఉచితంగా చేస్తారు.
- ఉద్యోగికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉన్నప్పుడు అందుకు అనుగుణమైన అన్ని పరీక్షలను ఆస్పత్రిలో చేయించుకునేందుకు కూడా అవకాశం కల్పించారు. ఇందుకోసం ఎలాంటి చార్జీలు వసూలు చేయరు.
- ఒకవేళ ఉద్యోగి అవుట్ పేషెంటుగా ఆస్పత్రిలో చేరాక అతనికి వివిధ రకాల పరీక్షలను చేసిన తర్వాత శస్త్రచికిత్స అవసరం లేదని వైద్యులు నిర్ధారిస్తే ఆ టెస్టులకు అయిన చార్జీలను ఉద్యోగుల నుంచి వసూలు చేసే అవకాశం లేదు.
- అవుట్ పేషెంట్లుగా చేరిన వారి తరపున ఒకరిని సహాయకునిగా ఉంచుకోవచ్చు. వారికి కూడా ఉద్యోగి ఆస్పత్రిలో ఉన్నంతకాలం అక్కడ నిద్రించేందుకు అవకాశం ఇస్తారు.

ఎటువంటి రుగ్మతలకు అంటే..

వివిధ రోగాలకు సంబంధించి అవుట్ పేషెంట్లుగా చేరడానికి కొన్ని నియమ నిబంధనలను పొందుపరిచారు. వాటి ప్రకారం ఉద్యోగులు తమకు సంబంధించిన వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.

- ఉద్యోగులు ఎవరైనా లెప్రసీ, కేన్సర్, హైపర్ టెన్షన్, డయాబెటీస్ వంటి తీవ్రమైన రుగ్మతలు తమకు ఉన్నట్టు గుర్తించినప్పుడు వివిధ ఆస్పత్రులలో అవుట్ పేషెంట్ విభాగంలో చేరడానికి ఈ ఉత్తర్వుల ద్వారా అవకాశాన్ని కల్పించారు.



- అవుట్ పేషెంటుగా చేరడానికి ముందు ఇతర ఆస్పత్రులలో ఎక్కడైనా పరీక్షలు చేయించుకుని ఉంటే వాటి వివరాలను అందించాలి లేదా కొత్తగా అనుమానంపై పరీక్షలు చేయించుకోవడానికి కూడా ఉద్యోగులకు అవకాశాన్ని కల్పించారు
- అవుట్ పేషెంట్లుగా చేరిన వారినుంచి రూ.50 మెడికల్‌బోర్డుకు మరో రూ.100 సూపర్ స్పెషాలిటీ కన్సెల్టింగ్‌గా తీసుకుంటారు.
- అలా ఫీజు చెల్లించిన వారి పేర్లు, వివరాలు, చిరునామా, ఫోన్ నంబర్, ఎంప్లాయ్ ఐడీ నంబర్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు
- ఉద్యోగులు అవుట్ పేషెంట్లుగా నమోదైనప్పుడు తాము ఏ శాఖలో పని చేస్తున్నది, సర్వీసు ఎంత పూర్తి చేశారో, ఇంకా ఎంత సర్వీసు ఉందన్న వివరాలను కూడా నమోదు చేస్తారు.
- ఆ విధంగా నమోదయ్యాక ఆయా ఆస్పత్రులు చికిత్సలకు అయిన ఖర్చును నేరుగా ప్రభుత్వం నుంచి పొందడానికి వీలుంటుంది.
- అవుట్ పేషెంట్లుగా చేరదలచినవారు ఏరియా ఆస్పత్రులు లేదా జిల్లా ఆస్పత్రులలో మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్యలో మాత్రమే చేరాల్సి ఉంటుంది.

ఈహెచ్‌ఎస్‌కు ప్రచారం కల్పించాలి



ఉద్యోగులకు చికిత్సలు చేయించుకునే అవకాశం ఉందని చాలామందికి తెలుసు కానీ అవుట్ పేషెంట్లుగా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) ద్వారా ఆస్పత్రు లలో చేరి వివిధ సదుపాయాలు పొందే వీలున్నట్టు చాలామందికి తెలియదు. ఈ విషయంపై ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆస్పత్రుల యాజమాన్యాలు ఉద్యోగుల హెల్త్ స్కీమ్ గురించి ప్రచారం చేస్తున్న మాదిరిగా అవుట్ పేషెంట్ల విధానం గురించి కూడా తమ ఆస్పత్రుల వద్దనున్న నోటీసు బోర్డుల ద్వారా తెలియజేయాలి.

-కొలికలూరి రాజా, (గాజువాక)

పరిమితులను తొలగించాలి..



అవుట్ పేషెంట్ల విధానంలో కొన్ని పరిమితులు ఉన్నందున పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందువల్ల వాటిని తొలగించాలి. అవుట్ పేషెంట్లుగా చేరిన ప్రతివారికి ఆపరేషన్లు అవసరమవుతాయని చాలా ఆస్పత్రుల యాజమాన్యాలు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను వర్తింపజేస్తున్నాయి. అందువల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. ఆరోగ్య అవసరాల దృష్ట్యా కొంతమందికి కేవలం అవుట్ పేషెంట్ సదుపాయాలు మాత్రం కల్పిస్తే సరిపోతుంది. ప్రభుత్వం ఈ అంశంపై పునరాలోచించాలని కోరుతున్నాం.

-నడింపల్లి శ్రీనివాసరావు, పీఎంపాలెం

మీజిల్స్-రుబెల్లా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, అధికారులు, విద్యార్థులు

బీచ్ రోడ్డు: మీజిల్స్, రుబెల్లా వ్యాధులు సోకకుండా పిల్లలకు వ్యాక్సినేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. సోమవారం బీచ్‌రోడ్డులో జరిగిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఆగస్టు ఒకటి నుంచి ప్రారంభమయ్యే ఉచిత వ్యాక్సినేషన్‌కు వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. 9 నెలల చిన్నారుల నుంచి 15 ఏళ్ల వయస్సు గల పిల్లలకు మీజిల్స్ , రుబెల్లా వ్యాధులు సోకే ప్రమాదం వుందని, ఈ వైరస్ సోకకుండా జాగ్రత్త పడాలంటే ఈ టీకా వేయించుకోవాలని అన్నారు. అధిక జ్వరం, ఇతర తీవ్రమైన వ్యాధులు వున్నపుడు ఈ టీకాలు వేయించుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ , డీఎంహెచ్‌వో డాక్టర్ రమేష్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూధన్ , జేడీ రామారావు, డాక్టర్ శ్రీధర్, వైద్య, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్‌కు ఏర్పాట్లు పూర్తి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఆర్.రమేష్

విశాఖపట్నం(ఆంధ్రజ్యోతి): మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్‌కు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఆర్.రమేష్ తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి సెప్టెంబర్ ఎనిమిదో తేదీ వరకు ఐదు వారాల పాటు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. మొదటి రెండు వారాలు స్కూల్స్‌లోనే ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నామన్నారు. ప్రతి 200 మంది విద్యార్థులకు ఒక ఏఎన్ఎంను నియమించామన్నారు. జిల్లాలో 10,75,577 మంది బాలలకు వ్యాక్సిన్‌ను అందించనున్నామన్నారు. ఈ వ్యాక్సిన్‌ను ఏఎన్ఎంలు మాత్రమే అత్యంత సురక్షితమైన పద్ధతిలో చిన్నారులకు ఇస్తారన్నారు. ఇప్పటికే తల్లిదండ్రులకు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు కూడా అవగాహన కలిగించామని ఆయన వివరించారు. నగరంలో 150 మందితో 18 మాక్ సెంటర్లలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సీతమ్మధారలోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించే కార్యక్రమానికి మంత్రి గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, కలెక్టర్ తదితరులు హాజరై చిన్నారులకు వ్యాక్సిన్ వేయనున్నారన్నారు. ఏజెన్సీ ఏరియాల్లోని చిన్నారులకు కూడా వ్యాక్సిన్ అందించేందుకు కూడా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఇప్పటికే చిన్నారులకు వివిధ రకాల టీకాలు వేసినప్పటికీ ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ డి.హేమలత, డాక్టర్ దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

అక్కయ్యపాలెం: బీవీకే కళాశాలలో డీడీయూ కేశల్ కేంద్రం నిర్వహించనున్న రెడీమేడ్ గార్మెంట్స్‌లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ ప్రొఫెసర్ కె.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిక్షణ కాలం ఒక సంవత్సరం ఉంటుందన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఉద్యోగ భరోసాతోపాటు డిప్లమో సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ నిపుణుల సారథ్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారి పర్యవేక్షణలో సాగుతుందన్నారు. రెడీమేడ్ గార్మెంట్స్ డిప్లమోలో చేరడానికి అభ్యర్థులు ఇంటర్ పాసై ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి గలవారు బీవీకే కలాశాల ప్రాంగణంలోని కేంద్రం కార్యాలయంలో నేరుగా గానీ, 9491906340, 9441256256 ఫోన్ నంబర్ల ద్వారా గానీ సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రజావాణిలో వినతుల వెల్లువ

భూ సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు



విలేకరులతో మాట్లాడుతున్న మద్య వ్యతిరేక పోరాట ఐక్యవేదిక సభ్యులు



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సీహెచ్.నరసింగరావు

విశాఖపట్నం(ఆంధ్రజ్యోతి): వివిధ రకాల సమస్యలపై కలెక్టరేట్‌కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులతో సోమవారం సందడిగా మారింది. మీకోసం, ప్రజావాణి కార్యక్రమానికి 315 మంది దరఖాస్తులు సమర్పించారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ సృజన, డీఆర్‌వో చంద్రశేఖర్‌రెడ్డి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు. పింఛన్లు మంజూరు, ఇతర సమస్యకు సంబంధించి వినతులు అందజేశారు. సుమారు 120 వరకు భూ వివాదాలకు సబంధించిన ఫిర్యాదులు అందాయి. ఇదేవిధంగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 13 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలను వివరించారు.

జింక్ స్థలాల పరిరక్షణకు సీఐటీయూ వినతి

మహారాణి పేట : హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ స్థలాలను రియల్ ఎస్టేట్‌లుగా మార్చడానికి అనుమతించరాదని సీఐటియూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్. నరసింగరావు కోరారు. సోమవారం పబ్లిక్ సెక్టార్ కమిటీ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో మింది, తిక్కవానిపాలెం, మునగాడ, ఎదురువానిపాలెం, నక్కవానిపాలెం రైతుల నుంచి సుమారు 365 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు కేటాయించిందని తెలిపారు. ఇప్పుడు వాటిని ప్రైవేటు వేదాంత కంపెనీ సుమారు 1825 కోట్లకు అమ్మకోవడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ పరిరక్షణా కమిటీ సభ్యుడు ఎస్.జ్యోతీశ్వరరావు, నారాయణమూర్తి, రాముురాజు పాల్గొన్నారు.

జనావాసాల్లో మద్యం షాపులు రద్దు చేయండి

మహారాణిపేట: నూతన ఎక్సైజ్ పాలసీని రద్దుచేసి గుడి, బడి నివాస ప్రాంతాలలో మద్యం షాపులు ఎత్తివేయాలని, బెల్టు షాపులు నిషేధానికి ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలని కోరుతూ మద్య వ్యతిరేక పోరాట ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు మహిళలు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాటాడుతూ జనాభా ప్రాతిపదికన మద్యం షాపులు నిర్వ హించే పద్ధతిని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనావాస ప్రాంతాల వద్ద మద్యం షాపులు వద్దని మహిళలు అనేక పోరాటాలు చేస్తున్నారని, గత 40 రోజులుగా ఉద్యమాలు చేస్తున్న ప్రాంతాల్లో షాపులను ఎత్తివేసేందుకు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బి.ప్రభావతి, పి.ఉషాకిరణ్ , ఎ.విమల, రోహిణి , బేగం , వి.లక్ష్మి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4 4
భీమునిపట్నం
విశాఖ సిటీ। మంగళవారం 1 ఆగస్టు 2017
భీమునిపట్నం । ఆనందపురం । మధురవాడ । పద్మనాభం । తగరపువలస
సాగర్‌నగర్ । సింహాచలం । పీఎం పాలెం

అధ్వానంగా మాస్టర్ ప్లాన్ రోడ్డు



మధురవాడ మిథిలాపురి, టీఎస్‌పీ రెవెన్యూనగర్ మధ్యగల 75 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ అప్రోచ్ రోడ్డును 17 ఏళ్ల కిందట నిర్మించడంతో పూర్తిగా శిథిలమైంది. వర్షాలకు మట్టి కరిగి ఎక్కడికక్కడ గోతులుపడ్డాయి. రాళ్లు తేలడంతో రాకపోకలు సాగించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ అధికారులు తక్షణమే రహదారి నిర్మాణ పనులు చేపట్టాలి.

-సాయి ప్రకాశ్, రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూనగర్

మద్యం దుకాణం తొలగించాలని ఆందోళన



మద్యంషాపు వద్ద నిరసన తెలుపుతున్న మహిళలు

పద్మనాభం: మండలంలోని పాండ్రంగి గ్రామంలో మద్యం దుకాణం తొలగించాలని మహిళలు, విద్యార్థులు సోమవారం ఆందోళన చేపట్టారు. దుకాణం ముందు బైఠాయించి, షాపు మూసేవరకు తాము ఇక్కడ నుంచి కదలమని నినాదాలు చేశారు. పాండ్రంగిలో పాఠశాలకు, దేవాలయానికి, గ్రామపంచాయతీ కార్యాలయాలకు అతిసమీపంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలను నిర్వహిస్తున్నారని ఎన్.లక్ష్మి, పి.వరలక్ష్మి విమర్శించారు. సత్వరమే ఈషాపును గ్రామానికి దూరంగా తరలించాలని వారు డిమాండ్ చేశారు. పద్మనాభం ఎస్‌ఐ రామమూర్తి సిబ్బందితో వచ్చి షాపును మూసివేయించారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఎస్‌ఐ మహిళలకు తెలిపారు.

నేటినుంచి వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు

భీమునిపట్నం(రూరల్): అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నుంచి శనివారం వరకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ రచయత యండమూరి వీరేంద్రనాథ్ నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులను పరీక్షలకు ఇతర అంశాలకు మానసికంగా తయారు చేయడానికి వీలుగా ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు.

అధ్వాన పారిశుధ్యంపై జడ్సీ ఆగ్రహం

తగరపువలస: గ్రామ పరిధి వార్డుల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో జోనల్ కమిషనర్ సన్యాసి నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం ఆయన గ్రామ మారుమూల ప్రాంతాల్లో పర్యటించారు. వీధుల్లో చెత్తాచెదారాలను తొలగించకుండా కుప్పలుగా ఉంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వార్డులలో పారిశుధ్య కార్మికుల్ని నియమిస్తున్నప్పటికీ సక్రమంగా పనులు చేయడం లేదన్నారు. వివిధ ప్రాంతాలలో బృందాలుగా నియమించి వారితో ప్రత్యేక డ్రైవ్‌గా కార్యక్రమాలను అమలు జరుపుతున్నప్పటికీ వీధుల్లో చెత్తాచెదారాలు ఎత్తకుండా ఎందుకు వదిలిపెడుతున్నారని సిబ్బందిని ప్రశ్నించారు. పరిస్థితి ఈ విధంగా ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



తగరపువలస వీధిలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న జడ్సీ ఇతర అధికారులు

పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుడి విరాళం

భీమునిపట్నం(రూరల్): పాఠశాల నుంచి బదిలీ అయి వెళ్లిపోతున్న సందర్భంగా విద్యార్థుల ఉపయోగార్థం వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు వల్లభదాసు బాలాజీ అనే ఉపాధ్యాయుడు రూ.10వేల విరాళం అందించారు.పాఠశాలలో పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.రమణ, ప్రధానోపాధ్యాయులు వి.ఆచారిలకు ఈ చెక్కును విద్యార్థుల సమక్షంలో అందించారు. ఈ పాఠశాలలో ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్న ఏడుగురు ఉపాధ్యాయులు జిల్లాలో వివిధ పాఠశాలలకు బదిలీ అయి వెళ్లిపోయారు. వీరిని అభినందించడానికి సర్పంచ్ రమణ సోమవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన బాలాజీ అనే ఉపాధ్యాయుడు తన వంతు సాయంగా విద్యార్థుల సంక్షేమం కోసం ఏదో కార్యక్రమం చేపట్టాలని ఈ విరాళాన్ని అందించారు. తాను పనిచేసిన పాఠశాల నుంచి బదిలీ అయిపోతున్నా తాను సేవలను అందిస్తానని, ఆదివారం విద్యార్థులకు పాఠాలు చెబుతానని ప్రకటించారు.



విరాళం చెక్‌ను అందిస్తున్న ఉపాధ్యాయుడు

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

ఆనందపురం: మండలంలోని ఆనందపురం జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఆనందపురం హైస్కూల్ నుంచి 23 మంది ఉపాధ్యాయులు బదిలీ కాగా, వారందరికీ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ శ్రీనాధు సుశీల మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు ఎక్కడికి వెళ్లినా మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఎనిమిదేళ్లుగా పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర వహించిన ఉపాధ్యాయులు నేడు బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. సన్మాన గ్రహీత ప్రధానోపాధ్యాయుడు రుత్తల సన్యాసిరావు మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న తమకు విద్యార్థులు ఇంత ఘనంగా సన్మానించడం మాపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.అందరూ బాగా చదివి మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు శ్రీనాధు నారాయణ రావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు

ఆనందపురం: మండలంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు ఎంపీపీ చెన్నా వరలక్ష్మి తెలిపారు. మండలంలోని ఆనందపురం పంచాయతీలో మండల పరిషత్, ఎంపీ సుబ్బిరామిరెడ్డి నిధుల నుంచి మంజూరైన బోర్లు ఏర్పాటు పనులను ఆమె సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో కనీస అవసరాలైన నీరు, రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం పనులకు ప్రాధాన్యతా క్రమంలో నిధులను విడుదల చేస్తున్నామన్నారు.గ్రామాలలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉన్నట్లు తమ దృష్టికి తెచ్చినట్లయితే వెంటనే నిధులు కేటాయిస్తామన్నారు. ఆనందపురంలో మండల పరిషత్ నిధుల నుంచి మూడు, ఎంపీ సుబ్బిరామిరెడ్డి నిధులు నుంచి రెండు బోర్లులకు గాను సుమారు రూ.3.5 లక్షలతో బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోరాడ రాజబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, నాయకులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



బోరు ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

కాపు కార్పొరేషన్ ద్వారా ఆటో పంపిణీ

పద్మనాభం: మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్నెడ్డి శ్రీనుకు సోమవారం కాపు కార్పొరేషన్ కింద ఆటోను పంపిణీ చేశారు. ఆటో తాళాలను జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు సోమవారం లబ్ధిదారుడికి అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నిర్మలాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు వినతి

విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి పీఎంపాలెం నుంచి అప్పలనాయుడు ఫోన్ చేశారు. పీఎంపాలెంలో అంధుల కోటా కింద ప్లాట్ నం.48 పేరుతో 48 గజాల ఇంటి స్థలం ఇచ్చారని, ప్రభుత్వం ఆర్‌సీ నంబరు 337/2005లో ధ్రువీకరణ పత్రం కూడా అందుకున్నామని చెప్పారు. ప్రస్తుతం మా భూమి ఎక్కడుందో, ఎవరి ఆక్రమణలో ఉందో తెలియదన్నారు. దీనిపై సీఎంను కలిశామని, కలెక్టర్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు అందించామని, మాకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. అలాగే తనక ఒక కాలు లేకపోవడంతో ప్రభుత్వం పింఛన్ అందిస్తోందని, గత నెల రేషన్ కార్డు లేదనే కారణంతో పింఛన్ నిలిపివేశారని చెప్పింది. దయచేసి పింఛన్ ఇప్పించాలని బత్తిన దాలిమ్మ వేడుకుంది.

రిటైర్డ్ హెచ్‌ఎంకు సన్మానం



ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామస్థులు

భీమునిపట్నం(రూరల్): మండలంలో లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనందరావును గ్రామస్థులు, విద్యాశాఖ అధికారులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఆయన పదవీ విరమణ చేస్తుండడంతో ఈ సన్యాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి బాలామణి, సీఆర్పీలతోపాటు గ్రామానికి చెందిన గాడు తాతినాయుడు విద్యాకమిటీ సభ్యులు హాజరయ్యారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: నిన్ను కోరి

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: శమంతకమణి

మధురవాడ
దుర్గ: ఫిదా

నేడు మారికవలసలో ఇళ్ల పట్టాల పంపిణీ

ఎండాడ: ఇటీవల స్టీల్‌ప్లాంట్ ప్రగతి మైదానంలో నిర్వహించిన రెండో విడత ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఇళ్ల పట్టాలు అందుకోని లబ్ధిదారులు జీవీఎంసీ ఐదో వార్డులో గల మారికవలసలోని జీవీఎంసీ కల్యాణమండపంలో మంగళవారం అందుకోవచ్చని టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపీ తెలిపారు. వార్డు పరిధిలోని 286 మంది లబ్ధిదారుల్లో కొందరు కొన్ని కారణాల వల్ల ముఖ్యమంత్రి సమావేశంలో అందుకోలేకపోయారు. మంగళవారం నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి వార్డులోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా మారోజు జన్మదినోత్సవం



సంజీవ్ కుమార్‌కు స్వీట్ తినిపిస్తున్న గంటా నూకరాజు

భీమునిపట్నం: టీడీపీ భీమిలి జోన్ క్రియాశీలక నాయకుడు మారోజు సంజీవ్‌కుమార్ పుట్టినరోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మంత్రి క్యాంపు ఆఫీసులో పార్టీ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో సంజీవ్ కేకు కట్ చేశారు. జోన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు సంజీవ్‌కి మిఠాయి తినిపించారు. మరిన్ని పదవులు మారోజు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆయనకు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మారోజు గొల్లబాబు, గాడు సన్యాసినాయుడు, పెంటపల్లి యోగేశ్వరరావు, కనకల అప్పలనాయుడు, కాసారపు నాగరాజు, పూళ్ల దుర్గ, నమ్మి శ్రీరాం, కుప్పిలి దుర్గ, మురళీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ

సింహాచలం: ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సింహాచలం ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఆరోగ్యకేంద్రం సివిల్ సర్జన్ డాక్టర్ ప్రభావతి సోమవారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. డాక్టర్ జగదీష్, మురళీధర్, మల్లేశ్వరరావు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవడిలో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ

పద్మనాభం: మండలంలోని రేవడిలో ఎంఆర్ వ్యాక్సిన్ ప్రాముఖ్యంపై పీహెచ్‌సీ సిబ్బంది సోమవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పి.మురళీకృష్ణ, సమత, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన టీచర్లకు వీడ్కోలు

పద్మనాభం: మండలంలోని రెడ్డిపల్లి జడ్పీ పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన 10మంది ఉపాధ్యాయులకు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ పాఠశాలలో ఎనిమిదేళ్లగా సేవలు అందిస్తున్న తెలుగు, గణితం, సైన్సు హిందీ, పీఈటీ, ఇద్దరు బోధనేతర సిబ్బందిని జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైకిల్ షెడ్డు నిర్మించిన పూర్వ విద్యార్థులు

భీమునిపట్నం: భీమిలి సెయింటాన్స్ ఎయిడెడ్ హైస్కూల్‌లో 1982-83లో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థినులకు సైకిల్ షెడ్డు నిర్మించారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలిగా ఆ బ్యాచ్‌కు చెందిన స్థానిక విద్యార్థులు పైడిశెట్టి సత్యనారాయణ, కట్టమూరి రమణారావు, కందివలస నరేంద్రకుమార్, సూరి శ్రీను, మంధా శ్రీనివాసరావు, కాళ్ల సన్యాసిరావు, కట్టమూరి అశోక్‌లు సొంత నిధులతో ఆ పాఠశాల గ్రౌండ్‌లో సైకిల్ షెడ్డు నిర్మించారు.

నత్తనడకన సామాజిక వేదిక నిర్మాణం

నిధుల లేమితో నిలిచిన పనులు

పాఠశాల విద్యార్థుల ఇక్కట్లు

పద్మనాభం: మండలంలోని గంధవరం గ్రామంలో సామాజిక వేదిక నిధుల లేమితో అసంపూర్తిగా నిలిచిపోయింది. ఈ గ్రామంలోని మండల పరిషత్తు పాఠశాల ప్రాంగణంలో ఈ సామాజిక వేదికను నిర్మించారు. పాఠశాలలో ప్రార్థనా కార్యక్రమాల నిర్వహణతో పాటు, మధ్యాహ్నం వేళ పిల్లలు భోజనం చేయడానికి అనువుగా ఉంటుందని దీనిని నిర్మించారు. కాగా కేవలం స్తంభాలు వేసి వేదిక నిర్మించి వదిలేశారు.నిధుల లభ్యతను బట్టి పైన శ్లాబు లేదా రేకులు వేయాల్సి ఉన్నా అలాగే విడిచిపెట్టేశారు. దీని కోసం వచ్చిన రూ.50వేల నిధులు కేవలం స్తంభాలు, వేదిక నిర్మాణానికే సరిపోవడంతో మిగిలిన పనులు అలాగే నిలిచిపోయాయి. ఈకారణంగా ఇది ఎందుకూ పనికిరాకుండా ఉండిపోయింది. దీంతో పాటు ఈవేదికను ఆనుకుని ఉన్న పాఠశాల భవనం కూడా శిథిలావస్థకు చేరుకుంది. జాతీయ బాలిక విద్య కార్యక్రమంలో భాగంగా ఈ భవనాన్ని నిర్మించారు. శిథిలావస్థకు చేరుకోవడంతో ఈ భవనాన్ని కూడా వినియోగించడం లేదు. కొద్దిపాటి మరమ్మతులతో ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకువస్తే విద్యార్థులకు సౌలభ్యంగా ఉంటుంది. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వేదికను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



శిథిల పాఠశాల ముందు వేదిక కోసం నిర్మించిన స్తంభాలు

ప్రభుత్వ భూఆక్రమణ ఫిర్యాదుపై సర్వే



సిట్ బృందానికి వివరిస్తున్న సీపీఐ నాయకులు

కొమ్మాది: గ్రామ దరి రేవళ్లపాలెం సర్వే నంబరు 189లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని సీపీఐ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిట్ దర్యాప్తు బృంద సభ్యులు ఆర్ఐ శ్రీధర్, వీఆర్వో రిజ్వాన్, సర్వేయర్ అప్పన్న సోమవారం క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యదర్శి స్టాలిన్, నగర కార్యదర్శి మార్కండేయులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపల్లి పైడిరాజు ఆక్రమణ ఏవిధంగా జరిగిందో అధికారులకు వివరించారు. సర్వే అనంతరం తహసీల్దార్‌కు నివేదిక అందిస్తామని అధికారులు తెలిపారు.

'అసంపూర్తి నిర్మాణం పూర్తిచేయాలి'

భీమునిపట్నం: కృష్ణాకాలనీ నుంచి యాతకుమ్మరిపాలెంకు వెళ్లడానికి నిర్మించిన రహదారి అసంపూర్తిగా విడిచిపెట్టడంతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని ఆంధ్ర చైతన్య పార్టీ పట్టణ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత అన్నారు. జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆమె జడ్సీ బి.సన్యాసినాయుడుకు వినతిపత్రం అందించారు. ఆమె మాట్లాడుతూ కృష్ణాకాలనీలో డ్రైనేజీలకు అవుట్‌లెట్ లేకపోవడంతో మురుగు గుంటలుగా తయారై దోమలు విజృంభిస్తున్నాయన్నారు. అలాగే తగరపువలసకు చెందిన కె.సాయి దుర్గ నేతృత్వంలో మహిళలు గణేష్ థియేటర్ వద్ద హరిజన సంతపేట బాకీవీధిలో నివశిస్తున్న వారికి సరైన రహదారి, డ్రైనేజీ సౌకర్యం లేక ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని జడ్సీకి వినతిపత్రం అందించారు. గతంలో మునిసిపాలిటీవారు నిర్మించిన రహదారులు, డ్రైనేజీలు పూర్తిగా శిథిలంకావడంతో నడవలేకపోతున్నామని తెలిపారు. తగిన చర్యలు తీసుకుంటామని జడ్సీ తెలిపారు.

విశ్వవ్యాప్త మార్పులకు అనుగుణంగా బోధన

గీతం అధ్యక్షుడు డాక్టర్ ఎంవీవీఎస్‌మూర్తి

సాగర్‌నగర్: ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్ తదితర కోర్సుల్లో విశ్వవ్యాప్తంగా వస్తున్న మార్పులకనుగుణంగా బోధన చేయాలని, అప్పుడే విద్యార్థులు పోటీని తట్టుకోగలరని గీతం విద్యా సంస్థల అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ వి.కె.కుమార్ గౌరవార్థం సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. బోధనతో పాటు పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వడం, పరిశ్రమల అవసరాలను గుర్తించి కోర్సుల్లో మార్పులు చేయడం అవసరమని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అనేది కోర్సుల్లో అంతర్భాగంగా ఉన్నప్పుడే యువతకు అవకాశాలు పెరుగుతాయని గుర్తించాలన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ప్రాంగణాలను వివిధ రాష్ట్రాల విద్యార్థులను ఆకర్షించే విధంగా ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తామన్నారు. ప్రొఫెసర్ వి.కె.కుమార్ మార్గదర్శకంలో గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిందని ప్రశంసించారు. వీసీ ప్రొఫెసర్ ఎం.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ పదవీ విరమణ పొందినప్పటికీ ప్రొఫెసర్ వి.కె.కుమార్ సేవలను గీతం విశ్వవిద్యాలయం ఉపయోగించుకుంటుందని తెలిపారు. అనంతరం ఎంవీవీఎస్ మూర్తి చేతుల మీదగా ప్రొఫెసర్ వి.కె.కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.గంగాధరరావు, ప్రొ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ఫైనాన్స్ అధికారి కె.వి. గుప్తా, సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ వి.కె.కుమార్‌ను సన్మానిస్తున్న గీతం అధ్యక్షుడు డాక్టర్ ఎంవీవీఎస్‌మూర్తి

గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు

జిల్లా కల్లు గీత కార్మికుల నేత డిమాండ్

ఆనందపురం: కల్లు గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని జిల్లా కల్లు గీత కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒనుం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలం ఆనందపురం గ్రామంలో భీమిలి నియోజకవర్గం కల్లు గీత కార్మికుల సంక్షేమ సంఘం ప్రత్యేక సమావేశం ప్రధాన కార్యదర్శి అంగటి రాము ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి 2017-2018 సంవత్సరానికి రూ.70 కోట్లు కేటాయించి అన్యాయం చేసిందన్నారు. మన రాష్ట్రంలో నాలుగు లక్షల కల్లుగీత కార్మిక కుటుంబాలు ఉన్నాయని, కేటాయించిన నిధులు ఎక్కడ సరిపోతాయని ప్రశ్నించారు.ప్రభుత్వం స్పందించి కనీసం వెయ్యి కోట్లు కేటాయించి ఆదుకోవాలని కోరారు. రుణాలను వయసుతో సంబంధం లేకుండా అందరికీ అందజేయాలన్నారు. ప్రభుత్వ జీవో 360 ప్రకారం 50 ఏళ్ల దాటిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేయాలని చెప్పారు. 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి చెట్ల పెంపకానికి 5 ఎకరాల భూమి కేటాయించాలని, కేరళ, తమిళనాడు, గుజరాత్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో మాదిరిగా తాటి ఉత్పత్తుల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేసి తాటి బెల్లం, తాటి పంచదార, కల్లు నుంచి డ్రింకు తయారు చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని కోరారు.

సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అంగటి రాము మాట్లాడుతూ గీత కార్మికులందరూ ఐకమత్యంగా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు.కార్యక్రమంలో నాయకులు బత్తిన నాగేశ్వరరావు, రీసు రమణ, కుప్ప పరసయ్య, గండిబోయిన గంగయ్య, చక్క ముత్యాలు, గండిబోయిన రమణతో పాటు మూడు మండలాల నుంచి గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్న ఆలయాలను దత్తత తీసుకోవాలి

సింహాచలం : రాష్ట్రంలో పెద్ద ఆలయాలలో ఒకటైన సింహాచల వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో జిల్లా మన్యం ప్రాంతంలోని చిన్న ఆలయాలను కనీసం రెండింటిని దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కోరారు. సింహగిరిపై అప్పన్నస్వామి సన్నిధిలో సోమవారం జరిగిన స్వాతినక్షత్ర నృసింహ హోమంలో సతీసమేతంగా పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. చిన్న ఆలయాలను దత్తత తీసుకోవటం ద్వారా అన్యమత ప్రచారాన్ని కొంతమేరకైనా నియంత్రించి, హైందవ ధర్మాన్ని కాపాడడానికి వీలుపడుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.బీఆర్‌టీఎస్ సింహాచలం కారిడార్ నిర్మాణ పనుల్లో జాప్యానికి గల కారణాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

2019 ఎన్నికల్లో విజయమే లక్ష్యం

సింహాచలం: అడివివరం సహకార పరపతి సంఘం పాలకమండలి సభ్యుల విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని పార్టీ శ్రేణులంతా రానున్న 2019 సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని టీడీపీ నగర అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పిలుపునిచ్చారు. విజయం సాధించిన కర్రి అప్పలస్వామి ప్యానెల్ సభ్యులను ఆయన అభినందించారు.

కార్యక్రమంలో అడివివరం సొసైటీ పాలకమండలి సభ్యులు రాజనాల సత్యారావు, కొలుసు గురునాథరావు, గంట్ల కిరణ్ బాబు, ఎర్ర వరంబాబు, బి.మహేష్, మజ్జి సూరిబాబు, లోగీశ గణేష్‌లతో పాటు టీడీపీ నేతలు తోట మధు, సతివాడ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన టీచర్ల బదిలీల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ పర్యవేక్షిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ తదితరులు

- మూడు సబ్జెక్టులపై బదిలీ ఉత్తర్వులు
- నేటి నుంచి కొత్త స్థానాల్లో చేరిక సందేహమే?

విశాఖపట్నం, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ ముగిసింది. ఎస్జీటీ సీనియార్టీ జాబితాలో 1301 నుంచి 2201 వరకు టీచర్లకు సోమవారం రాత్రి కౌన్సెలింగ్ నిర్వహించారు. దీంతో పది రోజుల పాటు సాగిన బదిలీల జాతరకు తెరపడింది. జిల్లా పరిషత్ వేదికలో ఈ నెల 22న ప్రారంభమైన కౌన్సెలింగ్ కొన్ని సబ్జెక్టులకు అక్కడకు సమీపంలో రామకృష్ణ మిషన్ పాఠశాలలో నిర్వహించారు. జిల్లాలో అన్ని సబ్జెక్టులు కలిపి బదిలీలకు దరఖాస్తు చేసిన 5530 మంది హాజరయ్యారు. సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) మినహా మిగిలిన సబ్జెక్టులకు దరఖాస్తు చేసిన వారిలో కొద్దిమంది తప్ప అందరూ బదిలీలకు సమ్మతించారు.

ఎస్జీటీల్లో మైదానంలో 2201, ఏజెన్సీలో 700 మంది దరఖాస్తు చేశారు. మైదానానికి సంబంధించి తొలి రెండు రోజుల వరకు టీచర్లకు అనుకూలమైన పాఠశాలల్లో పోస్టింగ్ దక్కింది. తరువాత నగరానికి సుదూర ప్రాంతాలు, రవాణాను అనువుగా లేని చోట్ల ఖాళీలు వుండడంతో అక్కడకు వెళ్లేందుకు ఎక్కువ మంది టీచర్లు సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో దాదాపు ఆరేడు వందల మంది ఎస్జీటీలు కౌన్సెలింగ్‌కు హాజరైనా పోస్టింగ్ విషయంలో వెనుకడుగు వేశారు. అయితే ఎంతమంది విముఖత వ్యక్తం చేశారు? అనే దానిపై మంగళవారానికి స్పష్టత వస్తుందని విద్యాశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

కాగా, ఈ నెల 22నే కౌన్సెలింగ్ ప్రారంభమైనా బదిలీ అయిన వారిలో ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)కు సంబంధించి మాత్రమే బదిలీ ఉత్తర్వులు వచ్చాయి. వీరంతా మంగళవారం కొత్తగా పోస్టింగ్ పొందిన పాఠశాలల్లో చేరాలి. ఇక మిగిలిన సబ్జెక్టులకు సంబంధించి బదిలీ ఉత్తర్వులు జనరేట్ కావడానికి సమయం పడుతుందని భావిస్తున్నారు.

ఎస్జీటీలకు అయితే బదిలీ చేసిన టీచర్ల జాబితాను మరో సారి తనిఖీ చేస్తే తప్ప ఉత్తర్వులు వెలువడేందుకు అవకాశం లేదు. ముందుగా నిర్ణయించిన మేరకు ఆగస్టు ఒకటిన పోస్టింగ్ పొందిన చోట విధిగా చేరాలి. అయితే ఈ నిబంధన సాధ్యం కాదని ఉపాధ్యాయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

కాగా కౌన్సెలింగ్‌లో గ్రేడ్-2 తెలుగు పండిట్లు ఆందోళన, బయోమెట్రిక్ పని చేయకపోవడం వంటి ఇబ్బందులు తప్ప మిగిలిన సబ్జెక్టులకు ప్రశాంతంగా బదిలీలు చేపట్టారు. పాఠశాల విద్యా నుంచి జేడీలు నరసింహారావు, కృష్ణారెడ్డి , కలెక్టర్ తరపున డీఆర్వో చంద్రశేఖరరెడ్డిలు హాజరయ్యారు. డీఈవో నాగమణి, డిప్యూటీ డీఈవో రేణుక, ఏడీలు రామరాజు, ప్రేమ్‌కుమార్, ఇతర సిబ్బంది సమన్వయంతో వ్యవహరించడం, సంఘాలు సహకరించడంతో కౌన్సెలింగ్ ముగిసింది. కాగా కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, టీచర్లు, అధికారులు, సిబ్బందికి డీఈవో నాగమణి కృతజ్ఞతలు తెలిపారు.



కౌన్సెలింగ్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- గనులు, రెవెన్యూ శాఖాధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేయాలి
- గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే ఇసుక రవాణా వాహనాలను సీజ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, జూలై 31, (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి, పట్టణ ప్రాంతాలకు వాణిజ్య అవసరాల కోసం ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 'ఉచిత ఇసుక పాలసీ అమలు'పై చర్చించేందుకు జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, గనులు, భూగర్భ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ పోలీసుల సాయంతో విస్తృతంగా కేసులను బుక్ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నగర, పట్టణ ప్రాంతాలకు ఇసుక రవాణా చేసే వాహనాలను సీజ్ చేయాలని రవాణాశాఖ ఉప కమిషనర్‌ను ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీని జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2016, అక్టోబర్ నాటికే జిల్లాలోని శాండ్ రీచ్‌ల్లో ఇసుక నిండుకున్నందున, కేవలం ప్రభుత్వ గృహాలు, సీసీ రోడ్లు, ఎన్‌ఆర్ ఈజీఎస్ పనులకు మాత్రమే జిల్లాలోని ఇసుకను వినియోగించుకున్నామన్నారు. అయితే, ఆయా శాఖల అధికారులు జారీ చేసే ఇండెంట్ల ఆధారంగానే ఇసుక రవాణాకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని నగర, పట్టణ ప్రాంతాల్లో జరిగే నిర్మాణాలకు తప్పనిసరిగా తూర్పుగోదావరి, శ్రీకాకుళం జిల్లాల నుంచి వచ్చే ఇసుకనే వినియోగించుకోవాలన్నారు. అయితే, ఒక్కోలారీ లోడ్ ఇసుకను రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 104 ప్రకారం ఇసుక తవ్వకం, లోడింగ్, అన్‌-లోడింగ్, ర్యాంప్ నిర్వహణ, రవాణా, చార్జీలను మాత్రమే వసూలు చేయాల్సి ఉందని, ఇసుకకు ఎటువంటి చార్జీలు వసూలు చేయకూడదన్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి ఇసుక తరలింపు విషయంలో ఎదురవుతున్న సమస్యను పరిష్కరించే విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సృజన, పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్‌దేవ్ శర్మ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కోటేశ్వరరావు, గనులశాఖ సహాయ సంచాలకులు సీహెచ్ సూర్యచంద్రరావు, జి.శివాజీ, సహాయ జియాలజిస్ట్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ మల్లిఖార్జునరావు, గ్రౌండ్‌వాటర్ శాఖ ఉపసంచాలకులు శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం దేశద్రోహం

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్

ఉక్కుటౌన్‌షిప్ : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం దేశ ద్రోహమని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సీఐటీయూ 35వ వార్షికోత్సవాన్ని సోమవారం యూనియన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు దక్కాల్సిన సంపదను పెట్టుబడిదారులు, విదేశీ సంస్థలకు అప్పగించడం దేశద్రోహమే అవుతుందన్నారు. ఆగస్టు 9న ఢిల్లీలో నిర్వహించనున్న కార్మిక సమ్మెలో కార్మికులు పాల్గొని కార్మిక ఐక్యతను చాటిచెప్పాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ సీఐటీయూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో బలమైన యూనియన్‌గా ఎదిగిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ 7.3 మిలియన్ టన్నులకు విస్తరించిందని, ప్లాంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం ముందుకు రావాలన్నారు. యూనియన్ అధ్యక్షుడు జె.అయోధ్యరాం అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జాతీయ నాయకులు ఎన్.రామారావు, నాయకులు వైటీ దాస్, డీసీహెచ్ వెంకటేశ్వరరావు, యు.రామస్వామి, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సింహాచలం, బి.అప్పారావు, సత్యనారాయణ, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్

ఫుట్‌పాత్ వ్యాపారులకు వారం రోజుల గడువు

- రైల్వే డీఆర్‌ఎంను కోరిన దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత
- తరలింపు నిర్ణయంపై కుటుంబాలతో వ్యాపారుల నిరసన



ఫుట్‌పాత్ వ్యాపారుల సామగ్రిని తరలిస్తున్న దృశ్యం



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

డాబాగార్డెన్స్, జూలై 31 : ఎల్‌ఐసీ బిల్డింగ్ వెనుక ఉన్న ప్రాంతాన్ని ఖాళీ చేయమని అధికారులు కోరడంతో నిరస న వ్యక్తం చేస్తున్న ఫుట్‌పాత్ వ్యాపారు లను సోమవారం దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఈ స్థలాన్ని రైల్వే అధికారు లు నిర్వహణ నిమిత్తం జీవీఎంసీకి అప్పగించారని, ఈ క్రమంలో ఇన్నాళ్లూ ఇక్కడ నిర్వహించిన ఫుట్‌పాత్ వ్యాపా రులను తరలింపునకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అయితే ఉన్నపళంగా ఖాళీ చేయమంటే వ్యాపారుల పరిస్థితి అగమ్యగోచరం అవుతుందని వివరించి, ఖాళీ చేసేందు కు వారం వ్యవధి కోరినట్టు ఎమ్మెల్యే చెప్పారు. దీనికి రైల్వే ఉన్నతాధికారులు అంగీకరించారని తెలిపారు.

అంతకుముందు ఎమ్మెల్యే ఫుట్‌పాత్ వ్యాపారులతో కలిసి రైల్వే డీఆర్‌ఎం మాథుర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తదుపరి.. రైల్వే అధికారు లతో జరిగిన చర్చల సారాంశాన్ని ఎల్‌ఐసీ భవన్ వద్దనున్న ప్రాంతానికి చేరుకుని బాధితులకు వివరించారు.

అనంతరం ఫుట్‌పాత్ వ్యాపారులతో పాటు వాసుపల్లి వెళ్లి జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎండీ దావూద్‌ఖాన్, ఆనంద్‌రెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసరెడ్డి ఖాదర్ షేడీ పాల్గొన్నారు.

కొనసాగిన వ్యాపారుల ఆందోళన

కాగా, తమ కుటుంబ సభ్యులతో సహా ఫుట్‌పాత్ వ్యాపారులు ఎల్‌ఐసీ భవన్ వెనుక ఉన్న స్థలానికి చేరుకుని సోమవారం ఆందోళన చేపట్టారు. ఇక్కడ నుంచి తరలిస్తే తమ బతుకులు ఏం కావాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వంటావార్పూ చేపట్టి పిల్లాపాప లతో మధ్యాహ్నం అక్కడే భోజనాలు చేసి నిరసన తెలిపారు. ఇదిలా వుండగా ఉదయం ఆందోళన వద్ద కొంతసేపు ఉన్న రైల్వే పోలీసులు, మధ్యాహ్నం రైల్వే క్వార్టర్స్ లోపల ఉన్న ప్రాంతంలో ఫుట్‌పాత్ వ్యాపారులు భద్రపరచు కున్న సామగ్రిని వ్యాన్‌లో తరలించారు. దీనిపై వ్యాపారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

సంప్రదాయబద్ధంగా స్వాతినక్షత్ర నృసింహ హోమం

సింహాచలం: వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో సోమవారం ఉదయం సంప్రదాయబద్ధంగా స్వాతి నక్షత్ర నృసింహ హోమం నిర్వహించారు. అప్పన్న స్వామి ఆవిర్భావ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున నెలకొకసారి ఆర్జిత సేవగా నృసింహ హోమాన్ని జరుపుతున్నారు. దీనిలోభాగంగా వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రభాత ఆరాధనలు యధావిధిగా నిర్వహించారు. సుదర్శన పెరుమాళ్‌ను



హోమంలో పాల్గొన్న బాలరాజు దంపతులు

వాయిద్యాల నడుమ ప్రత్యేకంగా ఆలయ కల్యాణ మండపంలో అలంకరించిన వేదికపై ఉంచారు. విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనమలతో భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి హోమానికి శ్రీకారం చుట్టారు. పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో దేవాలయ ఉప ప్రధానార్చకలు వెంకటరమణాచార్యులు సారథ్యంలో అర్చకులు హోమాన్ని సంప్రదాయబద్ధంగా జరిపారు. చివరిగా పూర్ణాహుతి జరిపి పూర్ణకలశతో ధ్వజస్థంభం చుట్టూ ప్రదక్షిణ చేసి దానిలోని పవిత్ర జలాలతో భక్తులను ప్రోక్షణ చేసి యజ్ఞప్రసాదాన్ని, వేదాశీర్వచనాలను, స్వామివారి ప్రసాదాలను వినియోగం చేశారు. నృసింహ హోమంలో దేవస్థానం నిర్ణయించిన రూ.2500లు చెల్లించి ఎనిమిది మంది జంటలు పాల్గొన్నారు. నృసింహ హోమంలో రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు దంపతులు పాల్గొన్నారు.




అప్పన్న హుండీ ఆదాయం రూ.75.2 లక్షలు

సింహాచలం: వరాహలక్ష్మీ నృసింహస్వామి ఖజానాకు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా సుమారు రూ.75.2 లక్షల ఆదాయం సమకూరింది. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ సారథ్యంలో సోమవారం ఉదయం ఆలయ బేడా మండపంలో హుండీల లెక్కింపు చేపట్టారు. హుండీల ద్వారా గడచిన 20 రోజుల్లో రూ. 75,20,195లు నగదు రూపంలో లభించగా 61.38 గ్రాము ల స్వర్ణ, 5.52 కిలోల రజత ఆభరణాలు, కొన్ని విదేశీ కరెన్సీ నోట్లు ఖజానాకు లభించాయి. హుండీల లెక్కింపులో దేవస్థానం ఏఈవోలు ఆర్వీవీఎస్ ప్రసాద్, సత్యవతిదేవి, కేకే రాఘవకుమార్, పలు విభాగాల పర్యవేక్షణాధికారులు పాల్గొన్నారు.



హుండీలు లెక్కిస్తున్న సిబ్బంది



అహింసాయుత సమాజ స్థాపనకు గాంధీ కృషి



పుస్తకం ఆవిష్కరిస్తున్న ఆచార్య కె.రామ్మోహనరావు

ఎంవీపీకాలనీ: దేశప్రజలను తన మాటలతో, ఆలోచనలతో ప్రభావితం చేసి ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ అని ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె రామ్మోహనరావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ జర్నలిజం విభాగం సమావేశ మందిరంలో జర్నలిజం విభాగం, గాంధీ అధ్యయన కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన గాంధియన్ అప్రోచ్ టు రూరల్ డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతికి, అహింసాయుత సమాజ స్థాపనకు మహాత్మగాంధీ విశేష కృషి చేశారన్నారు. గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఏబీఎస్వీ రంగారావు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందిన వందమంది ప్రతినిధులు విభిన్న కోణాలలో గాంధీ ఆలోచన, అనుసరణ విధానాలపై పత్రాలను అందించారన్నారు. అంబేడ్కర్ వర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య ఎస్వీ సుధాకర్ మాట్లాడుతూ గాంధీజి గ్రామీణ అభివృద్ధి విధానాలను ప్రపంచంలోని విభిన్న దేశాలు అమలు జరిపి విజయం సాధించాయన్నారు. లింగ్విస్టిక్స్ రీసెర్చ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ కె శాంతి గాంధీ అధ్యయన కేంద్రానికి రూ.ఐదు వేలు విరాళంగా అందచేశారు. గాంధియన్ ఐడియాలజీ అనే పుస్తకాన్ని రామ్మోహనరావు ఆవిష్కరించారు. ఆచార్య కె.జాన్, ఆచార్య పి.బాబివర్ధన్, ఆచార్య డీవీఆర్ మూర్తి, ఆచార్య చల్లా రామకృష్ణ, పి.కిషోర్‌కుమార్, ఎం.అబ్రహం పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాకు సహకరించండి



వెంకయ్యనాయుడిని సన్మానిస్తున్న నారాయణరావు

వెంకయ్యనాయుడికి ప్రత్యేక హోదా పోరాట సమితి వినతి

విశాఖపట్నం(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర విభజన తరువాత ఇచ్చిన హామీల అమలుకు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్‌కు సహకరించాలని ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడును ఏపీసీసీ అధికార ప్రతినిధి, ప్రత్యేక హోదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జీఏ నారాయణరావు కోరారు. వెంకయ్య ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా సోమవారం కలిసి అభినందించారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేశారని, అదేవిధంగా పెండింగ్ ప్రాజెక్టులు, రైల్వేజోన్‌కు వచ్చేందుకు కూడా కృ షిచేయాలని కోరారు. ప్రత్యేక హోదా ప్రజల కోరికగా భావించి సహాయం చేయాలని అభ్యర్థించారు.

గ్రామీణ డీఎస్‌వోగా నిర్మాలాబాయి

విశాఖపట్నం(ఆంధ్రజ్యోతి): జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆనంద్‌కుమార్ పదవీవరమణ చేయడంతో నగర విభాగం డీఎస్‌వో నిర్బలాబాయికి గ్రామీణ జిల్లా డీఎస్‌వోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో పదవీవిరమణ చేసిన డీఎస్‌వో ఆనంద్‌కుమార్‌కు జేసీ సృజన ఘనంగా సన్మానించారు.









థీమ్ పార్క్

- ముడసర్లోవ పార్కుకు మహర్దశ
- ఆధునీకరణకు రంగం సిద్ధం
- 80 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక హంగులు
- జీవీఎంసీ సహకారంతో వుడా ప్రణాళిక
- రూ.20 కోట్ల వ్యయం చేయనున్న నగరాభివృద్ధి సంస్థ
- పరిశీలనలో పలు డిజైన్లు
- బహుళ ప్రయోజనాలతో నూతన సొబగులు
- గోల్ఫ్ కోర్టు, వాటర్ స్పోర్ట్స్ వంటి ప్రత్యేకతలు



చారిత్రక ముడసర్లోవ జలాశయంను ఆనుకుని ఉన్న పార్క్ దశ తిరగనుందా...అవుననే అంటున్నాయి వుడా, జీవీఎంసీ వర్గాలు. దాదాపు రూ.20 కోట్ల వ్యయంతో పార్క్‌లో అంతర్జాతీయ స్థాయి అధునాతన హంగుల కల్పనకు రంగం సిద్ధమవుతోంది. ఇందుకు అవసరమైన డిజైన్ల రూపకల్పన పూర్తి కాగా, వుడా అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇస్తే పని ప్రారంభమవుతుంది. నగరానికి కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో అందుబాటులో ఉన్న ఈ విశాలమైన పార్క్‌లో అన్ని వర్గాలను అలరించే సదుపాయాలు కల్పిస్తే ప్రధాన పర్యాటక కేంద్రంగా మారడం ఖాయమన్నది అధికారుల భావన.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)


ముడసర్లోవ పార్కు అధునాతన సొబగులు అద్దుకోనుంది. వుడా సిటీ సెంట్రల్ పార్కు తరహాలో దీన్ని కూడా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన నేపథ్యంలో వుడా, జీవీఎంసీ కలిసి నడుం కట్టాయి. ముడసర్లోవలో రిజర్వాయరు కూడా ఉండడంతో దాన్ని కూడా ఉపయోగించుకుని వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయాలని ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కొత్త రకం థీమ్‌లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం 'రాజ్ ఎక్స్‌పిడిత్' అనే ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను పరిశీలనకు తీసుకున్నారు. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే నెల రోజుల్లో డిజైన్ ఖరారు చేసి, టెండరు కూడా పిలవాలని భావిస్తున్నారు.

పార్కు ఎలా వుందంటే..?

ముడసర్లోవ రిజర్వాయర్‌ను ఆనుకుని ఉన్న ఈ పార్కు నగరానికి 5 కిలోమీటర్ల దూరాన వుంది. నగరంలో కొన్ని ప్రాంతాలకు రిజర్వాయరు నుంచి తాగునీరు సరఫరా జరుగుతోంది. పార్కు మొత్తం వైశాల్యం 150 ఎకరాలు. 70 ఎకరాల్లో రిజర్వాయరు, మిగిలిన 80 ఎకరాల్లో పార్కు విస్తరించి వుంది. ఇది మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) ఆధీనంలో వుంది.



ఆరుబయలు వ్యాయామశాల



రెడ్ ఇండియన్ విలేజ్ నమూనా



ట్రీ హౌస్



ఆరుబయలు వేడుకల ప్రాంగణం

నూతన తరహాలో అభివృద్ధి

పార్కుకు వచ్చేవారికి ఆరోగ్యం, పచ్చదనం, వినోదం, ఉల్లాసం కలిగేలా అన్ని రకాలుగా అధునాతనంగా అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వం ఆలోచన. పార్కుల అభివృద్ధి, నిర్వహణలో విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా)కు అనుభవం వుండడంతో జీవీఎంసీ అవగాహన ఒప్పందం చేసుకుంది. పార్కుకు అవసరమైన మౌలిక వసతులన్నీ జీవీఎంసీ సమకూరుస్తోంది. అభివృద్ధికి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసి, అవసరమైన నిధులను పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంలో వుడా సేకరిస్తుంది. ఇది స్థూలంగా పార్కు అభివృద్ధికి జరిగిన ఒప్పందం.



ఆధునీకరించే ముడసర్లోవ పార్కు నమూనా

ఎలాంటి వుంటాయంటే...?

అన్ని పార్కుల్లా కాకుండా ఇది భిన్నంగా వుండేలా ప్లాన్ చేస్తున్నారు. వివిధ రకాల జీవన విధానాలను ప్రతిబింబించేలా కొన్ని నమూనాలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. మినీయేచర్ విండ్ మిల్లు, టవర్, ఐస్ ఏజ్ మోడల్, స్కల్ప్చర్ కోర్టు, గోల్ఫ్ ఏరియా, కవర్డ్ గ్యాలరీ, ఓపెన్ జిమ్, యోగా, మినీయేచర్ విలేజ్, ఓపెన్ కన్వెన్షన్ ఏరియా, ట్రీ హౌస్, ఇగ్లూ, ఈజిప్ట్, ఇండియన్, రెడ్ ఇండియన్, ఇంగ్లీష్ విలేజ్‌ల నమూనాలను ఆ సంస్కృతి ఉట్టిపడేలా నిర్మిస్తారు. వీటిని మూడు భాగాలుగా విభజించి పనులు చేపడతారు. అలీబాబా 40 దొంగలు, ఈవెంట్ ఏరియా, ఫ్యామిలీ ప్లే ఏరియా వంటివి ప్రత్యేకంగా చేపడతారు. వాటర్ స్పోర్ట్స్ మరింత ఆకర్షణీయంగా వుండేలా ప్రణాళిక సిద్ధం చేశారు. వీటన్నింటి ద్వారా పార్కు నిర్వహణకు అవసరమైన మొత్తంతో పాటు, పెట్టుబడిదారులు తమ మొత్తాన్ని రాబట్టుకునేలా ఆదాయం వచ్చేందుకు 'ఐఎల్ అండ్ ఎఫ్ ఎస్' సంస్థతో రెవెన్యూ మోడల్ రూపొందిస్తున్నట్టు వుడా వీసీ పట్నాల బసంతకుమార్ తెలిపారు. దీనికి ప్రాథమికంగా రూ.15 కోట్లు వ్యయం అవుతుందని అంచనా కాగా సుమారుగా రూ.20 కోట్లు వరకు ఖర్చు చేస్తామని వీసీ పేర్కొన్నారు. జీవీఎంసీతో ఒప్పందం జరిగిందని, డిజైనింగ్ పరిశీలనలో వుందని వివరించారు.

అమృతతుల్యం

అమ్మతనం ఓ సంతోష సమయం... పుట్టిన బిడ్డ కేర్‌మనగానే తల్లి హృదయం ఉప్పొంగి పోతుంది... బిడ్డ బోసినవ్వు చూసి మురిసిపోతుంది... మమకారం అమ్మ సొంతం... అన్నీ బాగున్నా బిడ్డకు 'అమృతం' వంటి ముర్రుపాలు అందించడంలోనే కొందరు తల్లులు తప్పుచేస్తున్నారు. మురిపెంతో కొందరు, అపోహలతో మరికొందరు, గ్లామర్ దెబ్బతింటుందని ఇంకొందరు... రకరకాల కారణాలతో బిడ్డకు తల్లిపాలను దూరం చేస్తున్నారు. చేజేతులా బిడ్డ ఆరోగ్యానికి చెక్ పెడుతున్నారు. ఆహారం రూపంలో అమ్మ అందించే ఈ అమృతాన్ని ప్రతి బిడ్డకూ అందించడం తప్పనిసరని అంటున్నారు నిపుణులు.

- వ్యాధినిరోధక శక్తిని కోల్పోతున్న పిల్లలు
- ఎదుగుదల లోపాలతోనూ ఇబ్బందులు
- వైద్యులు సూచిస్తున్నా పట్టని వైనం
- అవగాహనతోనే సమస్యకు పరిష్కారం

తల్లిపాలతో ప్రయోజనాలు ఎన్నో

◆ అర్ధ సంవత్సరం పాటు తప్పనిసరి

◆ అపోహలు, అనుమానంతో దూరం చేస్తున్న తల్లులు

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

పోషకాహారం ఎదుగుదలకు కీలకం. పుట్టినప్పటి నుంచి ప్రతి ఒక్కరికీ పోషకాహారం తప్పనిసరి. పెద్దవారయ్యాక ఆహారం రూపంలో తీసుకోవచ్చు. మరి అప్పుడే పుట్టిన బిడ్డ పరిస్థితి ఏమిటి? ఈ వయసులో తల్లిపాలే పిల్లలకు అమృత తుల్యం. బిడ్డ ఆరోగ్యంతోపాటు, శారీరక ఎదుగుదలకు ఇవి ఎంతగానో దోహదపడతాయి. ఈ విషయం తెలిసినా చాలామంది ముర్రుపాలు ఇచ్చేందుకు ఇష్టపడడం లేదు. పట్టణాలు, నగరాల్లో మహిళలు అందం దెబ్బతింటుందన్న అపోహతో అయితే, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఎంతో మంది తల్లులు అపనమ్మకం, ఇతర కారణాల వల్ల బిడ్డకు తల్లిపాలు అందించడం లేదు. తల్లిపాలను ప్రతి బిడ్డకు అందించాలన్న లక్ష్యంతోనే గత కొన్నేళ్లుగా 'బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్ వర్క్ ఆఫ్ ఇండియా' ఏటా ఓ థీమ్‌తో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ ఏడాది తల్లిపాలను పిల్లలకు అందించేందుకు కలిసి ముందుకు తీసుకువెళ్లడం' అన్న థీమ్‌తో వారోత్సవాలను సమగ్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తోంది. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిపుణులతో మాట్లాడి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

ఆరు నెలలు ముఖ్యం



బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే అందించాలి. తర్వాత అనుబంధ ఆహారాన్ని బిడ్డకు ఇవ్వడం ద్వారా వారిని ఆరోగ్యంగా ఉంచేందుకు అవకాశం ఉంది. అనుబంధ ఆహారంలో పప్పులను ఉడికించి ముద్దలా చేసి అందించాలి. నవజాత శిశువుకు బలవర్ధకమైన ఆహారం తల్లిపాలేనని నిపుణులు కూడా చెబుతున్నారు. బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన ప్రొటీన్లు, పోషకాలు, మాంసకృత్తులు, పిండి పదార్థాలన్నీ సమతుల్యంగా తల్లిపాలలో దొరుకుతాయి. కాబట్టి తప్పని సరిగా ఆరు నెలల వరకు తల్లిపాలనే బిడ్డకు పట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ప్రచారం చేస్తోంది.



నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు


పోషకాలు మెండుగా..

తల్లిపాలను తీసుకోవడం వల్ల బిడ్డకు పోషకాలను మెండుగా అందించే అవకాశముంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా తల్లిపాలలో 100 మి.లీ పాలలో 1.5 గ్రాముల ప్రోటీన్లు, 650 మి.లీ పాలలో 300 మైక్రో గ్రాముల ఏ విటమిన్, 650 మి.లీ పాలలో 0.25 నుంచి 0.3 మైక్రో గ్రాముల బి విటమిన్, 700 మి.లీ పాలలో 3 మిల్లీ గ్రాముల ఐరన్ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

అపోహలు అవసరం లేదు

ప్రసవం తర్వాత శిశువుకు ముర్రుపాలు అందించేందుకు రకరకాల అపోహల వల్ల వెనుకాడుతుంటారు. వాటిలో పుట్టిన వెంటనే పాలు జిగటగా ఉంటాయి కాబట్టి బిడ్డ గొంతులోకి దిగవన్న భావనతో కొందరు తల్లులు ఇవ్వరు. మొదటిసారి తల్లి స్థనాల నుంచి పాలను గట్టిగా పీల్చాల్సి ఉంటుందని, దీనివల్ల బిడ్డ తాగలేడేమోనని అనుమానం, తల్లికి శస్త్రచికిత్స జరిగి ఉంటే ఆ మత్తులో పాలు పట్టకూడదన్న ఆలోచనతో చాలా మంది ముర్రుపాలు ఇవ్వకుండా దూరంగా ఉంచుతున్నట్లు సమాచారం.





బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

తల్లిపాలను బిడ్డకు అందించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించినట్టవుతుంది. కొన్ని అపోహలు, ఇతర కారణాలతో కొంతమంది బిడ్డకు పాలిచ్చేందుకు దూరంగా ఉంటున్నారు. దీనివల్ల పిల్లలకు అవసరమైన పోషకాలను, వ్యాధి నిరోధక శక్తిని అందించే సామర్థ్యం దూరం చేసినట్టే. బిడ్డ పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలలపాటు తల్లిపాలను అందించడం వల్ల వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేందుకు దోహదం చేసినట్టవుతుంది. ప్రజల్లో అవగాహన కలిగించేందుకు వారం రోజులపాటు పలు కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నాం.

- జి.చిన్మయిదేవి,
ఐసీడీఎస్ పీడీ

మొదటి రెండు రోజులు కీలకం

బిడ్డ పుట్టిన మొదటి రెండు రోజులు ఎంతో కీలకమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ రెండు రోజుల్లో వచ్చే పాలలో కొలస్ట్రామ్ ఉంటుంది. ఇందులో రోగ నిరోధక శక్తిని పెంచే అంశాలు ఉంటాయి. బిడ్డ పలు రకాల వ్యాధుల బారిన పడకుండా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. చాలా మందికి ఈ సమయంలో బిడ్డకు పాలను అందించడం వల్ల కలిగే ఉపయోగాలు తెలియక దూరంగా ఉంటున్నారు. బిడ్డ పుట్టిన కొద్దిసేపటికే తల్లి ఎదపై పడుకోబెట్టి చనుమొన అందించి ముర్రుపాలు తాగేలా చూడాలి. కానీ చాలామంది పలు అపోహలతో ఈ పని చేయడం లేదు.



పోషకాహారం అవసరం

ప్రసవం తర్వాత బాలింతలు తీసుకునే ఆహారం కూడా పోషకాలు కలిగి ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. తల్లి పోషకాహారం తీసుకుంటే బిడ్డకు కూడా పోషకాలతో కూడిన పాలను అందించేందుకు అవకాశం ఉంటుంది. ప్రతి రోజూ 600 గ్రాముల అన్నం, 200 గ్రాముల పప్పు, 150 గ్రాముల కూరలు, ఉడకబెట్టిన గుడ్డు, ఓ పండు, 100 మిల్లీలీటర్ల పాలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రతిరోజూ ఆహారంలో పప్పు, ఆకుకూరలు, పీచు పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.



ఆరు నెలలు సెలవు

తల్లి ఉద్యోగస్తురాలైతే బిడ్డకు తల్లిపాలను అందించడం ఇబ్బంది అవుతుందన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రసూతి చట్టాన్ని తీసుకువచ్చింది. ప్రత్యేక సెలవులను మంజూరు చేస్తోంది. 1961 చట్టం సవరణలో భాగంగా 2008లో మహిళా ఉద్యోగులకు ఆరు నెలలు ప్రసూతి సెలవులు ఇవ్వాలని చట్టం చెబుతోంది. అదే విధంగా నలుగురు కన్నా ఎక్కువ మంది మహిళలు పని చేసే ఆఫీసుల్లో తప్పనిసరిగా క్రష్ (శిశు సంరక్షణ కేంద్రాలు)లు ఏర్పాటు చేసి బిడ్డకు పాలిచ్చేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాలి. ప్రతీ గంటన్నర సమయంలో బాలింత బిడ్డకు పాలిచ్చేందుకు రెండుసార్లు విరామం తీసుకోవచ్చు. మొత్తమ్మీద బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలనే అన్ని చట్టాలు చెబుతున్నాయి. ఇవేవీ అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదు. తల్లిలేని సమయాల్లో కూడా బిడ్డకు తల్లిపాలను ఇచ్చేందుకు అవకాశం ఉంది. బ్రెస్ట్ మిల్క్ పంప్స్‌తోగాని, స్వయంగా స్తన్యం నుంచి పాలుతీసి రిఫ్రిజిరేటర్‌లో భద్రపర్చవచ్చు. ఇవి 24 గంటల వరకు నిల్వ ఉంటాయి. బిడ్డ దగ్గర తల్లి లేని సమయంలో ఈ పాలను తాగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆరు నెలలలోపు శిశువుకు తప్పనిసరిగా రోజుకు కనీసం ఎనిమిది సార్లు తల్లిపాలు ఇవ్వాలి.

తల్లిపాలతో ప్రయోజనాలెన్నో...

- పోతపాలు తాగే వారితో పోలిస్తే తల్లిపాలు తాగిన పిల్లల్లో ఊబకాయం, గుండె జబ్బులు, అధిక రక్తపోటు, డయాబెటీస్ వంటి వ్యాధులు తక్కువని ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధనల్లో తేలింది.
- తల్లిపాలు తాగిన పిల్లల్లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. ఎదుగుదల సక్రమంగా ఉంటుంది. ఎముకల పుష్టి బాగుంటుంది.



- వీరిలో కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే శాతం తక్కువని పరిశోధనల్లో తేలింది. కొన్ని రకాల మానసిక రుగ్మతలు దూరమవుతాయని వైద్యులు చెబుతున్నారు.
- తల్లిపాలు తాగడం వల్ల బిడ్డకే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా మంచిది.
- కాన్పు తరువాత వచ్చే కొన్ని రకాల మానసిక వ్యాధులు తల్లి దరిచేరవు.
- బిడ్డకు పాలిచ్చే స్త్రీలలో రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ముప్పు తక్కువగా ఉంటుంది.
- డబ్బాపాలు ఇన్‌ఫెక్షన్లతోపాటు డయేరియా వంటి జబ్బులకు గురిచేస్తాయి.
- బిడ్డకు పాలిచ్చే తల్లులు రోజుకు 400 క్యాలరీలు అదనంగా ఆహారం తీసుకోవాలి. అవి కూడా పండ్లు, పాలు వంటి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

అంకెల్లో ఇదీ సారాంశం

- దేశంలో ఏటా సుమారు 12 లక్షల మంది పిల్లలు తల్లిపాలు అందకపోవడం వల్ల నెలలోపే మరణిస్తున్నారు.
- పోషకాహార లోపంతో ఏటా 23 లక్షల మంది మృతి చెందుతున్నారు.
- ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న శిశు మరణాల్లో 30 శాతం భారత్‌లోనే జరుగుతున్నాయి.
- ఐదేళ్లలోపు పిల్లల్లో కనీసం 50 శాతం మంది ఉండాల్సిన దాని కంటే తక్కువ బరువు ఉంటున్నారు.



వారోత్సవాల్లో ఇవీ కార్యక్రమాలు

- జిల్లాలో మొత్తం 4,951 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల పరిధిలో వారోత్సవాల్లో భాగంగా రోజుకో కార్యక్రమం నిర్వహించనున్నారు.
- ఆగస్టు ఒకటి నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాలను అందించడం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తారు.
- మొదటిరోజు సీడీపీఓలకు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు జిల్లా స్థాయిలో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని పీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.
- రెండో రోజు అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలను అందించడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించనున్నారు. ఇందులో భాగంగా ర్యాలీలు, వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు.
- మూడో రోజు బ్లాక్ స్థాయిలో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు. ఇందులో అంగన్‌వాడీ, ఆశావర్కర్‌లను భాగస్వాములను చేయనున్నారు.
- నాలుగోరోజు సెక్టార్ లెవెల్‌లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సూపర్‌వైజర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాలిచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించనున్నారు.
- ఐదో రోజు తల్లిపాల విలువను తెలియజేయడంతోపాటు పనిచేసే ప్రాంతాల్లో బిడ్డకు పాలను ఎలా ఇవ్వాలి, ప్రభుత్వపరంగా పాలిచ్చే తల్లులకు ఉన్న చట్టపరమైన అవకాశాలను వివరించనున్నారు. దీన్ని జిల్లా, బ్లాక్, మేజర్ పంచాయతీ స్థాయిలో చేయనున్నారు.
- ఆరో రోజు ఇంటింటికీ వెళ్లి ఆరు నెలల వయసు వచ్చేంత వరకు బిడ్డకు తల్లిపాలను ఇవ్వడం వల్ల కలిగే ఉపయోగాలను ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించనున్నారు.
- ఏడో రోజున తల్లిపాలను బిడ్డకు ఇవ్వక పోవడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను తెలియజేసి ఆరోగ్యపరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు.


పుట్టిన వెంటనే అందించాలి



ప్రసవం జరిగిన రెండు గంటల్లోగా తల్లిపాలను బిడ్డకు అందించాలి. ఆరు నెలలపాటు తల్లిపాలు బిడ్డకు అందిస్తూ ఉండాలి. దీనివల్ల బిడ్డకు కావాల్సిన పోషకాలను అందించడంతోపాటు వ్యాధి నిరోధక శక్తిని కూడా పెంచేందుకు అవకాశం ఉంటుంది. చాలా మంది అవగాహన లోపంతో ప్రసవం తర్వాత తల్లిపాలను దూరం చేస్తున్నారు. దీనివల్ల బిడ్డ ఎదుగుదలపైన, ఆరోగ్యంపైన ప్రభావం చూపే అవకాశం ఉంది. తల్లిపాలను తీసుకున్న బిడ్డకు, సాధారణ బిడ్డకు ఆరోగ్యపరంగా, బరువుపరంగా తేడా స్పష్టంగా కనిపిస్తుంది.

- డాక్టర్ డి.హేమలత,
ఘోష ఆసుపత్రి సూపరింటెండెంట్

సినిమా గైడ్



● **గౌతమ్‌నంద :** మెలోడి, శ్రీకన్య, కామేశ్వరి, శారద, జోతి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ స్ర్కీన్-1 (104 ఏరియా), శంకర, నరసింహ, (గోపాలపట్నం)
● **వాసుకి :** విమ్యాక్స్-1, పరమేశ్వరి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం)
● **ఫిదా :** శరత్, జగదాంబ, కిన్నెర, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం)
● **మాయామాల్ :** విమ్యాక్స్-2, శ్రీనరసింహ (గోపాలపట్నం)
● **ఏజెంట్ భైరవ:** గోకుల్
● **శమంతకమణి :** శ్రీ వెంకటేశ్వర, సంగం
● **నిన్ను కోరి :** శ్రీ లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ స్ర్కీన్-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం)
● **డిజె దువ్వాడ జగన్నాథమ్:** విమ్యాక్స్-3, సత్యం (గోపాలపట్నం)
● **బాహుబలి :** వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	54	గోరుచిక్కుడు	22
ఆగాకర	120	చేమదుంపలు	28
ఆగాకర(హైబ్రీడ్)	40	కంద	30
చిలగడదుంప	18	కాకరకాయలు	36
ఆనప	14	పచ్చి బఠాణి	44
అరటికాయ (పె)	8	పొటల్స్	32
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	24	బంగాళాదుంపలు	11
బెండకాయలు	28	ఉల్లిపాయలు	19
బరబాటి	26	ఉల్లిపాయలు (దేశీవాళి)	19
బీన్స్	60	టమాటా	46
బీన్స్ పిక్కలు	55	టమాటా(హైబ్రీడ్)	46
బీట్‌రూట్	24	మునగకాయలు (కిలో)	60
వంకాయలు (తెలుపు)	36	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	32	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	24	దేవుడు చిక్కుడు	72
క్యాబేజీ	15	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	15	వెల్లుల్లి	55
కాప్సికమ్	48	కాలీఫ్లవర్	32
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	44
దోసకాయలు	14	మిర్చి (తెలుపు)	38
కీరదోస	26	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	20

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	68.00	65.00
విత్ స్కిన్	95.00	100.00
స్కిన్ లెస్	11200	110.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	318
విజయనగరం	322
శ్రీకాకుళం	322

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

కిడ్నాప్ ఫిర్యాదుతో పరుగులు తీసిన పోలీసులు

● **సమాచారం లోపం అని తెలియడంతో ఊపిరి పీల్చుకున్న వైనం**


ఆశీల్‌మెట్ట : ఓ యువతిని యువకుడు కిడ్నాప్ చేసి కారులో తరలించుకు పోతున్నాడని ఫిర్యాదులో పోలీసులు ఉరుకులు పరుగులు పెట్టారు. చివరకు ఆ వ్యవహారం కిడ్నాప్ కాదని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం రాత్రి మద్దిలపాలెంలో జరిగిన ఈ ఉదంతానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

మద్దిలపాలెం ఆటోమోటీవ్ వద్ద ఒక వ్యక్తి కారు ఆపి అక్కడ ఉన్నా అమ్మాయిని బలవంతంగా కారు ఎక్కించుకొని తీసుకొని వెళ్లాడు. అటుగా వెళుతున్న పాదచారుడు అది చూసి ఎవరో యువతిని కిడ్నాప్ చేసి కారులో తీసుకొని వెళ్లిపోతున్నాడని భావించి వెంటనే 100కు కాల్ చేసి సమాచారం అందించారు. కారు నంబరు కూడా తెలిపాడు. వెంటనే ఎంవీపీ కాలనీ పోలీసులకు పోలీసు కంట్రోల్ రూం నుంచి ఆదేశాలు అందాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసు అధికారులు ఉరుకులు పరుగులు పెడుతూ మద్దిలపాలెం, సత్యం కూడలి, గురుద్వార్ కూడలి పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు.

ఈ క్రమంలో కారు సత్యం కూడలికి వచ్చేసరికి పోలీసులు పట్టుకొని ఎంవీపీ జోన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. స్టేషన్ సీఐ ఎం.మహేశ్వరరావు విచారణ చేపట్టారు. అయితే ఈ విచారణలో కారులో వెళుతున్న వారిద్దరూ అన్నాచెల్లెళ్లని తేలింది. ఆటోమోటివ్ వద్ద నడచి వెళుతున్న యువతిని కారులో వెళుతున్న సోదరుడు గమనించి ఆమెను కారులో ఎక్కించుకుని వెళుతుండగా ఎవరో తప్పుగా అర్థం చేసుకుని ఫిర్యాదు చేశారని సీఐ తెలిపారు. ఈ వ్యవహారం కిడ్నాప్ కాదని తేలడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

హిందుస్థాన్ షిప్‌యార్డ్‌ను ఆదుకోండి

● **రాజ్యసభలో ఎంపీ టి.సుబ్బిరామిరెడ్డి**



విశాఖపట్నం, జూలై 31, (ఆంధ్రజ్యోతి) : హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్‌ఎస్‌ఎల్) ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు వీలుగా ఆర్థిక పునర్వ్యస్థీకరణకు రూ.757 కోట్లు అందించాలనే ప్రతిపాదనకుఅనుమతి ఇవ్వాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్ టి.సుబ్బిరామిరెడ్డి కేంద్రాన్ని కోరారు. ఆర్థికంగా సతమతమవుతున్న హెచ్‌ఎస్‌ఎల్‌ను గట్టెక్కించాలంటూ ఆయన సోమవారం రాజ్యసభ జీరో అవర్‌లో ప్రస్తావించారు. ఈ విషయంపై ప్రధాని జోక్యాన్ని కోరుతూ ఆయనకు లేఖ రాశారు. అదే సమయంలో కష్టాల నుంచి షిప్‌యార్డ్ బయటపడేందుకు వీలుగా కావాల్సిన వర్క్ ఆర్డర్లు దక్కేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర రక్షణశాఖా మంత్రి అరుణ్‌జైట్లీని కోరారు. కనీసం రూ.ఐదు వేల కోట్ల వర్క్ ఆర్డర్లు చేపట్టగల సామర్థ్యం గల హిందుస్థాన్ షిప్‌యార్డ్ ప్రస్తుతం మిగిలి ఉన్న వర్క్ ఆర్డర్ దాదాపు రూ.500 కోట్లు మాత్రమే ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇండియన్ నేవీ కోసం రూ.350 కోట్ల విలువైన టగ్స్ వర్క్ ఆర్డర్‌ను, 8 ఇన్‌షోర్ పెట్రోల్ వెసెల్స్, కెడెట్ ట్రైనింగ్ షిప్స్ తయారీ బాధ్యతను హెచ్‌ఎస్‌ఎల్‌కు అప్పగించాలన్నారు.



సింహాద్రి అప్పన్నకు మొక్కు తీర్చుకుంటున్న దృశ్యం

రైతుబజార్ల సహాయకులకు జీతాల పెంపు

విశాఖపట్నం ఆంధ్రజ్యోతి : నగరంలోని రైతు బజార్లలో ఎస్టేట్ అధికారులకు సహాయకులుగా పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు పెంచుతూ ఉత్తర్వులు వచ్చాయి. ఎనిమదేళ్లకు పైగా పని చేస్తున్న 50 మందికి నెలకు రూ.6,700 చొప్పున జీతం ఇస్తున్నారు. ఇపుడు రూ.12 వేలకు పెంచారు. తమ జీతాల పెంపునకు చొరవ తీసుకున్న జాయింట్ కలెక్టర్ సృజన, మార్కెటింగ్ శాఖ డీడీ సుధాకర్ తదితరులకు రైతుబజార్ల సహాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సింహాద్రి అప్పన్న తొలి పావంచా వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు.

చెట్టుపల్లి వద్ద స్కూల్ వ్యాన్ బోల్తా

20 మంది విద్యార్థులకు గాయాలు.. ఇద్దరికి తీవ్ర గాయాలు.. విశాఖ తరలింపు



గాయపడిన విద్యార్థులు



గాయపడిన డ్రైవర్



విద్యార్థులను పరామర్శిస్తున్న సీఐ రేవతమ్మ

నర్సీపట్నం రూరల్: మండలంలోని చెట్టుపల్లి సమీపంలోని చెరువు వద్ద పాఠశాల విద్యార్థులను తీసుకువెళుతున్న టాటా మేజిక్ బోల్తా పడింది. ఈ సంఘటనలో 20 మంది విద్యార్థులు గాయపడ్డారు. వీరిలో ఇద్దరు చిన్నారులు తీవ్రగాయాల కావడంతో వారిని విశాఖపట్నం తరలించారు. వ్యాన్ డ్రైవర్‌తోపాటు మిగిలిన విద్యార్థులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే.. నర్సీపట్నంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో నిండుగొండ, కొండపాలెం, రోలుగుంట, చెట్టుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు చదువుతున్నారు. వీరు పాఠశాలకు ప్రతీరోజూ వ్యాన్‌లో రాకపోకలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం పాఠశాల విడిచిపెట్టిన తర్వాత ఆయా గ్రామాల విద్యార్థులు టాటా మేజిక్‌లో ఇంటికి తిరిగి వెళుతుండగా ఎదురుగా వస్తున్న వేరొక ఆటోను తప్పించబోయి సడన్‌బ్రేక్ వేయడంతో బోల్తా పడింది. వెంటనే స్థానికులు ఆటోలోని విద్యార్థులను బయటకు తీసి సపర్యలు చేశారు. ఈ ప్రమాదంలో రోలుగుంట, కొండపాలెం గ్రామాలకు చెందిన అన్నాచెల్లెళ్లు కర్రి మోహనదుర్గాప్రసాద్ (8), మీనా మాధురి (5), తీవ్రంగా గాయపడ్డారు. ఆటోడ్రైవర్ గదీల గోవింద్, మిగిలిన విద్యార్థులంతా స్వల్పగాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారందరిని 108 వాహనంలో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా తీవ్రంగా గాయపడిన కర్రి మోహన్‌దుర్గాప్రసాద్, మీనా మాధురిలను ప్రైవేటు ఆస్పత్రిలో వైద్య సేవలు అందించిన అనంతరం విశాఖకు తరలించారు. ఆటోడ్రైవర్ గదీల గోవింద్‌ను ఏరియా ఆస్పత్రిలో చికిత్స అందించారు. సమాచారం అందుకున్న నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, ఎస్ఐ టి.శ్రీనులు ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గాయపడిన కొండపాలెంకు చెందిన విద్యార్థులను సర్పంచ్ బంటు సూర్యసన్యాసిదేముళ్లు, టీడీపీ నాయకుడు బంటు చిరంజీవి పరామర్శించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, పాల్గొన్న అధికారులు

పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలి

● **కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**

విశాఖపట్నం, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు పరిమితులకు లోబడి ప్రభుత్వం నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని లేదా తదుపరి అనుమతులకు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ హోదాలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రోత్సాహక రాయితీలు లబ్ధిదారులకు త్వరితగతిన అందేలా చూడాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చిన వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలన్నారు. కమిటీ మెంబర్ కన్వీనర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామలింగరాజు, ఏపీఐఐసీ అదనపు ఈడీ మహేశ్వర రెడ్డి, ఐలా కమిషనర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడిన సంపాదకుడిపై కేసు

సీతంపేట : అసభ్యకర మెసేజ్‌లు పంపడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ ఓ చిన్న పత్రిక సంపాదకుడిపై ఓ మహిళా జర్నలిస్టు సీపీకి ఫిర్యాదు చేయగా, ఆయన కేసుకు నాలుగో పట్టణ పోలీసులకు అప్పగించారు. దీంతో నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

నగరంలో ప్రచురితమవుతున్న ప్రజాప్రస్థానం అనే పత్రిక ఎడిటర్ కుప్పిల శివప్రసాద్ పట్నాయక్ ఓ మహిళా జర్నలిస్టుకు అసభ్య మెసేజ్‌లు పంపడమే కాకుండా రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే, తన పత్రికలో నీ పతనాన్ని శాసిస్తూ వార్తలు రాస్తానంటూ సదరు సంపాదకుడు బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ మహిళా జర్నలిస్టు సీపీ యోగానంద్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన సీపీ కేసును నాలుగో పట్టణ పోలీసులకు పంపారు. దీనిపై ఇన్‌చార్జి సీఐ ఆర్.సత్యనారాయణ కేసు నమోదు చేశారు.

'ఉద్యోగుల రిటైర్మెంట్‌పై ప్రభుత్వ యోచన సరికాదు'

జగదాంబ సెంటర్ : ఉద్యోగులకు 30 ఏళ్ల సర్వీసు పూర్తయితే రిటైర్‌మెంట్ అమలు చేయాలనే ఉద్దేశం ఎంత మాత్రం సరికాదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ గఫూర్ పేర్కొన్నారు. జగదాంబ సెంటర్‌లోని ఎల్లమ్మతోటలో ఉన్న సీఐటీయూ కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇది ప్రతి పక్షాల కుట్రగా రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు వ్యాఖ్యానించడం హాస్యాస్పదమన్నారు. ఏ జీవో అయినా తుదిరూపం ఇచ్చేందుకు ముందు ముసాయిదా రూపంలో తయారవుతుందన్నారు. ముసాయిదాలో మంత్రి సంతకం తర్వాత ఆ శాఖ కార్యదర్శి పేరుతో అది జీవోగా విడుదల అవుతుందన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా బిల్లను ఉటంకిస్తూ ముప్పై ఏళ్లకే ఉద్యోగులను రిటైర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ దురుద్దేశాన్ని పత్రికలు ప్రచురించాయన్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ, గ్రామీణాభివృద్ధి శాఖలో ఫైలు కలుగుతుందని ఆరోపించారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పాల్గొన్నారు.



కేజీహెచ్‌లో ట్రాఫిక్ జామ్

భారీగా నిలిచిపోయిన వాహనాలతో రోగులకు తప్పని పాట్లు

ట్రాఫిక్‌లో చిక్కుకున్న రెండు అంబులెన్స్‌లు

ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తున్న పలువురు వైద్యులు



కేజీ హెచ్‌లో బారులుతీరి నిలిచిపోయిన వాహనాలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)
ఈ ఫొటోలను చూస్తుంటే ఏదో ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ దగ్గిన వాహనాలు ఆగాయని అనుకుంటున్నారా..? అయితే మీరు తప్పులో కాలేసినట్టే.. ఉత్తరాంధ్ర ఆ రోగ్య ప్రదాయిని కింగ్‌జార్జ్ ఆస్పత్రి (కేజీహెచ్)లో సోమవారం ఉదయం 12 గంటల సమయంలో కనిపించిన దృశ్యమిది. నిత్యం రోగులతో కిటకిటలాడే కేజీహెచ్‌లో సోమవారం ట్రాఫిక్ జామ్ కావడంతో ఎక్కడికక్కడ వాహనాలు బారులుతీరి నిలిచిపోయాయి. ఆస్పత్రి ఇన్ గేట్ నుంచి ఆర్థోపెడిక్ వార్డు వరకు వాహనాలు బారులుతీరాయి. సుమారు అరగంటసేపు వాహనాలు నిలిచిపోవ డంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సమయంలో ఆస్పత్రికి రోగులను తీసుకువస్తున్న రెండు అంబులెన్స్‌లు కూడా ట్రాఫిక్‌లో ఇరుక్కోవడంతో కొంత మంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేశారు.

వైద్యుల నిర్లక్ష్యం.!

కేజీహెచ్‌లోని పలువురు వైద్యులు నిర్లక్ష్యంగా ఆస్పత్రిలోని రోడ్లకు ఇరువైపులా కార్లను పార్కింగ్ చేస్తుండడం వల్లే ఇటువంటి ఇబ్బందులు నెలకొంటున్నాయి. ముఖ్యంగా ఇన్ గేట్ నుంచి ఆర్థో వార్డు దాటేంతవరకు రోడ్డుకు ఇరువైపులా పలువురు వైద్యులు తమ కార్లు, ఇతర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఈ మార్గంగుండా రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. దీంతో ఒక్కోసారి భారీగానే వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోతోంది. సోమవారం ఆస్పత్రిలో చోటుచేసుకున్న ట్రాఫిక్ జామ్‌ను సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నందున అవుట్ గేట్‌ను మూసిచేసి ఒకే గేట్ వైపు వాహనాలను మళ్లించడం వల్లే ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

ఘనంగా ఎంవీ భద్రం శతజయంత్యుత్సవం

భద్రం సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే వెలగపూడి

ఎంవీ పేరిట తపాలశాఖ రూపొందించిన పోస్టర్ ఆవిష్కరణ



భారతీయ తపాలశాఖ ఎంబీ భద్రం పేరిట రూపొందించిన పోస్టల్ కవర్‌ను ఆవిష్కరిస్తున్న వెలగపూడి రామకృష్ణబాబు, మానం ఆంజనేయులు తదితరులు

ఎంవీపీకాలనీ, జూలై 31:
ఎంవీపీకాలనీ వ్యవస్థాపకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు, కార్మికుల సంక్షేమం కోసం నిరంతర కృషి చేసిన ఎంవీ భద్రం శతజయంతి ఉత్సవాలను సోమవారం సాయంత్రం ఎంవీపీకాలనీలోని భద్రం సామాజిక భవనంలో ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం పోర్టు, డాక్ ఎంప్లాయీస్ అండ్ సెక్టార్-6 రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 'తూర్పు' ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై భారతీయ తపాలాశాఖ ఎంవీ భద్రం పేరిట రూపొందించిన పోస్టల్ కవరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీని రూపొందించేందుకు, కార్మికుల సంక్షేమానికి ఎంవీ భద్రం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే మానం ఆంజనేయులు మాట్లాడుతూ ఎంవీ భద్రంతో తనకు ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరామ్ మాట్లాడుతూ జన సంచారంలేని ప్రాంతాన్ని అందమైన కాలనీగా తీర్చిదిద్దిన భద్రం కృషి మరువలేనిదన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని కాలనీని మరింత గొప్పగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఎంవీపీ కాలనీ 12 సెక్టార్ల నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పీసీబీ రావు, ఎస్.పరశురామ్, వెంకటేశ్వరరావు, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో వాన



విశాఖపట్నం, జూలై 31 (ఆంధ్రజ్యోతి):
నగరంలో సోమవారం ఉదయం నుంచి ఎండ తీవ్రత కొనసాగింది. ఎండకు తోడుగా ఉక్కపోత నెలకొంది. వారం రోజులుగా ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూనే ఉంది. పడమర నుంచి గాలులు రావడంతో వేడి వాతావరణం నెలకొంది. అయితే సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. భారీగా మేఘాలు కమ్ముకుని గాలులు వీయడంతో వర్షం ప్రారంభమైంది. అరగంటపాటు కురిసిన వర్షంతో ప్రజలు సేదదీరారు.



వర్షంలోనే రాకపోకలు సాగిస్తున్న నగరవాసులు

ఒకేరోజు 500 రిజిస్ట్రేషన్లు

కిటకిటలాడిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు

ప్రభుత్వానికి 50 కోట్ల రూపాయల వరకు ఆదాయం



కిటకిటలాడుతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం



(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)
భూముల మార్కెట్ విలువలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, అవి మంగళవారం నుంచి అమలు అవుతాయని ప్రకటించడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు సోమవారం కిటకిటలాడాయి. ఒక్కరోజు ఆగితే లక్ష రూపాయల వరకు భారం పడుతుందనే భయంతో లావాదేవీలు ఇప్పటికే పూర్తిచేసుకున్న వారంతా తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మధురవాడ, ఆనందపురం కార్యాలయాల్లో రోజుకు సగటున 30 వరకు డాక్యుమెంట్లు రిజిష్టర్ అవుతాయి.

అయితే సోమవారం ఈ రెండు కార్యాలయాలు సెంచరీ కొట్టేశాయి. వందకు పైగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. సూపర్‌బజార్, ద్వారకానగర్, గోపాలపట్నం, పెందుర్తి, గాజువాక, పెదగంట్యాడ కార్యాలయాల్లో మాత్రం సగటున 60 వరకు రిజిస్టర్ అయ్యాయి. మొత్తంగా చూసుకుంటూ నగర పరిధిలో అన్నీ కలిపి 500 వరకు జరిగాయి. వీటివల్ల ప్రభుత్వానికి సోమవారం ఒక్కరోజే రూ.50 కోట్ల వరకు ఆదాయం వచ్చివుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సర్వర్ డౌన్ కావడం, ఫొటోలు అప్‌లోడ్ కావడంలో జాప్యం వల్ల ఎక్కువ చేయలేకపోయామని జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు తెలిపారు.

At present member nations of NATO?

Current Affairs & GK

1. ICC Women's Cricket World Cup 2017 won by…
1) England 2) India
3) South Africa 4) Australia

2. 105th Indian Science Congress 2018 to be held in
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. Find the wrong pair?
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. Name the largest economy in the European Union (EU)?
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. The United Nations declared 2017 as…..
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. Nobel Prizes are awarded every year in …..
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. Find the Indirect Tax?
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. At present member nations of NATO?
1) 27 2) 28 3) 29 4) None of these

11. Who is associated with Bachpan Bachao Andolan?
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. Income Tax Day observed every year in India on…..
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. Which country has recently declared total independence from IMF and World Bank (WB)?
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. Who is Takehiko Nakao?
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these



A. Ravi Prakash Reddy
Senior Faculty

19. Rahul Chaudhari is associated with which sport?
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. Who among the following person is NOT associated with BRICS countries?
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

22. Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?



1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. Match the following?

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. Shikha Sharma is the MD & CEO of……
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. Which of these are payment banks in India?
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

FOR ALL COMPETITIVE EXAMS

33. What is the 'Malabar Exercise 2017'?
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. Find the correct statement?
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above

37. Name the trophies/Cups which are associated with Tennis?
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above

38. The current Central Vigilance Commissioner of India?
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వార్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1^0C \leq 1^0F$ డి) $1^0C \geq 1^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కి.గ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైక్రో మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం


శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువును 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) du = dq +dw బి) dw= dq + dv
సి) dq = du + pdv డి) dw = dq + pdv

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. pv = nRT సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్


49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్తటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

మాన్సాస్ భూములు మెక్కిందెవరు?

... మొదటి పేజీ తరువాయి

భూములకు అప్పటి భీమిలి తహసీల్దార్ బీటీవీ రామారావు వేర్వేరు వ్యక్తుల పేరిట పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చేశారు. ఈ పని చేసినందుకు 1.58 ఎకరాల భూమిని తన మామ పేరిట రిజిష్టర్ చేయించుకున్నారు. ఏసీబీ అధికారులు సోదాలు చేసినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై 'ఆంధ్రజ్యోతి' ఆనాడే కథనం రాసింది. ఇప్పుడు ఈ డొంక కదిలింది. ప్రభుత్వ భూముల ట్యాంపరింగ్‌పై ఏర్పాటైన 'ప్రత్యేక దర్యాప్తు బృందం' (సిట్) దీనిపై దృష్టిసారించింది. రికార్డులు పరిశీలించింది. మూడు రోజులు రామారావును అదుపులోకి తీసుకుని ప్రశ్నించింది. సోమవారం మధురవాడ ఏసీపీకి ఆయన చేసిన నేరాలపై ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు రామారావును అరెస్ట్ చేసి, ఏసీబీకి కోర్టుకు తీసుకువెళ్లడం, అక్కడ రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. ఇంతవరకు బాగానే వుంది.

పెద్దలు ఎవరు?

కేవలం 1.58 ఎకరాల భూమిని తన మామ పేరిట రాయించుకున్నందుకు తహసీల్దార్ రామారావుపై పలు సెక్షన్లపై కేసులు పెట్టారు. మూడు రోజులు రామారావును ప్రశ్నించి సిట్ ఏమి రాబట్టిందనేదే ప్రధాన అంశం. రామారావు 150 ఎకరాల మాన్సాస్ భూములను ఎటువంటి హక్కులు, పత్రాలు లేని వారికి నిబంధనలకు విరుద్ధంగా పాస్ పుస్తకాలు ఇచ్చేశారు. అలా వాటిని ఇవ్వాల్సిందిగా రామారావును కోరింది ఎవరు?, ఏ స్థాయి వ్యక్తులు ఒత్తిడి తెచ్చారు. బినామీల పేరిట భూములు రాయించుకున్న ఈ వ్యవహారం వెనుక వున్న పెద్దలు ఎవరు?...ఈ వివరాలన్నీ సిట్ రామారావు నుంచి రాబట్టే వుంటుంది. కానీ ఎక్కడా వారి ప్రస్తావన లేదు. ప్రకటన లేదు. 1.58 ఎకరాలు తీసుకుని రామారావు నేరం చేస్తే....నిబంధనలకు విరుద్ధంగా 150 ఎకరాలను బినామీల పేరిట రాయించుకున్న పెద్దలు కూడా నేరస్థులే. మరి వారి పేర్లు ఎందుకు ప్రకటించలేదు. వారిపై చర్యలకు, కేసులకు ఎందుకు ముందుకు రావడం లేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. దీనిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించి ఊరుకుంటారా?, మలి దశలోనైనా ఈ వ్యవహారంలో కుమ్మక్కైన వారిపై కేసులు పెడతారా? లేదా? అనేది తేలాల్సి వుంది. ఈ వివరాలు బయటపెడితే సిట్ దర్యాప్తు నిష్పక్షపాతం జరుగుతోందని ప్రజలు విశ్వసిస్తారు. లేదంటే...ఒక్కో కేసుకు ఒక్కోలా స్పందిస్తున్నారనే అపవాదు వస్తుంది. నమ్మకం పోతుంది. ఆ పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత సిట్ బృందంపై వుంది.

రామారావు తరలింపులో హైడ్రామా

తహసీల్దార్ రామారావును సోమవారం రాత్రి హైడ్రామా మధ్య ఏసీబీ కోర్టుకు అక్కడి నుంచి జైలుకు తరలించారు. రామారావును వాహనంలో కోర్టుకు తీసుకెళ్లారు. న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో అదే వాహనంలో తీసుకువెళ్లి జైలు అధికారులకు అప్పగించే అవకాశం వుంది. కానీ పోలీసులు వ్యూహం మార్చారు. మీడియా కెమెరాలకు చిక్కకుండా రామారావును తరలించేందుకు ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. కొద్ది దూరం వెళ్లాక...ముగ్గురు పోలీసులు ఓ ద్విచక్ర వాహనంపై వెళ్లి, అనుమానం రాకుండా మరో ప్రైవేటు వ్యక్తి ద్విచక్ర వాహనంపై రామారావును ఎక్కించారు. కెమెరాలు క్లిక్‌మంటున్నాయని రామారావు ముఖానికి రుమాలు కట్టుకున్నాడు. నిందితులను ఇలా ప్రైవేటు వ్యక్తులతో తరలించవచ్చా? ఈ కేసులో గోప్యత ఎందుకు పాటించారో అర్థం కాని ప్రశ్న.

తగ్గిన ఆర్టీసీ చార్జీ

- సిటీ బస్సులో కనీస ధర ఐదు రూపాయలే
- రెండు రూపాయలు తగ్గింపు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఆర్టీసీ సిటీ బస్సుల్లో కనీస టిక్కెట్ ధర రూ.5కి తగ్గింది. నగర పరిధిలోని 180 రూట్లలో తిరిగే 620 ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మంగళవారం నుంచే తగ్గింపు ధరలు అమలులోకి కానున్నాయి. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుధేశ్‌కుమార్ మంగళవారం తన ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆదాయం కోణంలో కాకుండా అన్ని వర్గాల ప్రయాణికులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా ఆర్టీసీ అనేక ప్రయోగాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల వైపు తిప్పుకునేలా సిటీ బస్సుల్లో కనీస ధరలను తగ్గించాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందన్నారు. దీని ప్రకారం నగర పరిధిలో తిరిగే అన్ని సిటీసర్వీసుల్లో కనీస టిక్కెట్ ధరను రూ.7 నుంచి రూ.5కి, అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కనీస టిక్కెట్ ధరను రూ.8 నుంచి రూ.5కి తగ్గించామన్నారు. ఆగస్టు ఒకటి నుంచి ఈ ధరలు అమల్లోకి వస్తాయన్నారు. పల్లెవెలుగు, మెట్రో సూపర్ లగ్జరీ (ఏసీ) బస్సుల ఛార్జీలు మాత్రం గతంలో మాదిరిగానే యథావిధిగా వుంటాయన్నారు. నగర పరిధిలో 180 రూట్లలో తిరిగే 620 బస్సుల్లో కనీస చార్జీలు తగ్గుతాయన్నారు. ఈ నిర్ణయాన్ని మూడు నెలల పాటు ప్రయోగాత్మకంగా అమలుచేసి తర్వాత లాభనష్టాలను భేరీజు వేసుకుని కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే చిల్లర సమస్య లేకుండా వుండేందుకు సిటీ బస్సుల్లో రూ.11, రూ.12 టిక్కెట్‌లను రూ.10కి రూ.13, రూ.14, రూ.16 టిక్కెట్‌లను రూ.15కి సవరించామన్నారు. దీనివల్ల చిల్లర సమస్య పరిష్కారం కావడంతోపాటు ప్రయాణికులు కూడా ఆర్టీసీ వైపు చూసేందుకు తోడ్పడుతుందని ఆశిస్తున్నామన్నారు. నగర పరిధిలోని 52 డి, 60, 48 రూట్లలో కనీస టిక్కెట్ ధరలను గత డిసెంబర్‌లో తగ్గించామని, ప్రస్తుతం ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిగిలిన రూట్లకు వర్తింపజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (అర్బన్) సుధాబిందు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్‌ఎం సుధేశ్‌కుమార్

సీఐ కాంతారావుకు వారెంట్ జారీ

అనకాపల్లి టౌన్ : విశాఖలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కాంతారావుకు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జేవీవీ సత్యనారాయణమూర్తి సోమవారం నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేశారు. కోర్టుకు హాజరు కానందుకుగాను ఆయనకు వారెంట్ జారీ చేసినట్టు తెలిసింది. 2004లో బవులవాడ పంచాయతీ దర్జీనగర్‌కు చెందిన శరగడం గీతారాణి తన భర్త వెంకటజగన్నాథరావుపై వేధింపుల కేసు పెట్టగా అప్పటి ఎస్‌ఐ అయిన కాంతారావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేశారు. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో నడుస్తుండగా ఆయన సాక్ష్యం చెప్పేందుకు హాజరు కాకపోవడంతో వారెంట్ జారీ చేసినట్టు తెలిసింది. ఈనెల మూడో తేదీలోగా కోర్టుకు హాజరుకావాల్సి ఉంది.

సిటీ డైరీ

- ఉదయం 11:30 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద 279 జీవో రద్దు చేయాలని ధర్నా
- సాయంత్రం 6:45 గంటలకు కళాభారతిలో రంగసాయి సప్తమ వార్షికోత్సవం

దేవాంతకుడు

- భూ కుంభకోణంలో భీమిలి పూర్వపు తహసీల్దార్ బీటీవీ రామారావు అరెస్టు
- రిమాండ్ కోసం ఏసీబీ కోర్టులో హాజరుపరచిన శాంతిభద్రతల పోలీసులు
- నగర పోలీస్ కమిషనరేట్‌లో ఇదే మొదటిసారి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

సాధారణంగా శాంతిభద్రతల విభాగం పోలీసులు ఎవరినైనా అరెస్టు చేస్తే రిమాండ్ కోసం జిల్లా న్యాయస్థానంలో హాజరుపరుస్తారు. కానీ నగర పోలీస్ కమిషనరేట్ చరిత్రలో తొలిసారిగా ఒక నిందితుడిని రిమాండ్ కోసం ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ విషయం కోర్టులో కూడా చర్చనీయాంశంగా మారింది. భీమిలి తహసీల్దార్‌గా పనిచేసిన బీటీవీ రామారావు ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టారనే అభియోగంపై ఏసీబీ అధికారులు ఈ ఏడాది ఫిబ్రవరిలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆయన రెండు నెలల కిందట బెయిల్‌పై విడుదలై బయటకు వచ్చారు. అయితే భీమిలి మండలం చిప్పాడ, అన్నవరం గ్రామాల్లో మాన్సాస్ ట్రస్టుకు చెందిన 150 ఎకరాల భూములను తహసీల్దార్‌గా పనిచేస్తున్నప్పుడు బీటీవీ రామారావు ఇతరులకు అడ్డగోలుగా కట్టబెట్టేశారు. పీవీజీ రాజు తన పేరిట వున్న 150 ఎకరాలను 1972లో మాన్సాస్ ట్రస్ట్‌కు అప్పగించేశారు. అయితే రికార్డుల్లో ఆ భూముల మ్యూటేషన్ మాత్రం జరగకపోవడంతో పీవీజీ రాజు పేరు మీదనే వున్నాయి. దీనిని అసరా తీసుకుని బీటీవీ రామారావు తనను ప్రసన్నం చేసుకున్నవారి పేరిట ఆయా భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీచేసేశారు. 150 ఎకరాల భూములకు రిజిస్ట్రేషన్ జరగకుండానే పాస్‌బుక్‌లు జారీచేసేయడంతో ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఫీజు రూపంలో రావాల్సిన సుమారు రెండు కోట్ల రూపాయల ఆదాయానికి గండిపడింది. అలాగే ఆయా భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీచేసినందుకు ప్రతిఫలంగా ఆ భూముల్లోని 1.5 ఎకరాల భూమిని బీటీవీ రామారావు తీసుకుని తన మామగారి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఇటీవల ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రామారావు ఇంట్లోనే వాటి డాక్యుమెంట్లు బయటపడ్డాయి. అన్నవరం, చిప్పాడ భూముల అన్యాక్రాంతంపై 'ఆంధ్రజ్యోతి'లో రెండు నెలల కిందట ప్రచురితమైన వరుస కథనాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ భీమిలి తహసీల్ధార్ బీటీవీ రామారావుపై సీపీ యోగానంద్‌కు ఫిర్యాదుచేశారు. సీపీ యోగానంద్ దీనిపై కేసు నమోదుచేసి అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేయాలని నార్త్ సబ్ డివిజన్ ఏసీపీ నాగేశ్వరరావును ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు భీమిలి పోలీస్ స్టేషన్‌లో రెండు నెలల కింద కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. రామారావుపై అభియోగాలు నిర్ధారణ కావడంతో అవినీతి నిరోధక చట్టం 1988 సెక్షన్ 13 (1) (సీ) (డీ) రెడ్‌విత్ 13 (2) సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. రామారావును సోమవారం అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరుపరిచారు. శాంతిభద్రతల విభాగం పోలీసులు నిందితుడిని రిమండ్ కోసం ఏసీబీ కోర్టులో హాజరుపరచడంతో అక్కడ కొంతసేపు చర్చజరిగింది. చివరకు శాంతిభద్రతల విభాగం పోలీసుల్లో డీఎస్పీస్థాయి అధికారి అవినీతి నిరోధక చట్టం కింద కేసు దర్యాప్తు చేయవచ్చుననే నిబంధన వుండడంతో దానిప్రకారం నిందితుడికి ఆగస్టు 12 వరకూ రిమాండ్ విధించారు. దీనిపై పోలీస్ ఉన్నతాధికారుల వద్ద ప్రస్తావించగా నగర పోలీస్ కమిషనరేట్ చరిత్రలో ఒక నిందితుడిని ఏసీబీ కోర్టులో హాజరుపరచడం ఇది మొదటిసారే అయినా నిబంధనలకు వ్యతిరేకం మాత్రం కాదని పేర్కొంటున్నారు. ఇకపై నగర పోలీసులు లంచం డిమాండ్ కేసులపై ట్రాప్ చేసినా ఆశ్చర్యపోనక్కల్లేదని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.




సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తా రట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.
నిరంజన్ : అలా ఎందుకు రా?
మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!
నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తార నేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయక పోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.


మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ
ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ
మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ
గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో
చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృధా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వృకోలు ▸ ....


జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. [illegible] పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow
5.row 6.mew

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
విశాఖ సిటీ
బుధవారం 23 ఆగస్టు 2017

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఆగస్టు 8 నుంచి సెప్టెంబర్ 21 వరకు ఉన్నాయి.
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : ఖాళీలు లేవు.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 1, 2, 4, 5, 7, 8, 10, 14, 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్ — ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	33.0	25.2
విమానాశ్రయం	36.8	26.2

మంగళవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ సోమవారం ఉదయం 7.30 గంటలకు 72, ఎయిర్‌పోర్టులో 74, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 79, ఎయిర్‌పోర్టులో 62 శాతంగా నమోదైంది.

నవతరంగాలు

పెట్రో యూనివర్సిటీలో కొత్త విద్యార్థులు

మూడో తేదీన స్పాట్ రౌండ్ ప్రవేశాలు

నాలుగు నుంచి తరగతులు ప్రారంభం

విశాఖపట్నం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): విశాఖలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ)లో సీట్లు పొందిన విద్యార్థులు సోమవారం ప్రవేశాలు తీసుకున్నారు. తొలి రెండు దశలలో సీట్లు పొందిన వారిలో 37 మంది ప్రవేశాలకు వచ్చారు. పెట్రోలియం, కెమికల్ ఇంజనీరింగ్‌లో చెరో 50 సీట్లు ఉన్నాయి. విద్యార్థులు ఉదయమే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన భవనంపై పెట్రో వర్సిటీ తాత్కాలిక క్యాంపస్‌కు చేరుకున్నారు. విద్యార్థులు ఫీజులు చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. గత ఏడాది మూడు రౌండ్లు ప్రవేశాలు నిర్వహించగా... ఈ ఏడాది రెండు రౌండ్లలో 37 మంది చేరారు.

మిగిలిన సీట్లకు మరో దశ కౌన్సెలింగ్ కాకుండా నేరుగా స్పాట్ రౌండ్ నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే ఐఐటీలలో దాదాపు ప్రవేశాలు పూర్తియినందున ఈ నెల మూడో తేదీన క్యాంపస్‌లో స్పాట్ రౌండ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. నాలుగో తేదీన విద్యార్థులు, తల్లిదండ్రులకు ఖరగ్‌పూర్ ఐఐటీ ఆచార్యులు ఓరియంటేషన్ చేపడతారు. అదే రోజు నుంచి తరగతులు ప్రారంభించనున్నారు.



విద్యార్థులు, తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడుతున్న డైరెక్టర్ ప్రసాద్

పరిశోధనలు చేస్తా..

-స్మరిత, విద్యార్థిని



మాది హైదరాబాద్. ఐఐటీ అడ్వాన్స్‌డ్‌లో ఎస్సీ కేటగిరీలో 2,422వ ర్యాంకు వచ్చింది. కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచి తీసుకున్నా. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్‌లో సీటు వచ్చినా పెట్రోలియం వర్సిటీలో చేరాలని ఇక్కడకు వచ్చా. దీని తరువాత ఎంటెక్ పూర్తిచేసి పరిశోధనలు చేస్తాను. కెమికల్ ఇంజనీరింగ్‌లో అనేక అవకాశాలు ఉండడంతో వృత్తిలో రాణించడానికి వీలు కలుగుతుంది.

రాయబరేలిని కాదని..

-శివంసింగ్, విద్యార్థి



సొంతూరు లక్నో. ఐఐటీ అడ్వాన్స్‌డ్‌లో ఎస్సీ కేటగిరిలో 2,273వ ర్యాంకు వచ్చింది. విశాఖలో పెట్రోలియం వర్సిటీలో పెట్రోలియం ఇంజనీరింగ్‌లో చేరాను. దీనికంటే ముందు ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో పెట్రోలియం వర్సిటీలో సీటు వచ్చింది. లక్నోకు రాయబరేలి గంటన్నర ప్రయాణం. అయినా అక్కడ కాదనుకొని విశాఖ వచ్చాను. చమురు కంపెనీల భాగస్వామ్యంతో నడుస్తున్న విశాఖ పెట్రో వర్సిటీలో చదివితే అవకాశాలు బాగుంటాయని ఆశిస్తున్నా.

విస్తృత అవకాశాలు

-కె.నీరజ్, విద్యార్థి



మాది హైదరాబాద్. పెట్రోలియం ఇంజనీరింగ్ బ్రాంచి తీసుకున్నా. పెట్రోలియం ఇంజనీరింగ్‌లో విస్తృత అవకాశాలున్నాయి. కేవలం పెట్రోలియం రంగంపై దృష్టిసారించిన నేపథ్యంలో ఈ వర్సిటీని ఏర్పాటుచేశారు. చమురు కంపెనీల పెద్దల వర్సిటీలో బోర్డు ఉన్నందున ఈ రంగంలో ఉన్నతవిద్య, పరిశోధనలకు అనువుగా ఉంటుంది. ఎంటెక్ తరువాత పరిశోధనలు చేయాలని భావిస్తున్నా.

వచ్చే ఏడాది సబ్బవరంలో పెట్రో వర్సిటీ పనులు

తాత్కాలిక క్యాంపస్‌లోనూ వసతులపై ప్రత్యేక దృష్టి ● డైరెక్టర్ ప్రసాద్



పెట్రో వర్సిటీకి ప్రభుత్వం సబ్బవరం మండలంలో భూమి కేటాయించిందని డైరెక్టర్ ఆచార్య వీఎస్‌ఆర్‌కే ప్రసాద్ అన్నారు. వర్సిటీలో చేరేందుకు వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులనుద్దేశించి సోమవారం ఆయన మాట్లాడుతూ భూమి అప్పగింతపై కేంద్రం ఇప్పటికే రాష్ట్రానికి లేఖ రాసిందన్నారు. భూమి స్వాధీనం చేసుకున్న వెంటనే ప్రహరీ పనులను వుడా చేపడుతుందన్నారు. వచ్చే ఏడాదిలో పెట్రో వర్సిటీ సొంత క్యాంపస్‌లో నిర్మాణ పనులు చేపడతామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులు ఉన్నాయని పేర్కొన్నారు. దేశంలో చమురు దిగ్గజ కంపెనీల సీఈవోలు పెట్రో వర్సిటీ బోర్డులో డైరెక్టర్లుగా ఉన్నారన్నారు. ప్రస్తుతం తాత్కాలిక క్యాంపస్ అయినా వసతుల విషయంలో ఎక్కడా రాజీ పడలేదని, తరగతులు, లైబ్రరీ, వీడియో క్లాస్ రూమ్‌లలో ఆధునిక వసతులు ఉన్నాయన్నారు. ఇంకా మరో ఎనిమిది రూమ్‌లు వచ్చే నెలకు సిద్ధమవుతాయని వివరించారు. బోధనకు సంబంధించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తామన్నారు. గతంలో నలుగురు లెక్చరర్లను నియమించగా రెండు రోజుల కిందట ఇద్దరికి ఆర్డర్లు ఇచ్చామన్నారు. మరో పది మందిని నియమించడానికి ఇంటర్వ్యూలు పూర్తి చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో కెమికల్ ఇంజనీరింగ్ లేబొరేటరీ, కంప్యూటర్ ల్యాబ్‌ను వినియోగిస్తామన్నారు. హాస్టల్ ఖర్చులో సగం బోర్డు భరిస్తుందని, మిగతా సగం విద్యార్థులు చెల్లించాలని ప్రసాద్ వివరించారు. వర్సిటీలో చమురు కంపెనీలు భాగస్వామ్యం కావడంతో ఇంజనీరింగ్ పూర్తయ్యాక ప్లేస్‌మెంట్స్ లభిస్తాయన్నారు. అయితే విద్యార్థులు చదువు విషయంలో తమ ప్రతిభను నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

రాజస్థాన్ నుంచి వచ్చా..



రాజస్థాన్‌లోని కోటా మా సొంతూరు. ఐఐటీ ర్యాంకు మేరకు పెట్రో వర్సిటీలో ప్రవేశం వచ్చింది. కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచి తీసుకున్నా. కెమికల్ ఇంజనీరింగ్‌లో అనేక అవకాశాలుంటాయి. కెమికల్ పరిశ్రమ, ఫార్మా రంగంలో ఉద్యోగాలు లభిస్తాయి. ఇంకా ఫుడ్ అండ్ బేవరేజెస్‌లో ఉపాధి అవకాశాలు అధికం. తండ్రి సామాన్య రైతు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించారు. ఇంజనీరింగ్ తరువాత ఉద్యోగంలో స్థిరపడాలని ఆశిస్తున్నా.

-సరూమియా మీనా, విద్యార్థి



తరగతి గదులు..

పెట్రోలియం ఇంజనీరింగ్ తీసుకున్నా..: అబ్దుల్ గిబ్రియా, విద్యార్థి



తమిళనాడులో మధురై దరి తేని జిల్లా నుంచి వచ్చా. తండ్రి ఆంగ్లం ఆచార్యునిగా పనిచేస్తున్నారు. టెన్త్ వరకు తమిళనాడులో చదివాను. ఇంటర్ నెల్లూరులోని నారాయణ కళాశాలలో చదివాను. ఐఐటీ అడ్వాన్స్‌లో 12,968 ర్యాంకు వచ్చింది. పెట్రోలియం ఇంజనీరింగ్ బ్రాంచి తీసుకున్నా. బీటెక్ తరువాత ఎంటెక్ ఉత్తరాదిలో చేయాలనుకుంటున్నా. పెట్రోలియం ఇంజనీరింగ్‌లో చేరడానికి కారణం ఈ రంగంలో అవకాశాలు ఎక్కువగా ఉండడమే. ఇంకా పరిశోధనలకు అనువుగా వుంటుంది. విశాఖ వాతావరణం నచ్చింది.



మంత్రి ఇంటిముందు బైఠాయించి నినాదాలు చేస్తున్న విద్యార్థులు

మంత్రి గంటా ఇల్లు ముట్టడి

హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం పెట్టాలని విద్యార్థుల డిమాండ్

ఎంవీపీకాలనీ, జూలై 31: తమ సమస్యలను పరిష్కరించాలంటూ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాస రావు ఇంటిని ముట్టడించారు. పేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు మచ్చుకైనా కనిపించడం లేదని, నాణ్యత లేని భోజనం తినలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు వాపోయారు. నాసి రకం వంటకాలను తినడం వల్ల పలువురు విద్యార్థులు పోషకాహార లోపంతో వ్యాధుల బారిన పడుతున్నా వైద్య పరీక్షలు చేపట్టడం లేదన్నారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలను పెంచాలని, సంక్షేమహాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వసతిగృహాలలో వండేందుకు సన్నబియ్యం సరఫరా చేయాలని, హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించడంతో పాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయాలని కోరారు. అదేవిధంగా స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్లకార్డులతో మంత్రి ఇంటి ముందు విద్యార్థులు బైఠాయించి పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీఎన్ రాజు, వై.సాయి, నాని, లోహిత, నాయుడు, బద్రి, నాగేంద్ర, వెంకటేశ్, అచ్చిబాబు, సాయి, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

వదిలేశారా...పర్వాలేదనుకున్నారా?



వరండాలో నివాసితుల సామాన్లు, వారు ఏర్పాటు చేసుకున్న ఫ్యాన్లు

నివాస స్థలంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల గది వరండా

ఫ్యాన్లు, లైట్లు బిగించుకుని యథేచ్ఛగా వాడకం

రెవెన్యూ కార్యాలయం పక్కనే తంతు



ఆరిలోవ: ఎన్నికల సమయంలో గుర్తుకు వచ్చేది ఓటింగ్ యంత్రం. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) వచ్చాక వాటిని భద్రపరిచేందుకు ప్రత్యేక భవనాలు అవసరమయ్యాయి. జిల్లా, నగర అవసరాలకు ఉపయోగించే ఓటింగ్ యంత్రాలను భద్రపరిచేందుకు విశాఖవేలీ స్కూల్ రోడ్డు, జాతీయ రహదారిని ఆనుకుని చినగదిలి మండల రెవెన్యూ కార్యాలయం సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో ఓ ప్రత్యేక భవనాన్ని నిర్మించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎంలన్నింటినీ ఇక్కడే భద్రపరిచారు. అంతవరకు బాగానే ఉన్నా ఈ భవనాన్ని ఆనుకుని పొడవాటి వరండా కూడా నిర్మించారు. ఓపెన్‌గా ఉన్న ఈ వరండా ప్రస్తుతం పలువురి నివాస స్థలంగా మారిపోయింది. బిచ్చగాళ్లో, అనాథలో అనుకుంటే పొరపడినట్టే. కొందరు రోజువారీ పనివారే ఏకంగా శాశ్వత నివాస గృహంగా దీన్ని మార్చుకోవడం విశేషం. వరండాను ఆనుకుని విద్యుత్ ప్లగ్‌లు ఉన్నాయి. లైట్లు ఉన్నాయి. రూపాయి ఖర్చులేకుండా నగరంలో ఉచిత వసతి లభించడం కొందరికి అదృష్టంలా మారింది. ఏకంగా ఫ్యాన్లు బిగించుకుని హాయిగా తిష్టవేసేశారు. కట్టెల పొయ్యపై వంటా వార్పూ చేసుకుంటూ ఇక్కడే గడిపేస్తున్నారు.



నివాసితులు వరండాలో స్టోర్ చేసుకున్న వంట చెరకు

అడిగే వారు లేకపోవడంతో వీరి పరిస్థితి హాయిగా గడిచిపోతోంది. మరికొందరు మద్యం సేవించేందుకు, చీకటి కార్యకలాపాలకు ఈ వరండాను వాడుకుంటున్నారని సమాచారం. అయితే ముఖ్యమైన కేంద్రం పట్ల ఇంత నిర్లక్ష్య ధోరణిని మాత్రం పలువురు తప్పుపడుతున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని భవనంలోకి ఎవరూ ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని, వరండాకు గ్రిల్స్ అమర్చి తాళం వేయాలని పలువురు సూచిస్తున్నారు.

చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగులకు జీఓ 151 ప్రకారం జీతాలు చెల్లించాలి

గాంధీ విగ్రహం వద్ద కాంట్రాక్ట్ ఉద్యోగుల మౌనపోరాటం



ధర్నా చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

ఆశీల్‌మెట్ట: చంద్రన్న సంచార చికిత్స (104) ఉద్యోగులకు జీవో 151 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఈ సేవలను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని 104 కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సత్య డిమాండ్ చేశారు. జీవీఎంసీ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద సోమవారం ఉద్యోగులు మౌనపోరాటం చేశారు. తమ సమస్యలపై తక్షణం స్పందించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2008 నుంచి తాము సేవలందిస్తున్నా ఇప్పటికీ ఆర్థిక శాఖ జారీచేసిన జీవో 3 ప్రకారమే జీతాలు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ జివో 151 విడుదల చేసిన ప్రభుత్వం తమ వేతనాలను పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాము కలెక్టర్ ఆధీనంలో పనిచేసేవాళ్లమని, ఇటీవల ప్రభుత్వం ఈ సేవలను పిరామిల్ కంపెనీకి అప్పగించిందని తెలిపారు. ఈ ఆందోళనలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సిహెచ్.నాగరాజు, జయరాజ్, దీన్‌రాజ్, బాబూరావు, అప్పలరాజు, ప్రసాద్, పవన్, విజయలక్ష్మి, పద్మావతి, శ్రీలత, హారిక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భాష్యం లిటిల్ చాంప్స్ పేరెంట్స్ డే



పోటీల్లో పాల్గొన్న తండ్రులు

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ కాలనీ భాష్యం లిటిల్ చాంప్స్ ఆధ్వర్యంలో భద్రం పార్కులో పేరెంట్స్ డే నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిర్వహించిన పలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆద్యంతం ఆనందోత్సాహాల మధ్య పిల్లల కేరింతల నడుమ జరిగిన కార్యక్రమానికి ప్రజా గాయకుడు, కవి దేవిశ్రీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విజ్ఞానంతోనే జగత్తు వికసిస్తుందని, బాల్యమే ఇందుకు విత్తు అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రమణ, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, హెచ్‌ఎం పావని, సిబ్బంది పాల్గొన్నారు.

రెండుపూటలా పెదవాల్తేరు రైతుబజార్

ఆగస్టు 3 నుంచి సాయంత్రం అమ్మకాలు ప్రారంభం



పెదవాల్తేరు: పెదవాల్తేరు రైతుబజార్‌లో రెండుపూట విక్రయాలు జరపాలని మార్కెటింగ్ శాఖ అధికారులు నిర్ణయించారు. ఆగస్టు 3వ తేదీ నుంచి రాత్రి 9 గంటల వరకు బజారులో స్టాల్స్ తెరిచి ఉంటాయని ఆ శాఖ డీడీ సుధాకర్ తెలిపారు. మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆనుకుని సీబీఐ జంక్షన్ వద్ద ఉన్న ఈ రైతుబజార్‌లో ప్రస్తుతం ఒక పూట మాత్రమే అమ్మకాలు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు బజారు మూసివేస్తారు. రైతుబజార్‌లోమొత్తం 72 స్టాల్స్ ఉండగా రోజుకి దాదాపు వంద క్వింటాళ్ల కూరగాయలు అమ్ముతుంటారు.ఆనందపురం, కె.కోటపాడు, భీమిలి, డుంబ్రిగుడ, పెందుర్తి, సబ్బవరం, రావికమతం తదితర మండలాల నుంచి రైతులు తాము పండించిన కూరగాయలు తెచ్చి ఈ రైతుబజార్‌లో అమ్ముతుంటారు. గృహమిత్ర, సూపర్‌బజార్, గుడ్ల కౌంటర్, విశాఖ డెయిరీ కౌంటర్లు ఏర్పాటు చేశారు. అరకు రైతుల కోసం విశ్రాంతి గదిని కూడా ఏర్పాటు చేశారు. పెదవాల్తేరు, చినవాల్తేరు, ఈస్ట్‌పాయింట్ కాలనీ, జాలరిపేట, కిర్లంపూడి లేఅవుట్, పాండురంగపురం, సిరిపురం, మద్దిలపాలెం, రేసపువానిపాలెం, ఏయూ ఔట్‌గేట్, సీబీఐ పరిసర ప్రాంతాల వినియోగదారులకు ఈ రైతుబజారే ఆధారం. ప్రస్తుతం పెందుర్తి, గోపాలపట్నం, కంచరపాలెం, అక్కయ్యపాలెం, సీతమ్మధార, ఎంవీపీ కాలనీ రైతుబజార్లలో రెండుపూటలా విక్రయాలు జరుగుతున్నాయి. ఆగస్టు మూడు నుంచి పెదవాల్తేరు కూడా వీటి సరసన చేరనుంది. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన తర్వాత ప్రస్తుతం ఉన్న రైతులతోపాటు కొత్త వారికి కూడా అవకాశం కల్పిస్తారు. కొన్నాళ్ల వరకు ప్రస్తుతం ఉన్న రైతులే రెండు పూటలా విక్రయాలు జరుపుతారని డీడీ తెలిపారు. పోలిపల్లి పెంటయ్య అనే రైతు మాట్లాడుతూ ప్రస్తుతం ఒక పూటే విక్రయాల వల్ల బేరాల్లేనప్పుడు కూరగాయలు తిరిగి తీసుకువెళ్లడమో, ఇక్కడే స్టోర్ చేయడమో చేస్తున్నామని, ఇకపై ఆ సమస్య ఉండదని తెలిపాడు. 'ఉదయం పూట కూలి పనులకు వెళ్తుంటాం. సాయంత్రం కొందామంటే బజారు ఉండదు. రెండుపూటలాఅమ్మకాలు జరిగితే మా సమస్య తీరుతుంది' అని దుంప మహాలక్ష్మి, జి.అరుణ అనే వినియోగదారులు తెలిపారు. రెండు పూటలా విక్రయాల వల్ల అన్ని ప్రాంతాల వారికి మేలు జరుగుతుందని, ఎవరికి అనుకూలమైన సమయాల్లో వారు వచ్చి కూరగాయలు, ఇతర వస్తువులు కొనుక్కోవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు.

వుడా భూముల ఆక్రమణలపై ఫిర్యాదు : వైసీపీ



మాట్లాడుతున్న యాదవ్

మహారాణిపేట: విశాఖ నగర అభివృద్ధి సంస్థ (వుడా)లో వందల కోట్ల రూపాయల విలువైన భూములు ఆక్రమణకు గురయ్యాయని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. ఈ మేరకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను సోమవారం కలిసి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రెవెన్యూ కేటాయింపులలో ప్రభుత్వ భూములను తప్పుడు డాక్యుమెంట్లతో ల్యాండ్ పూలింగ్‌లో వుడాకు ఇచ్చి పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఇందులో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రమేయం ఉన్నట్టు స్పష్టమైందని, దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వుడా భూముల అక్రమ వ్యవహారాల కేసును సిట్‌కు బదలాయించి విచారణ చేయించాలని యాదవ్ కోరారు.



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

అంతర్జాతీయ ఫుట్‌బాలర్ వీరుబాబు, రాజులకు సన్మానం

విశాఖపట్నం (స్పోర్ట్సు): తూర్పుకోస్తారైల్వే, వాల్తేరు డివిజన్ కమర్షియల్ శాఖలో విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగ విరమణ చేసిన పీజేజే రాజు, అంతర్జాతీయ రైల్వే ఫుట్‌బాలర్ వీరుబాబులను టికెట్ చెకింగ్ స్టాఫ్ ఘనంగా సత్కరించారు. రైల్వే స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ పండా, స్టేషన్ కమర్షియల్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ రైల్వే శాఖకు పీజేజే రాజు, వీరుబాబు విశేష సేవలు అందించారని కొనియాడారు. న్యాయవాది పట్టా పుచ్చుకుని సాధారణ ఉద్యోగిగా రైల్వే శాఖలో చేరిన పీజేజే రాజు అనతికాలంలోనే కార్మిక నాయకునిగా గుర్తింపు పొందారన్నారు. క్రీడాకోటాలో రైల్వే శాఖలోచేరిన వీరుబాబు సంతోష్ ట్రోఫీ, డురాండ్ కప్, ఐఎఫ్ఏ వంటి ప్రతిష్ఠాత్మక టోర్నీలతోపాటు నైజీరియా జరిగిన వరల్డ్ రైల్వే ఫుట్‌బాల్ టోర్నీలో భారతీయ రైల్వే జట్టుకు ప్రాతినిధ్యం వహించి కీర్తి పొందాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు టికెట్ చెకింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

దళారులు దరి చేరవద్దు

- ప్రజలు కూడా అప్రమత్తంగా మెలగాలి
- తహసీల్దార్ నాగభూషణరావు


వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్


దరఖాస్తులు పరిశీలిస్తున్న జడ్సీ రమణమూర్తి

విశాఖపట్నం : స్థానిక తహసీల్దార్ కార్యాలయం చుట్టూ దళారులు చేరితే సహించేది లేదని, దరఖాస్తుదారులు కూడా దళారుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ నాగభూషణరావు పేర్కొన్నారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో అందుబాటులో ఉంటూ గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించారు. ఆయా దరఖాస్తులు, వినతులు పరిశీలించి సంబంధిత సిబ్బందికి పంపారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ త్వరితగతిన ధ్రువపత్రాలను మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే జీవో 296 ప్రకారం ప్రభుత్వ భూముల్లో 100 గజాలలోపు ఇల్లు నిర్మాణం చేసుకున్న వారు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని, గతంలో దరఖాస్తులు చేసుకున్న వారందరికీ పట్టాలు అందజేసినట్టు తెలిపారు.

గ్రీవెన్స్ సమస్యలు పరిష్కరించాలి : జడ్సీ-4

విశాఖపట్నం : ప్రతి సోమవారం గ్రీవెన్సు కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అందే వినతులపై చర్యలు తీసుకోని అధికారులకు మెమోలు జారీ చేస్తామని నాలుగో జోన్ కమిషనర్ ఎస్.రమణమూర్తి హెచ్చరించారు. జోన్ పరిధిలో గల 19 వార్డుల ప్రజల నుంచి అధికంగా వినతులు అందుతున్నప్పటికీ అధిక సమస్యలు పరిష్కారం కాకపోవడంపై జడ్సీ సోమవారం సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని విభాగాల పనులు జోనల్ కమిషనరే చేయాలంటే అసాధ్యమన్నారు. జోన్ పరిధిలో యూసీడీ, రెవెన్యూ, ఎలక్ట్రికల్, టౌన్‌ప్లానింగ్ తదితర విభాగాలకు అందిన ఫిర్యాదులపై పరిష్కారం లేకపోవడంతో అర్జీదారుల నుంచి తీవ్రంగా అసంతృప్తి వ్యక్తమవుతున్నదన్నారు.

తక్షణమే పెండింగ్‌లో ఉన్న వినతులను పరిష్కరించాలని ఆదేశించారు. యూసీడీ విభాగం పనితీరుపై జడ్సీ పూర్తిగా అసంతృప్తిని వ్యక్తం చేసి, సంబంధిత ఏపీడీలను అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం గ్రీవెన్స్ నిర్వహించి వినతులు స్వీకరించారు.

'గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి'

విశాఖపట్నం: కల్లు గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని జిల్లా కల్లు గీత కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒనుం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆనందపురం గ్రామంలో భీమిలి నియోజకవర్గం కల్లు గీత కార్మికుల సంక్షేమ సంఘం ప్రత్యేక సమావేశం ప్రధాన కార్యదర్శి అంగటి రాము ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి 2017-2018 సంవత్సరానికి రూ.70 కోట్లు కేటాయించి అన్యాయం చేసిందన్నారు. మన రాష్ట్రంలో నాలుగు లక్షల కల్లుగీత కార్మిక కుటుంబాలు ఉన్నాయని, కేటాయించిన నిధులు ఎక్కడ సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి కనీసం వెయ్యి కోట్లు కేటాయించి ఆదుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

తారెత్తించిన ఎండలు


నిర్మానుష్యంగా ఉన్న జ్ఞానాపురం బీఆర్‌టీఎస్ రోడ్డు

జ్ఞానాపురం: నగరంలో సోమవారం ఉదయం నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంది. ఉదయం 7 గంటల నుంచి భానుడు ప్రతాపం చూపాడు. దీంతో జనం బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. సాయంత్రం 5 గంటల వరకు ఇదే పరిస్థితి ఉంది. ఆ తరువాత వాతావరణం చల్లబడడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. మధ్యాహ్నం ఎండ వేడికి జ్ఞానాపురం జంక్షన్ జనసంచారం లేక నిర్మానుష్యంగా ఉంది. కాన్వెంట్ జంక్షన్, చావుల మదుం కూడలి, జ్ఞానాపురం, రైల్వే స్టేషన్ కూడలి, స్టేషన్ రోడ్లు వెలవెలబోయాయి. సాయంత్రం 5 గంటల తరువాత జనసంచారం కనిపించింది.


భోజనం వడ్డిస్తున్న ఆందోళనకారులు

మద్యం దుకాణం వద్ద వంటా వార్పు

జ్ఞానాపురం: స్దానికంగా ఉన్న మద్యం దుకాణాలను సుదూర ప్రాంతానికి తరలించాలంటూ జ్ఞానాపురం వాసులు చేపడుతున్న ఉద్యమం సోమవారం నాటికి 41వ రోజుకు చేరింది. ఆందోళనకారులు మద్యం దుకాణాల వద్ద బైఠాయించడమే కాకుండా అక్కడే వంటా వార్పు చేశారు. మధ్యాహ్నం అక్కడే భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరోతి చిన్నకుమార్, వి.వేలాంగిణిరావు, వంక సంజీవరావు, రాజేంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


స్వచ్ఛ భారత్ నిర్వహిస్తున్న దృశ్యం

రైల్వే స్కూల్‌లో స్వచ్ఛ భారత్

జ్ఞానాపురం: రైల్వే స్టేషన్ సమీపాన ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల (రైల్వే స్కూల్)లో సోమవారం విశాఖ కంటైనర్ టెర్మినల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించారు. పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో టెర్మినల్ జనరల్ మేనేజర్ హెచ్‌ఆర్ ఏఎల్‌ఎన్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయిని బి.హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్న ఆలయాలను దత్తత తీసుకోవాలి

విశాఖపట్నం: రాష్ట్రంలో పెద్ద ఆలయాలలో ఒకటైన సింహాచల వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో జిల్లా మన్యం ప్రాంతంలోని చిన్న ఆలయాలను కనీసం రెండింటిని దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కోరారు. సింహగిరిపై అప్పన్నస్వామి సన్నిధిలో సోమవారం జరిగిన స్వాతినక్షత్ర నృసింహ హోమంలో సతీసమేతంగా పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. చిన్న ఆలయాలను దత్తత తీసుకోవటం ద్వారా అన్యమత ప్రచారాన్ని కొంతమేరకైనా నియంత్రించి, హైందవ ధర్మాన్ని కాపాడడానికి వీలుపడుతుందని అభిప్రాయపడ్డారు.


రోగిని పరిశీలిస్తున్న డాక్టర్ అర్జున్

అరుదైన చర్మవ్యాధితో కేజీహెచ్‌లో గిరిజనుడి చేరిక

మహారాణిపేట : అరుదైన చర్మవ్యాధితో పాడేరుకు చెందిన ఓ గిరిజనుడు కేజీహెచ్‌లో చేరాడు. పాడేరుకు చెందిన కె.ఈశ్వరరావు ఐదు నెలలుగా అరుదైన చర్మవ్యాధితో బాధపడుతున్నాడు. అతని చర్మంపై చిన్నచిన్న కురుపులుగా వచ్చి అవి మరింత తీవ్రమై శరీరమంతా వ్యాపించి నల్లగా మారిపోయాయి. ఏజెన్సీలోని పలువురు వైద్యులతో చికిత్స చేయించుకున్నా ఫలితం లేకపోవడంతో అతను సోమవారం కేజీహెచ్‌లోని చర్మవ్యాధుల విభాగంలో చేరాడు. అతనిని వైద్యులు పరీక్షించి ఆరోగ్యం నిలకడగానే ఉందని, చర్మవ్యాధి తప్ప మిగతా అవయవాలన్నీ సక్రమంగానే ఉన్నాయని తెలిపారు. ఇది అంటు వ్యాధి కాదని, భయపడాల్సిన పనిలేదని చెప్పారు. అతనిని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్‌తో పాటు పలువురు వైద్యులు పరీక్షించారు.

కేజీహెచ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మహారాణిపేట: చికిత్స పొందుతూ ఓ గుర్తు తెలియని వ్యక్తి కేజిహెచ్‌లో మృతి చెందాడు. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 25వ తేదీన తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఓ వ్యక్తి(48)ని 108 వాహనం ద్వారా కేజీహెచ్‌లో చేర్పించారు. ఆ సమయంలో అతని పేరు శ్రీనివాస్‌గా నమోదు చేశారు. అతను చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. అయితే అతని వివరాలు తెలియలేదు. అతని సంబంధీకులు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రతించాలని పోలీసులు కోరారు.


కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి వస్తున్న మూర్తియాదవ్

వుడా భూముల ఆక్రమణలపై ఫిర్యాదు

మహారాణిపేట: విశాఖ నగర అభివృద్ధి సంస్థ (వుడా)లో వందల కోట్ల రూపాయల విలువైన భూములు ఆక్రమణకు గురయ్యా యని వైసీపీ విశాఖ జిల్లా అధికార ప్రతినిధి పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. ఈ మేరకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను సోమవారం కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రెవెన్యూ కేటాయింపులలో ప్రభుత్వ భూములను తప్పుడు డాక్యుమెంట్లతో ల్యాండ్ పూలింగ్‌లో వుడాకు ఇచ్చి పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఇందులో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రమేయం ఉన్నట్టు స్పష్టమైందని, దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వుడా భూముల అక్రమ వ్యవహారాల కేసును సిట్‌కు బదలాయించి విచారణ చేయించాలని ఆయన కోరారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

సీతమ్మధార	9440190878	మురళీనగర్	9885388552
అక్కయ్యపాలెం	9177967694	మర్రిపాలెం	9948416655
కంచరపాలెం	7386125891	సీతంపేట	9440190878
తాటిచెట్లపాలెం	9393114030	మాధవధార	9951558663

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్ Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

దళారుల దరి చేరవద్దు

- ప్రజలు కూడా అప్రమత్తంగా మెలగాలి
- తహసీల్దార్ నాగభూషణరావు


వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్


గ్రీవెన్స్‌లో దరఖాస్తులు పరిశీలిస్తున్న జడ్సీ రమణమూర్తి

సీతమ్మధార : స్థానిక తహసీల్దార్ కార్యాలయం చుట్టూ దళారులు చేరితే సహించేది లేదని, దరఖాస్తుదారులు కూడా దళారుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ నాగభూషణరావు పేర్కొన్నారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో అందుబాటులో ఉంటూ గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించారు. ఆయా దరఖాస్తులు, వినతులు పరిశీలించి సంబంధిత సిబ్బందికి పంపారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ త్వరితగతిన ధ్రువపత్రాలను మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే జీవో 296 ప్రకారం ప్రభుత్వ భూముల్లో 100 గజాలలోపు ఇల్లు నిర్మాణం చేసుకున్న వారు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని, గతంలో దరఖాస్తులు చేసుకున్న వారందరికీ పట్టాలు అందజేసినట్టు తెలిపారు.

గ్రీవెన్స్ సమస్యలు పరిష్కరించాలి : జడ్సీ-4

కంచరపాలెం : ప్రతి సోమవారం గ్రీవెన్సు కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అందే వినతులపై చర్యలు తీసుకోని అధికారులకు మెమోలు జారీ చేస్తామని నాలుగో జోన్ కమిషనర్ ఎస్.రమణమూర్తి హెచ్చరించారు. జోన్ పరిధిలో గల 19 వార్డుల ప్రజల నుంచి అధికంగా వినతులు అందుతున్నప్పటికీ అధిక సమస్యలు పరిష్కారం కాకపోవడంపై జడ్సీ సోమవారం సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని విభాగాల పనులు జోనల్ కమిషనరే చేయాలంటే అసాధ్యమన్నారు. జోన్ పరిధిలో యూసీడీ, రెవెన్యూ, ఎలక్ట్రికల్, టౌన్‌ప్లానింగ్ తదితర విభాగాలకు అందిన ఫిర్యాదులపై పరిష్కారం లేకపోవడంతో అర్జీదారుల నుంచి తీవ్రంగా అసంతృప్తి వ్యక్తమవుతున్నదన్నారు.

తక్షణమే పెండింగ్‌లో ఉన్న వినతులను పరిష్కరించాలని ఆదేశించారు. యూసీడీ విభాగం పనితీరుపై జడ్సీ పూర్తిగా అసంతృప్తిని వ్యక్తం చేసి, సంబంధిత ఏపీడీలను అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం గ్రీవెన్స్ నిర్వహించి వినతులు స్వీకరించారు.


మహిళలకు శిక్షణ అందిస్తున్న నిపుణులు

మహిళలకు ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

సీతంపేట : మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంలో అక్కయపాలెంలోని అబీద్‌నగర్‌లో గల ఉషోదయ చారిటబుల్ ట్రస్టులో టైలరింగ్, కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. సామాజిక అభివృద్ధి పథకం (సీడీటీపీ ఆఫ్ ఎంహెచ్‌ఆర్డీ) కింద ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు ట్రస్టు వ్యవస్థాపకులు మురళి తెలిపారు. టైలరింగ్‌లో వివిధ మోడల్స్‌లో కుట్టడం, కంప్యూటర్ కోర్సులో ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, ఫొటోషాప్ మొదలైన కోర్సులను నేర్పిస్తున్నారు. కంప్యూటర్ కోర్సులు నాలుగు నెలల వ్యవధి, టైలరింగ్‌కు మూడు నెలల వ్యవధిలో కోర్సులో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. కోర్సులో చేరేవారు నేరుగా ట్రస్టు వద్దకు వచ్చి తమ దరఖాస్తులను లిఖిత పూర్వకంగా సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు ఫోన్ : 9618681199లో సంప్రదించాలన్నారు.

చంద్రన్న బీమా పరిహారం అందజేత

మర్రిపాలెం : జీవీఎంసీ 40వ వార్డులోని మర్రిపాలెం గవరవీధికి చెందిన పోలిశెట్టి సూర్యనారాణ సుమారు మూడు నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చంద్రన్న బీమా కింద మంజూరైన రూ.4.95 లక్షలను అతడి కుటుంబానికి ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు సోమవారం అందజేశారు. గతంలో రూ.ఐదు వేలు అందించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మహారాణివీధికి చెందిన చెవిటి కృష్ణ ఇటీవల మృతి చెందడంతో చంద్రన్న బీమా కింద అతడి కుటుంబానికి రూ.30 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 40, 39వ వార్డుల బీజేపీ అధ్యక్షులు కాళ్ల ఆదిబాబు, సనపల రామకృష్ణ, బీజేపీ నగర ఓబీసీ ప్రధాన కార్యదర్శి రోణంకి విజయచంద్రుడు, బీమామిత్ర టి.పద్మజ, మహిళ నాయకులు మాణిక్యమ్మ, గౌరి, సుశీల 40వ వార్డు బీజేపీ ప్రధాన కార్యదర్శి సదరం రామారావు తదితరులు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం : రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన షేక్ అన్సార్ వలీ కుటుంబానికి సోమవారం బీజేపీ 32వ వార్డు అధ్యక్షుడు మోకిని సత్తిబాబు ముస్లిం తాటిచెట్లపాలెంలో చంద్రన్న బీమా కింద రూ.ఐదు వేలు అందజేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ ఈ నెల 28న విజయనగరం సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో ముస్లిం తాటిచెట్లపాలెం ప్రాంతానికి చెందిన అన్సర్ వలీ మృతి చెందారన్నారు. మరో రూ.నాలుగు లక్షల తొంభై అయిదు వేలు త్వరలో ఆమె బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాయుడు, రఘునాథ్, ఎం.చినబాబు, ఎస్.సత్యనారాయణ, వాసు, బీమామిత్ర సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే నా లక్ష్యం : ఎమ్మెల్యే


శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

మర్రిపాలెం : ఉత్తర నియోజక అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పని చేస్తానని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు అన్నారు. నగర పరిధి 40వ వార్డు మర్రిపాలెం మహారాణివీధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.11.30 లక్షలతో ఈ రోడ్డు నిర్మించనున్నట్టు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న వార్డుల్లో ఆయా సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 40, 39 వార్డుల బీజేపీ అధ్యక్షులు కాళ్ల ఆదిబాబు, సనపల రామకృష్ణ, బీజేపీ నగర ఓబీసీ ప్రధాన కార్యదర్శి రోణంకి విజయచంద్రుడు, 40వ వార్డు కార్యదర్శి సదరం రామారావు, మహిళ నాయకులు మాణిక్యమ్మ, తమ్మినేని పద్మజ, గౌరి, కాలనీవాసులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరదేశమ్మ సేవా సంఘం కార్యదర్శిగా సత్యశివరావు


అమ్మవారిని దర్శించుకున్న సత్యశివరావు, కమిటీ సభ్యులు

తాటిచెట్లపాలెం : రైల్వే న్యూకాలనీ-తాటిచెట్లపాలెం ఉన్న శ్రీపరదేశమ్మ సేవాసంఘం కార్యదర్శిగా నియమితులైన కోరాడ సత్యాశివరావుకు సోమవారం ఆలయ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సంఘానికి కార్యదర్శిగా వున్న పిట్టా రాజారావు ఇటీవల మృతి చెందడంతో సత్యశివరావు ఆ పదవిలో నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు బోర నూకరాజు రెడ్డి, అధ్యక్షులు దాడి శ్రీనివాసరావు, ఆలయ ప్రతినిధులు జీరు శ్రీనివాసరావు, జీఆర్కే రాజు, శీరం తాతాజీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పరదేశమ్మ ఆలయంలో సత్యశివరావు ప్రమాణ స్వీకారం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల పరిశీలన


కోడిగుడ్లను పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ రాజేశ్వరి

మర్రిపాలెం : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందజేస్తున్న కోడిగుడ్లు నాసిరకం, చిన్నవిగా ఉన్నాయంటూ ఫిర్యాదులు రావడతో నగరంలోని అర్బన్-1 పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఐసీడీఎస్ అర్బన్-1 సూపర్‌వైజర్ కె.రాజేశ్వరి తెలిపారు. సోమవారం 40వ వార్డు పరిధి మర్రిపాలెంలోని జాకీర్‌హూస్సేన్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలోని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నసైజు కోడిగుడ్లను పంపిణీ చేస్తున్నమాట వాస్తవమేనన్నారు. అటువంటి కోడిగుడ్లను తిరిగి సంబంధిత కాంట్రాక్టర్‌కు పంపించి తగు చర్యలు తీసుకుంటామని అమె తెలిపారు. అలాగే ఇకపై ప్రతివారం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గుడ్ల నాణ్యతపై దృష్టి సారిస్తామన్నారు.

తాటిచెట్లపాలెం : అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లను ఐసీడీఎస్ విశాఖ అర్బన్-1 సీడీపీవో పద్మావతి, సూపర్‌వైజర్ నిర్మల పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం వారు ఆశీల్‌మెట్ట, ఎంటీపాలెం-1,2 కేంద్రాలు, వైఎస్ఆర్‌నగర్, సోనియాగాంధీ నగర్ కేంద్రాల్లో కోడిగుడ్ల బరువు పరిశీలించారు. కిలోకు 20 కోడిగుడ్లు వచ్చాయి. కోడిగుడ్ల పరిమాణం బాగుందని పీవో పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో సరుకులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.


కోడిగుడ్ల బరువు పరిశీలిస్తున్న సీడీపీవో పద్మావతి

తాగునీటి వృథాపై పట్టించుకునే వారే లేరే?

అక్కయ్యపాలెం : ముస్లిం తాటిచెట్లపాలెంలో తాగునీరు వృథాగా పోతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల తమకు వస్తున్న కుళాయిల ధార తగ్గిపోతున్నదని వాపోతున్నారు. కొన్ని నెలల నుంచి ఈ ప్రాంతంలో మంచినీరు రోడ్డు పాలవుతుందని పేర్కొంటున్నారు. తాగు నీరు రోడ్డుపై పారుతుందని జీవీఎంసీ అధికారులు, సిబ్బందికి చెప్పినా వారు పట్టించుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంచినీరు సరఫరా చేసే పైప్ లీక్ కావడంతో నీరు రోడ్డుపై పారుతుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఇక్కడ లీక్ అవుతున్న పైపును బాగు చేయాలంటే రైవాడ నుంచి సరఫరా అవుతున్న నీటిని నిలిపి వేయాల్సి వస్తుందని సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికైనా వృథాగా పోతున్న తాగు నీటిని అరికట్టాలని కోరుతున్నారు.

పెందుర్తిలో జోరుగా రిజిస్ట్రేషన్లు

పెందుర్తి: ఆగస్టు ఒకటో తేదీ నుంచి ప్రభుత్వం భూముల మార్కెట్ విలువ పెంచనున్న నేపథ్యంలో పెందుర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం 60 డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు జరిగాయి.భూముల క్రయ, విక్రయాదారులతో స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయం కోలహాలంగా మారింది. గడిచిన నాలుగు రోజుల్లో 250 పైగా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు జరిగాయి. రిజిస్ట్రేన్ల జోరుతో బ్యాంకులు, జెరాక్స్ సెంటర్లు, ఫొటో స్టూడియోలు, హోటళ్లు కిక్కిరిసిపోయాయి. కాగా నోట్ల రద్దు ప్రభావంతో స్థిరాస్తి వ్యాపారం మందగించడంతో గడిచిన పది నెలలు కాలంలో రిజిస్ట్రేషన్లు పెద్దగా జరగలేదని, గడిచిన నాలుగు రోజులుగా జోరందుకుందని ఆ శాఖ సిబ్బంది తెలిపారు.



పెందుర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

రెసిడెన్సియల్ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం

జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు



జీవో కాపీని చూపిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు

పరవాడ: తాణంలో ఎంజేపీఏపీ బీసీ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల కాపీని విలేకరులకు చూపించారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులు వుంటాయని, ఒక్కొక్క గ్రూపునకు 40 మంది చొప్పున విద్యార్థులు చేరడానికి అవకాశం కల్పించారని పేర్కొన్నారు. తాణం రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి కింజారపు అచ్చెంనాయుడు, పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాస్‌కు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు.

గ్రీవెన్స్‌కు 7 ఫిర్యాదులు

వేపగుంట: వేపగుంట జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 7 ఫిర్యాదులు అందాయి. వీటిలో ముఖ్యంగా 66వ వార్డు యల్లపు వానిపాలెంలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, 69వ వార్డు బంటాకాలనీలో డ్రైనేజీలకు మరమ్మతులు, వేపగుంట బీసీ కాలనీలో రహదారికి అనువుగా మెట్టు నిర్మాణం చేపట్టాలని, బంటాకాలనీలో విద్యుత్తు స్తంభాలు వేయాలని, 72వ వార్డు అప్పన్నపాలెం శ్మశాన వాటికలో రేకుల షెడ్డు, బోరింగ్, ప్రహరీ నిర్మించాలని శ్రీనివాసనగర్, గొల్లనారాయణపురం, అప్పన్నపాలెం కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. వీటిని సంబంధిత శాఖాధిపతులకు పంపించి చర్యలు చేపడతామని జడ్సీ నల్లి శివాజీ తెలిపారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

వేపగుంట: స్థానిక ప్రభుత్వ పాఠశాలకు చెందిన 11 మంది ఉపాధ్యాయులు వేరే పాఠశాలకు బదిలీ కావడంతో వారికి సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, ప్రాధానోపాధ్యయుడు జె.జానీ వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. హెచ్ఎం జానీ మాట్లాడుతూ ఎనిమిదేళ్లగా వేపగుంట విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వివిధ సైన్స్, ఆటల పోటీల్లో పాల్గొని పాఠశాల కీర్తిని పెంపొందించడంలో బదిలీ అయి వెళ్లిపోతున్న ఉపాధ్యాయులు ఎంతగానో కృషిచేశారన్నారు. ముఖ్యంగా పప్పల ప్రసాదరావు, త్రినాథరావు, రమేష్‌బాబు, సత్యనారాయణ, గంగాధరరావు, శ్రీనివాస కుమార్, భానుమతి, ఇందిర, తారకేశ్వరి తదితర ఉపాధ్యాయులు కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమరనాథ్, ప్రేమకుమారి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీడీపీ స్థానిక నేతలు గంట్ల పెంటారావు, లెక్కల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బోరుకు చప్టా నిర్మించరూ..

పెందుర్తి: సుజాత నగర్ సమీప ఆంజనేయుల నగర్ వద్ద గల తాగునీటి బోరుకు చప్టా లేకపోవడంతో నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. బోరు కింద బురదమయంగా ఉండడంతో బిందెలు పెట్టుకునేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వృథా నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో పాదచారులు, వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.



చప్టాలేని బోరు



కార్యక్రమంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం సురేఖ

పనిచేసేవారికి ఎల్లప్పుడూ గుర్తింపు

పరవాడ: పనిచేసే ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని పరవాడ జడ్పీ బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని సురేఖ పేర్కొన్నారు. పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన 12 మంది ఉపాధ్యాయులకు సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చెర్మన్ పైలా హరీశ్, విశ్రాంతి ఉపాధ్యాయుడు కె.అప్పలరాజు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పార్వతీశం, కాశీవిశ్వనాథ్, జయలక్ష్మి, నాయుడు, ఇందిర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

ఆహారం వృథా కానియొద్దు..

పెందుర్తి: సాయి హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెందుర్తిలో గల లిటిల్ ఫ్లవర్స్ ఆంగ్ల పాఠశాలలో సోమవారం ఫుడ్ వేస్టేజ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్ట్ సభ్యులు ఆహారం వృథా కానీయొద్దని తెలిపారు. వృథా ఆహారాన్ని సేకరించి అన్నార్తులను ఆదుకుందామని పిలుపునిచ్చారు. వృథా ఆహారం గురించి ట్రస్ట్‌కు సమాచారం అందిస్తే తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంతెన పద్మావతి,ట్రస్ట్ సభ్యులు దాడి శ్రీను, పెతకంశెట్టి రాము, భానుయాదవ్, సిరిమల్లె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వవ్యాప్త మార్పులకు అనుగుణంగా బోధన

గీతం అధ్యక్షుడు డాక్టర్ ఎంవీవీఎస్‌మూర్తి



ప్రొఫెసర్ వి.కె.కుమార్‌ను సన్మానిస్తున్న గీతం విశ్వవిద్యాలయం అధ్యక్షుడు డాక్టర్ ఎంవీవీఎస్‌మూర్తి

సాగర్‌నగర్: ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్టర్ తదితర కోర్సుల్లో విశ్వవ్యాప్తంగా వస్తున్న మార్పులకనుగుణంగా బోధన చేయాలని, అప్పుడే విద్యార్థులు పోటీని తట్టుకోగలరని గీతం విద్యా సంస్థల అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ వి.కె. కుమార్ గౌరవార్థం సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. బోధనతోపాటు పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వడం, పరిశ్రమల అవసరాలను గుర్తించి కోర్సులలో మార్పులు చేయడం అవసరమని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అనేది కోర్సులలో అంతర్భాగంగా ఉన్నప్పుడే యువతకు అవకాశాలు పెరుగుతాయని గుర్తించాలన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ప్రాంగణాలను వివిధ రాష్ట్రాల విద్యార్థులను ఆకర్షించే విధంగా ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తామన్నారు. ప్రొఫెసర్ వి.కె.కుమార్ మార్గదర్శకంలో గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిందని ప్రశంసించారు. వీసీ ప్రొఫెసర్ ఎం.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ పదవీ విరమణ పొందినప్పటికీ ప్రొఫెసర్ వి.కె.కుమార్ సేవలను గీతం విశ్వవిద్యాలయం ఉపయోగించుకుంటుందని తెలిపారు. అనంతరం ఎంవీవీఎస్ మూర్తి చేతుల మీదగా ప్రొఫెసర్ వి.కె.కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.గంగాధరరావు, ప్రొ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ఫైనాన్స్ అధికారి కె.వి.గుప్తా, సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ



చంద్రన్న బీమా చెక్‌ను అందిస్తున్న దృశ్యం

పెందుర్తి: అసంఘటిత కార్మికులకు చంద్రన్న బీమా పథకం ఒక వరమని టీడీపీ 71వ వార్డు అధ్యక్షుడు అవగడ్డ అప్పలనాయుడు పేర్కొన్నారు. వార్డు పరిధి బీసీ కాలనీలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గొలగాని అప్పారావు భార్య మహేశ్వరికి చంద్రన్న బీమా పథకం చెక్ రూ.5వేలను సోమవారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కింతాడ త్రినాథరావు, నరవ అప్పారావు, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రి కోసం విజ్ఞప్తి

పరవాడ: ఫార్మాసిటీ ప్రాంతంలో కార్మికుల సౌకర్యార్థం వంద పడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని సీటూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు విశాఖపట్నం ఈఎస్ఐ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి.రామకోటిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఫార్మాసిటీలో సమారు 25 వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, దానికి ఆనుకుని వున్న ఇండస్ట్రియల్ పార్కులో మరో పది వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈప్రాంతంలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని సకాలంలో వైద్యం అందక కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఫార్మాసిటీలో గల అన్ని కంపెనీల్లో పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, వాటిని అమలు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీటూ నాయకులు రొంగలి రాము, జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.



ఈఎస్ఐ ఆర్‌జేడీ రామకోటికి వినతిపత్రం అందిస్తున్న సీటూ నేతలు

పైకప్పు లేని డ్రైనేజీలతో ప్రమాదాలు

- పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యంతో సమస్య
- పట్టించుకోని అధికారులు

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 42వ వార్డు పరిధిలో ఉన్న కాలువల పైకప్పు లేకపోవడంతో అవి ప్రమాదకరంగా మారాయి. శాంతినగర్, ఎన్ఏడీ ప్రాంతాల్లో ఉన్న బీఆర్‌టీఎస్ కాలువల్లో పూడికలు తీసేందుకు పారిశుధ్య సిబ్బంది పైకప్పులు తొలగిస్తున్నారు. అయితే పనులు పూర్తయినప్పటికీ పైకప్పులు వేయకుండా వదిలేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులతోపాటు ప్రయాణికులు ఫుట్‌పాత్‌లపై నడిచి వెళ్తుంటారు.

అయితే కొన్ని సందర్భాలలో వీరు ప్రమాదాల బారినపడి గాయాలపాలవుతున్నారు. అధికారులకు ఈ విషయమై స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తే ప్రమాదాలను నివారించవచ్చు.



42వ వార్డులో పైకప్పు లేకుండా ఉన్న డ్రైనేజీలు



మరో ప్రమాదం జరగకుండా జాగ్రత్త పడాలి
-అబ్బాస్, స్థానికుడు

కాలువలపై ఉన్న పైకప్పులు తొలగించడంతో అవి ప్రమాదకరంగా మారుతున్నాయి. గతంలో కాలువలో పడి నగరానికి చెందిన ఓ బాలిక మరిణించిన ఘటనను దృష్టిలో పెట్టుకుని అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో పైకప్పులు వెంటనే ఏర్పాటు చేయాలి.



పారిశుధ్య సిబ్బంది అలసత్వం
-మోహన్, స్థానికుడు

పారిశుధ్య సిబ్బంది పని తీరులో అలసత్వం కనపడుతున్నది. కాలువలు నిండిపోయే వరకు పూడికలు తొలగించరు. పూడికలు తొలగించాక పైకప్పులు వేయడం లేదు. కొన్ని ప్రాంతాల్లో పైకప్పులను శాశ్వతంగా తొలగించేస్తున్నారు. అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలి.


కాకరలోవలో ఏర్పాటుచేసిన సిమెంట్ విద్యుత్ స్థంభం

కాకరలోవలో విద్యుత్ స్తంభం ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సింధియా : జీవీఎంసీ 45వ వార్డు పరిధి కాకరలోవ కొండవాలు గ్రామంలోని విద్యుత్ స్తంభం పునాదులు తుప్పుపట్టి ప్రమాదకర పరిస్థితిపై ఎట్టకేలకు విద్యుత్‌శాఖాధికారులు మేల్కొని సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ప్రమాదకర పరిస్థితిలో విద్యుత్ స్థంభంపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితం కావటంతో విద్యుత్ శాఖాధికారులు పునరుద్ధరణ పనులు చేపట్టారు. పడిపోయే పరిస్థితిలో ఉన్న 34సి/7/1 ఇనుప విద్యుత్ స్తంభానికి కర్రను దన్నుగా ఉంచి కొద్ది రోజులు బిక్కుబిక్కుమని స్థానికులు భయాందోళనతో మెలాగాల్సి ఉండేదని తెలిపారు. ఎట్టకేలకు నూతన విద్యుత్ స్తంభ పునరుద్దరణ పనులు పూర్తిచేయటంతో స్థానికులంతా హర్షం వ్యక్తంచేస్తున్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలలో హెచ్‌పీసీఎల్ భేష్

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్


విజేతలకు బహుమతులను అందజేస్తున్న కమిషనర్ హరినారాయణన్

మల్కాపురం: సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నిత్యం హెచ్‌పీసీఎల్ అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడంతోపాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలను కూడా చేపట్టడం అభినందనీయమని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు.

స్వచ్ఛ భారత్ పక్షోత్సవాలు ముగింపు సందర్భంగా ఆయన సోమవారం ఉదయం హెచ్‌పీసీఎల్‌కు విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పదిహేను రోజులపాటు హెచ్‌పీసీఎల్ యాజమాన్యం పారిశ్రామిక ప్రాంతంలో స్వచ్ఛభారత్‌కు సంబంధించి అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేసిందని, ఇది ఎంతో అభినందనీయమని అన్నారు. ఇప్పటికే హెచ్‌పీసీఎల్ అనేక ప్రజాప్రయోజనాల కార్యక్రమాలను చేపట్టి అందరి నుంచి మెప్పు పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ అధికారులతోపాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిద పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

ఎలక్ట్రికల్ ఏడీఈగా సింహాచలం బాధ్యతల స్వీకారం



కంచరపాలెం : ఈపీడీసీఎల్ రెండో జోన్ కంచరపాలెం సబ్‌స్టేషన్ ఎలక్ట్రికల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా బి.సింహాచలం నాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నగర పరిధి పెదవాల్తేర్ సబ్‌డివిజన్ ఏడీఈగా పని చేసిన సింహాచలం నాయుడు బదిలీపై కంచరపాలెం వచ్చారు. ఇక్కడ ఏడీఈగా పని చేసిన పోలాకి శ్రీనివాస్‌ను ప్రభుత్వం ప్రధాన కార్యాలయానికి బదిలీ చేసింది. ఈసందర్భంగా సింహాచలంనాయుడు మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఏడీఈగా బాధ్యతలు చేపట్టిన నాయుడును డీఈ రాంబాబు, ఇతర సిబ్బంది అభినందించారు.

కనకమహాలక్ష్మికి విశేష పూజలు

విశాఖపట్నం: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణమాస ప్రత్యేక పూజల్లో భాగంగా సోమవారం అమ్మవారికి విశేష పూజలు జరిపారు. ఆలయ మండపంలో శ్రావణలక్ష్మికి ప్రత్యేక కుంకుమపూజలను ఉభయదాతలతో నిర్వహించారు.

ఆలయ మండపంలో విశేష హోమాలు, పూర్ణాహుతి నిర్వహించారు. అ మ్మవారికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో పంచామృతాభిషేకాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.


కుంకుమ పూజలు చేస్తున్న అర్చకులు

చంద్రన్న బీమా పరిహారం అందజేత

మర్రిపాలెం : జీవీఎంసీ 40వ వార్డులోని మర్రిపాలెం గవరవీధికి చెందిన పోలిశెట్టి సూర్యనారాణ సుమారు మూడు నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చంద్రన్న బీమా కింద మంజూరైన రూ.4.95 లక్షలను అతడి కుటుంబానికి ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు సోమవారం అందజేశారు. గతంలో రూ.ఐదు వేలు అందించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మహారాణివీధికి చెందిన చెవిటి కృష్ణ ఇటీవల మృతి చెందడంతో చంద్రన్న బీమా కింద అతడి కుటుంబానికి రూ.30 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 40, 39వ వార్డుల బీజేపీ అధ్యక్షులు కాళ్ల ఆదిబాబు, సనపల రామకృష్ణ, బీజేపీ నగర ఓబీసీ ప్రధాన కార్యదర్శి రోణంకి విజయచంద్రుడు, బీమా మిత్ర టి.పద్మజ పాల్గొన్నారు.


కోడిగుడ్లను పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ రాజేశ్వరి

అంగన్‌వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల పరిశీలన

మర్రిపాలెం : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందజేస్తున్న కోడిగుడ్లు నాసిరకం, చిన్నవిగా ఉన్నాయంటూ ఫిర్యాదులు రావడతో నగరంలోని అర్బన్-1 పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఐసీడీఎస్ అర్బన్-1 సూపర్‌వైజర్ కె.రాజేశ్వరి తెలిపారు. సోమవారం 40వ వార్డు పరిధి మర్రిపాలెంలోని జాకీర్‌హుస్సేన్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలోని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నసైజు కోడిగుడ్లను పంపిణీ చేస్తున్నమాట వాస్తవమేనన్నారు. అటువంటి కోడిగుడ్లను తిరిగి సంబంధిత కాంట్రాక్టర్‌కు పంపించి తగు చర్యలు తీసుకుంటామని అమె తెలిపారు.

ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

విశాఖపట్నం : మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంలో అక్కయపాలెంలోని అబీద్‌నగర్‌లో గల ఉషోదయ చారిటబుల్ ట్రస్టులో టైలరింగ్, కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. సామాజిక అభివృద్ధి పథకం (సీడీటీపీ ఆఫ్ ఎంహెచ్‌ఆర్డీ) కింద ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు ట్రస్టు వ్యవస్థాపకులు మురళి తెలిపారు. టైలరింగ్‌లో వివిధ మోడల్స్‌లో కుట్టడం, కంప్యూటర్ కోర్సులో ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, ఫొటోషాప్ మొదలైన కోర్సులను నేర్పిస్తున్నారు. కంప్యూటర్ కోర్సులు నాలుగు నెలల వ్యవధి, టైలరింగ్‌కు మూడు నెలల వ్యవధిలో కోర్సులో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. కోర్సులో చేరేవారు నేరుగా ట్రస్టు వద్దకు వచ్చి దరఖాస్తులను ఇవ్వాలన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9397870137 ikm.krishnamurty@gmail.com

జంక్షన్.. టెన్షన్

ప్రమాదకరంగా వుడా ఫేజ్ 1, యాదవ జగ్గరాజు పేట జంక్షన్లు

- ఏ వాహనం ఎటు నుంచి వస్తుందో తెలియక తికమక
- తరచూ ప్రమాదాలు


రద్దీగా ఉండే వుడా ఫేజ్ 1 జంక్షన్

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 58వ వార్డు వుడా ఫేజ్ 1 జంక్షన్, యాదవజగ్గరాజుపేట దరి వైజంక్షన్లు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఈ జంక్షన్ ఆరు మార్గాల రహదారి కావడంతో ఏ వైపు నుంచి ఏ వాహనాలు వస్తున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ కూడలిలో వేలాది మంది వీఎస్ఈజెడ్ కార్మికులు, ఆటోనగర్ కార్మికులు, ఉక్కు ఉద్యోగులు, రైల్ ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తారు. దీనికి తోడు ఈ రహదారిలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ కూడల్లో పలు వీఎస్ఈజెడ్ పరిశ్రమలు, ఆటోనగర్ పరిశ్రమలు, దువ్వాడ రైల్వే స్టేషన్ ప్రధాన మార్గం, మార్కెట్లు, అభయాంజనేయ స్వామి ఆలయం, పలు వైన్‌షాపులు కూడా వుండడంతో ఈ మార్గంలో ఎక్కువగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. ఇంత రద్దీగా వుండే కూడలిలో ఎటువంటి ట్రాఫిక్ నిబంధనలు తెలియజేసే బోర్డులు, డివైడర్, స్పీడ్ బ్రేకర్లు లేక పోవడంతో తరచూ పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఈ జంక్షన్‌లో ఏర్పాటు చేసినట్లయితే ప్రమాదాలు తగ్గే అవకాశాలు వున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


యాదవజగ్గరాజుపేట రహదారి

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



వీఎస్ఈ జెడ్, దువ్వాడ రైల్వే స్టేషన్‌కు వెళ్లేందుకు ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాలతో రద్దీగా వుంటుంది. ఆరు మార్గాలు కలయికతో వుండంతో ఎక్కువగా ట్రాఫిక్ సమస్య తలెత్తుంది. ఈ మార్గాల్లో స్పీడ్ బ్రేకర్‌లను ఏర్పాటుచేస్తే ప్రమాదాలను కొంత వరకు తగ్గించవచ్చు.

\- గెడా కృష్ణారావు, వుడా ఫేజ్ 1

పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు


చట్టివానిపాలెంలోని అమృత లింగేశ్వరస్వామి

ఆటోనగర్: జీవీఎంసీ 60వ వార్డు చట్టివానిపాలెం, ఆటోనగర్ శివాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరశర్మ పర్యవేక్షణలో అమృత లింగేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు చేశారు. ఆటోనగర్ శివాలయంలోని దుర్గా మల్లికార్జున స్వామి ఆలయంలో ఆరవెల్లి కృష్ణ శర్మ స్పటిక శివ లింగాన్ని బంగారు, వెండి ఆభరణాలతో, పూల దండలతో సుందరంగా అలంకరించారు.

వైభవంగా నంది విగ్రహ ప్రతిష్ట

అగనంపూడి: పాతఅగనంపూడి లింగాల తిరిగిడి వద్ద నవ గ్రహాలు, నంది విగ్రహ ప్రతిష్ట ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎన్టీఆర్ అయ్యప్ప పీఠం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో వేదపారాయణం నిర్వహించారు. మద్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

వేణుగోపాలుడికి మకర తోరణం బహూకరణ



బీసీ రోడ్డు : స్థానిక సీతారామ్ నగర్‌లో ఉన్న శ్రీసీతా రామకృష్ణ మహాలక్ష్మి సమేత అభయాంజనేయ స్వామి ఆలయంలోని శ్రీవేణుగోపాల స్వామికి కరజాడ ఆదినారాయణ, లక్ష్మి దంపతులు మకర తోరణం బహూకరించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు వాయిదా

ఉక్కుటౌన్‌షిప్: విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు విడుదల చేయవద్దంటూ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభా రాఘవులు కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. గతంలో జరిగిన వాదోపవాదాల అనంతరం కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. సోమవారం కూడా వాదోపవాదాలు జరిగాయి. ఆగస్టు 7కు కోర్టు వాయిదా వేసిందని కుంభా రాఘవులు తెలిపారు.



ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రతతో ఉక్కిరిబిక్కిరి అయిన జనం సోమవారం సాయంత్రం ఆకాశంలో దట్టమైన మబ్బులు కమ్ముకుని చల్లని గాలులు వీచడంతో ఊరట చెందారు.

\- పెదగంట్యాడ


ఆటోడ్రైవర్ ప్రసాద్‌ను అభినందిస్తున్న డీసీపీ రవికుమార్‌మూర్తి

ఆటోడ్రైవర్ నిజాయితీకి డీసీసీ అభినందనలు

గాజువాకటౌన్: తన ఆటోలో ఓ మహిళ మరిచిపోయిన బ్యాగ్‌ను నిజాయితీగా తెచ్చి ఇచ్చిన ఆటోడ్రైవర్ ప్రసాద్‌ను జోన్-2డీసీపీ రవికుమార్ మూర్తి అభినందించారు. బ్యాగ్‌లో నాలుగు తులాల బంగారు ఆభరణాలు, రెండు సెల్‌ఫోన్‌లు ఉన్నప్పటికి వాటిని జాగ్రత్తగా తెచ్చి పోలీసులకు ప్రసాద్ అప్పగించాడు. ప్రసాద్ నిజాయితీని మెచ్చి డీసీపీ రవికుమార్ మూర్తి నగదు బహుమతి అందజేసి అభినందించారు. ఆటోడ్రైవర్‌లు నిజాయితీగా వ్యవహరించి ప్రయాణికులకు సేవలందించాలని ఆకాంక్షించారు. చినముషిడివాడ ప్రాంతానికి చెందిన వై.సత్యకుమారి ఈ నెల 29న ఆటోలో ప్రయాణించి పాతగాజువాక ప్రాంతంలో ఓ ఆటోలో తన బ్యాగ్‌ను మరిచిపోయింది. ఈ బ్యాగ్‌ను ఆటోడ్రైవర్ ప్రసాద్ పోలీసులకు అప్పగించాడు.

ఏయూ డాక్టరేట్ అందుకున్న రమేశ్‌కు సత్కారం



అగనంపూడి: విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగాధిపతిగా పనిచేస్తున్న సుసర్ల రమేశ్ ఆంధ్రాయూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది సోమవారం ఘనంగా సత్కరించారు. స్పెషల్ ఎకనామిక్ జోన్ ఇన్ ఇండియా విత్ రిఫరెన్స్ టు విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను ఏయూ ఆయనకు డాక్టరేట్ అందజేసిన విషయం తెలిసిందే. దీనిని పురస్కరించుకుని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆయనను సత్కరించారు. రమేశ్ భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేయాలని ప్రిన్సిపాల్ శేషారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్ పీఎస్ రవీంద్ర, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఉక్కు నిర్వాసిత పాడి రైతులను ఆదుకోవాలి

అగనంపూడి: అగనంపూడి ఉక్కు నిర్వాసిత పాడి రైతులకు విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఉక్కు జీఎం మహాపాత్రోను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. సుమారు 50 మంది రైతులు ఉపాధి లేకపోవడంతో స్థానిక వీఎస్‌జీహెచ్ రహదారి పక్కన పాకలు వేసుకుని ఆవులు, గేదెలు మేపుతున్నారని, వీటి ద్వారా పాలును అమ్ముకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారని చెప్పారు. ఇటీవల ఉక్కు యాజమాన్యం పాడి రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పాకలను కూల్చివేశారని, దీని కారణంగా నిర్వాసిత రైతులకు ఉపాధి లేకుండా పోతుందన్నారు. జీఎంను కలిసిన వారిలో గంధం వెంకటరావు, బలిరెడ్డి సత్యనారాయణ, మరిశా రామచంద్రరావు ఉన్నారు.

కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి

పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక ప్రాంత వాసుల డిమాండ్

ఆటోనగర్: కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆటోనగర్ పారిశ్రామిక ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ఫకీర్ తక్యా, యాదవజగ్గరాజు పేట, చుక్కవానిపాలెం గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ- ఎక్స్‌పేన్షన్ బ్లాకులోని పలు కర్మాగారాల నుంచి నిత్యం వెలువడుతున్న కాలుష్యం కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులు సంక్రమిస్తున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. రాత్రి పగలూ తేడా లేకుండా విడుదల అవుతున్న పొగ కారణంగా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని, తీవ్ర దుర్గంధం వ్యాప్తి చెంది ఊపిరి సలపడం లేదని వాపోతున్నారు. ఒక్కో రోజు ఒక్కో విధంగా నలుపు, తెలుపు రంగులతో పొగ వెలువడుతోందని, వేకువజామున చమురు మండిస్తున్నట్లు దట్టమయిన పొగ వ్యాప్తి చెందడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన చెందుతున్నారు. ఆయా పరిశ్రమల వైపుగా రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, పాదచారులు దుర్గంధాన్ని భరించలేక ముక్కు మూసుకుని ప్రయాణించ వలసిన దుస్థితి ఏర్పడుతోంది. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఏపీఐఐసీ సిబ్బంది తక్షణమే స్పందించి తీవ్ర వాయు కాలుష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.


ఈ- ఎక్స్‌పేన్షన్ బ్లాకులో దట్టమైన పొగ విడుదల చేస్తున్న కర్మాగారం

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: ఫిదా;
స్క్రీన్-2: నిన్ను కోరి
శ్రీకన్య స్క్రీన్-3: ఫిదా;
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నిన్ను కోరి; **లక్ష్మీకాంత్:** గౌతమ్ నందా
మోహిని(70ఎంఎం): గౌతమ్ నందా
మోహిని (35 ఎంఎం): గౌతమ్ నందా
మోహిని (మినీ): మాయామాల్
అరుణ(పెదగంట్యాడ): గౌతమ్ నందా
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): గౌతమ్ నందా
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): గౌతమ్ నందా
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: గౌతమ్ నందా (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్క్రీన్2:** ఫిదా; **స్క్రీన్3:** గౌతమ్ నందా(11.00, 6.30) నిన్నుకోరి (2.15, 9.45)

దెయ్యాల కొంపలా అతిథిగృహం



బీచ్ రోడ్డులో ఉన్న అటవీ శాఖ గెస్ట్‌హౌస్

విశాలాక్షినగర్: పదేళ్ల క్రితం అటవీ, ఇతర శాఖల వీవీఐపీలు, వీఐపీలు వచ్చినప్పుడు చక్కని అతిథ్యం అందించే ఆ గృహం ఇప్పుడు తుప్పల చాటున బూతు బంగ్లాను తలపిస్తోంది. వినియోగించే నాథుడు లేక, పట్టించుకున్న వారు కరువై దెయ్యాల మేడలా మారింది. ఎక్కడికక్కడ నిర్మాణం దెబ్బతిని ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు ఆశ్రయం ఇచ్చే భవనమైపోయింది. బీచ్ రోడ్డులో భీమిలివైపు వెళ్లే దారిలో విశాలాక్షినగర్ (జోడుగుళ్లపాలెం)లో ఉన్న అటవీ శాఖ అతిథి గృహం దుస్థితి ఇది. వివరాల్లోకి వెళితే... కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, జిల్లా అటవీ శాఖ కార్యాలయం, జంతు ప్రదర్శనశాల, కంబాల కొండ, ఏనిమల్ రెస్క్యూసెంటర్ వంటి ప్రాముఖ్యత ఉన్న విభాగాలు విశాఖ నగరం కేంద్రంగా ఉండడంతో అటవీ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు తరచూ ఇక్కడికి వచ్చేవారు. ఎక్కడో ప్రైవేటు హోటల్స్, లాడ్జిల్లో ఉండడం వల్ల శాఖాపరంగా వేలు ఖర్చుతోపాటు కొన్ని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అటవీ శాఖ సొంత అతిథి గృహాన్ని నిర్మించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 1990లో జోడుగుళ్లపాలెం వద్ద బీచ్ రోడ్డును ఆనుకుని అతిథిగృహం నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మూడు అంతస్తులతో పలు ఆధునిక సదుపాయాలతో అతిథులకు చక్కని ఆతిథ్యం ఇచ్చేలా నిర్మాణం చేపట్టి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సముద్రం ఒడ్డున చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో కొండను ఆనుకుని నిర్మించిన ఈ గెస్ట్ హౌస్‌లో విశ్రాంతి తీసుకునేందుకు అప్పట్లో చాలామంది ఆసక్తి చూపించే వారని అధికారులు చెబుతారు. ఎనిమిదేళ్లపాటు అటవీ శాఖతోపాటు వివిధ విభాగాల అధికారులకు ఈ అతిథి గృహం చక్కని సేవలందించింది. కాలక్రమంలో అతిథిగృహం పట్ల నిర్లక్ష్యం మొదలై చివరికి పట్టించుకోని స్థాయికి చేరుకుంది. దీంతో భవనంలోని ఫర్నీచర్, ఇతర సదుపాయాలు పాడయ్యాయి. భవనం దెబ్బతిన్నది. తొమ్మిదేళ్లుగా అలాగే వదిలేయడంతో ప్రస్తుతం బూత్‌బంగ్లాలా మారింది. ఒకప్పుడు బీచ్ రోడ్డులో వెళ్లే పర్యటకులకు ఇది ఒక అందమైన ఇల్లుగా దర్శనమిచ్చేది. ఇప్పుడు ఒక పాడుపడ్డ భవంతిలా కనిపిస్తుంది. ఈ అతిథి గృహానికి సమీపంలో ఓ మద్యం దుకాణం ఉంది. దీంతో మందుబాబులు మద్యం సేవించేందుకు ఈ బంగ్లాను ఎంచక్కా వాడుకుంటున్నారు. అలాగే, రాత్రిపూట చీకటి కార్యకలాపాలకు దీన్ని కొందరు వేదిక చేసుకుంటున్నారు. రాత్రిపూట అటు వైపు చూడాలంటేనే మహిళలు భయపడి పోతున్నారు. చక్కని ప్రదేశంలో, ఎంచక్కని ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న ఈ భవనానికి మరమ్మతులు జరిపి ఆధునిక హంగులు కల్పిస్తే అటవీ శాఖకే కాదు, ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల విడిది గృహంగా అద్భుత సేవలు అందే అవకాశం ఉందని పలువురు సూచిస్తున్నారు. మూడు అంతస్తుల్లో ఉన్న భవనం పూర్తిగా దెబ్బతింది. శ్లాబ్‌లు కూడా పెచ్చులూడి భయం గొల్పుతున్నాయి. ఆవరణ అంతా పిచ్చి మొక్కలతో నిండిపోయింది. తొలుత భవనం ఆవరణలోని పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రపరచాలి. భవనానికి మరమ్మతులు జరిపించి ఆధునిక హంగులు కల్పించాలి. అటవీ శాఖ అధికారులు ఏం చేస్తారో చూడాలి.

బూత్ బంగ్లాలా మారిన భవనం

రాత్రయితే మందుబాబుల అడ్డా

అసాంఘిక కార్యకలాపాలూ జరుగుతున్నాయని ఆరోపణ





శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి

రెండో వార్డులో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ఆరిలోవ: గ్రేటర్ రెండో వార్డులో రూ.12 లక్షల వ్యయంతో చేపడుతున్న రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీధి రోడ్లన్నీ పాడైన విషయాన్ని స్థానిక నాయకులు తన దృష్టికి తేవడంతో జీవీఎంసీ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మంచినీటి సమస్య ఎదుర్కొంటున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తేగా నీటిసరఫరా విభాగం ఏఈ శేఖర్‌ని పిలిచి వెంటనే సమస్య పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ అప్పలనాయుడు, పార్టీ నాయకులు గాడి సత్యం, కార్యదర్శి లింగం సత్యనారాయణ, రాజారావు, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభం

వార్డులోని అంబేడ్కర్ కాలనీలో స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.వెంకటరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే వెలగపూడి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల భద్రత పెరుగుతుందని, దొంగతనాలు, చోరీలకు చెక్ చెప్పవచ్చన్నారు. స్థానికులను ఈ దిశగా చైతన్యపరిచిన వ్యాస్‌గౌడ్‌ను అభినందించారు. ఒమ్మి సన్యాసిరావు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయం ముందు లింక్‌వర్కర్ల ధర్నా



ఐసీడీఎస్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న లింక్ వర్కర్లు

ఎంవీపీ కాలనీ: సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ లింక్‌వర్కర్లు సోమవారం ఎంవీపీ కాలనీలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పలువురు మాట్లాడుతూ 16 నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల జీతాలు పెంచిందని, అదేసమయంలో తమ జీతాలు పెంచక పోవడం అన్యాయమన్నారు. తమకు శిక్షణ అందజేసి పనిపై స్పష్టత ఏర్పర్చాలని, యూనిఫాం ఇవ్వాలని, అర్హులకు పదోన్నతి కల్పించాలని కోరారు. ధర్నాలో యూనియన్ ప్రతినిధులు ఎస్.అరుణ, ఎం.సూర్యకుమారి పాల్గొన్నారు.

పిఠాపురం కాలనీ అసోసియేషన్

నూతన కార్యవర్గం

విశాఖపట్నం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం వుడా కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షునిగా డాక్టర్ వి.కళ్యాణరామ్, ఉపాధ్యక్షునిగా కె.విజయ్‌కుమార్, కార్యదర్శిగా ఎన్.నరసింగరావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.హనుమంతురావు, కోశాధికారిగా టి.రాంబాబు ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కె.మోహనరావు, కళ్యాణచక్రవర్తి, చక్రపాణి, పద్మిని, కరుణ్‌కుమార్ ఎన్నికయ్యారు.

పదవీ విరమణ చేసిన ఎంవీపీ జోన్ ఏఎస్ఐకి సత్కారం

ఆశీల్‌మెట్ట: ఎంవీపీ జోన్ ఏఎస్ఐగా పనిచేసి పదవీ విరమణ చేసిన భీమ్‌నాయుడు దంపతులను సోమవారం అధికారులు సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ రామచంద్రరావు మాట్లాడుతూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించే భీమ్‌నాయుడును కొత్త ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఒకే స్టేషన్‌లో పన్నెండేళ్లపాటు పనిచేయాలంటే ఎంతో నేర్పు ఉండాలని, ఆ నేర్పు భీమ్‌నాయుడును సొంతమన్నారు. ఎవరైనా ఉద్యోగాన్ని ఇష్టంతో చేసినప్పుడే ఇటువంటివి సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరని, కొందరు రిటైర్ అయినప్పుడు ఏదో తెలియని లోటు అనిపిస్తుందన్నారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ తనకు సహకరించిన అధికారులు, తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీపీ జోన్ సీఐ మహేశ్వరరావు, ట్రాఫిక్ సీఐ దుర్గాప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



ఏఎస్ఐ దంపతులను సత్కరిస్తున్న అధికారులు

మంచి స్నేహితులు దేవుడిచ్చినవరం

ఆశీల్‌మెట్ట: మంచి స్నేహితులు దేవుడు ఇచ్చిన వరం అని ఇన్నర్ వీల్ ఆఫ్ వాల్తేరు అధ్యక్షురాలు అరుణశ్రీ అన్నారు. అంతర్జాతీయ ఫ్రెండ్‌షిప్ డేను హోటల్ మేఘాలయలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణశ్రీ మాట్లాడుతూ ఎంత కష్టంలోనైనా స్నేహితునితో మాట్లాడితే భారం దిగినట్టవుతుందన్నారు. ఈ సందర్భంగా భర్త చనిపోయి ఇద్దరు ఆడపిల్లలతో ఉన్న సునిత అనే ఆమెకు రూ.16 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందించారు. పిల్లలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడంతో వారి వైద్యానికయ్యే ఖర్చు భరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పురుషుల భద్రతకు చట్టాలవసరమని జస్టిస్‌కు వినతి

పెదవాల్తేరు: పురుషుల భద్రతకు అవసరమైన విధంగా చట్టాల్లో మార్పు తీసుకు రావాల్సిన అవసరం ఉదని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్‌ను మెన్స వెల్ఫేర్ మినిస్ట్రీస్ కోరింది. ఆదివారం సాయంత్రం సర్క్యూట్ హౌస్‌లో న్యాయమూర్తిని మినీస్ట్రీస్ నిర్వాహకులు ఎం.శేషగిరిరావు వినతిపత్రం అందజేశారు. కొన్ని చట్టాల వల్ల పురుషులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎక్కువ సందర్భాల్లో చట్టం దుర్వినియోగం అవుతుండడమే ఇందుకు కారణమని న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా 498ఏ, 377, 376, 354, 506, 509, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయన్నారు. అందువల్ల ఈ చట్టాల్లో మార్పులు తేవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎటువంటి విచారణ జరపకుండా అరెస్టులు చేయడం తగదని, ఉన్నతాధికారుల అనుమతులు ఉండాలని కోరారు. దీనికి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ స్పందిస్తూ న్యాయశాఖ పరంగా చట్టాలలో ఆర్పులకు అవసరమైన విధంగా తాము ఈ డిమాండ్లను పంపడం జరుగుతుందన్నారు. అదే విధంగా పార్లమెంటులో చట్టాల మార్పులకు సైతం లేఖ రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు డేవిడ్ క్రాంతి, శంకరరావుతదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షునిగా పడాల రమణ

వెంకోజీపాలెం: ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షునిగా పడాల రమణ నియమితులయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వ్యవహరిస్తున్న రమణకు పార్టీ ఈ అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు పలు ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు రమణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం సమస్యలపై పోరాడుతూ, పేదలకు అండగా నిలబడే రమణ భవిష్యత్తులో మరింతగా ఎదగాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ట్రేడ్ యూనియన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సీపీఐ నాయకులు పడాల గోవింద్, జి.వామనమూర్తి, లంకా గోవింద్, అడ్డూరి శంకర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.



రమణను అభినందిస్తున్న ఉద్యోగులు

కురుపాం మార్కెట్‌కు పసిడి కళ

- కొనుగోలుదారులతో బంగారం దుకాణాలు కిటకిట
- శ్రావణ మాసం కావడంతో రద్దీ
- పనుల్లో స్వర్ణకారులు బిజీ

వన్‌టౌన్: విశాఖ పాతనగరంలోని కురుపాం మార్కెట్‌లో ఉన్న బంగారు షాపులు కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి. నిన్నటి, మొన్నటి వరకు ఆషాడమాసం కారణంగా వెలవెలబోయిన పసిడి దుకాణాలు శ్రావణ మాసం రాగానే కళకళలాడుతున్నాయి. ఈ ప్రాంతంలో సుమారు 300 బంగారు దుకాణాలు ఉన్నాయి. శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతాలు కారణంగా మహిళలు వరలక్ష్మి దేవి కాసుతో పాటు ఆభరణాలు కూడా కొనుగోలు చేస్తుంటారు. తొలి ఆషాడమాసం అనంతరం కొత్త అల్లుళ్లకు బంగారు ఆభరణాలు చేయిస్తుంటారు. దీంతో ఆభరణాల కొనుగోలుదారులు పెరిగారు. వన్‌టౌన్‌లోని బంగారు దుకాణాల నిర్వాహకులు కూడా వరలక్ష్మి కాసులు, వివిధ వెరైటీ మోడళ్లలో ఆభరణాలను అమ్మకాలకు సిద్ధం చేశారు. తాజాగా దుకాణాల్లో హాల్‌మార్క్ ఆభరణాలు విక్రయించాలని నిర్ణయించడం, హాల్‌మార్క్ ఆభరణాలపై తేడా ఉంటే బంగారు, వెండి వర్తకుల సంఘం బాధ్యత వహిస్తుందని ప్రకటించడంతో వ్యాపారాలు పుంజుకుంటున్నట్టు సంఘం ప్రతినిధులు చెబుతున్నారు.

స్వర్ణకారులకు ఊరట

శ్రావణమాసం ప్రారంభం కావడంతో ఈ ప్రాంతంలోని స్వర్ణకారులకు కొంత ఊరట లభించింది. వన్‌టౌన్ ప్రాంతంలో మూడు వేల మంది స్వర్ణకారులు జీవనం సాగిస్తున్నారు. అయితే బంగారు షాపుల్లో వెరైటీలు, లైట్ వెయిట్ ఆభరణాలపై మోజు, బంగారు ధరల్లో మార్పులు కారణంగా గత కొన్నాళ్లుగా పనులు లేకుండాపోయాయి. అలాగే ఆషాడ మాసం స్వర్ణకారులకు మరింత కుంగదీసింది. అయితే శ్రావణ మాసం కావడంతో ప్రస్తుతం స్వర్ణకారులకు పని దొరుకుతోంది. బంగారు షాపుల వారు కూడా స్వర్ణకారులకు కాసుల తయారీ వంటి పనులు అప్పగిస్తున్నారు. దీంతో స్వర్ణకారులు కూడా బిజీగా ఉంటున్నారు. అయితే గత ఏడాది కంటే పనులు గణనీయంగా తగ్గాయని స్వర్ణకార సంఘ ప్రతినిధులు చెబుతున్నారు.


కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న దుకాణం

పుంజుకున్న వ్యాపారాలు



శ్రావణమాసంలో ఇప్పుడిప్పుడే వ్యాపారాలు పుంజుకుంటున్నాయి. ఆషాడమాసం కారణంగా పసిడి వ్యాపారాలు తగ్గిపోయాయి. అయితే శ్రావణమాసం రావడంతో వ్యాపారాలు మొదలయ్యాయి. అంతేకాకుండా పసిడి దుఖానాల్లో హాల్‌మార్క్ కాసులు, అభరణాలు విక్రయిస్తున్నారు. హాల్‌మార్క్ కాసుల్లో తేడా ఉంటే మా అ సోసియేషన్ బాధ్యత వహిస్తుందని ప్రకటించడంతో మార్కెట్‌కు వచ్చే వినియోగదారులు సంఖ్య మరింత పెరుగుతుందని ఆశిస్తున్నాం.

- మారోజు శ్రీనివాస్, అధ్యక్షుడు, ది విశాఖపట్నం గోల్డ్, సిల్వర్ మర్చెంట్స్ అసోసియేషన్

శ్రావణమాసంపైనే ఆశలు



గత కొన్ని నెలులగా పనులు లేక స్వర్ణకారులంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్రావణ మాసం ప్రారంభంకావడంతో ఇప్పుడిప్పుడే స్వర్ణకారులకు పనులు దొరుకుతున్నాయి. స్వర్ణకారులకు ఈ నెలంతా చేతినిండా పని దొరికితే కష్టాల నుంచి కొంతవరకు గట్టెక్కుతారు. స్వర్ణకారులు చేసే బంగారు ఆభరణం నాణ్యతపై అపోహలు పడవద్దని వినియోగదారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. స్వర్ణకారుడు తయారు చేసిన ఆభరణంతో పాటు పసిడి నాణ్యత తెలిపే గోల్డ్ టెస్టింగ్ సెంటర్ సర్టిఫికెట్‌ను అందజేస్తున్న విషయాన్ని గ్రహించాలి.

- పక్కి కొండబాబు, సహాయ కార్యదర్శి, రాష్ట్ర స్వర్ణకార సంఘం


కుంకుమ పూజలు చేస్తున్న అర్చకులు

కనకమహాలక్ష్మికి విశేష పూజలు

వన్‌టౌన్: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణమాస ప్రత్యేక పూజల్లో భాగంగా సోమవారం అమ్మవారికి విశేష పూజలు జరిపారు. ఆలయ మండపంలో శ్రావణలక్ష్మికి ప్రత్యేక కుంకుమపూజలను ఉభయదాతలతో నిర్వహించారు. ఆలయ మండపంలో విశేష హోమాలు, పూర్ణాహుతి నిర్వహించారు. అ మ్మవారికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో పంచామృతాభిషేకాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.


కలెక్టర్‌ను కలిసి వస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు

'వేతన బకాయిలు చెల్లించాలి'

మహారాణిపేట : జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని పంచాయతీరాజ్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ సంస్థ యాజమాన్యం తమకు కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, తామంతా అవస్థలు పడుతున్నామన్నారు. వెంటనే జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు రవికుమార్, సభ్యులు సత్యసాయి, వై.నాయుడు, ప్రదీప్ తదితరులు ఉన్నారు.


మహిళలకు శిక్షణ అందిస్తున్న నిపుణులు

మహిళలకు ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

విశాఖపట్నం : మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంలో అక్కయపాలెంలోని అబీద్‌నగర్‌లో గల ఉషోదయ చారిటబుల్ ట్రస్టులో టైలరింగ్, కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. సామాజిక అభివృద్ధి పథకం (సీడీటీపీ ఆఫ్ ఎంహెచ్‌ఆర్డీ) కింద ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు ట్రస్టు వ్యవస్థాపకులు మురళి తెలిపారు. టైలరింగ్‌లో వివిధ మోడల్స్‌లో కుట్టడం, కంప్యూటర్ కోర్సులో ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, ఫొటోషాప్ మొదలైన కోర్సులను నేర్పిస్తున్నారు. కంప్యూటర్ కోర్సులు నాలుగు నెలల వ్యవధి, టైలరింగ్‌కు మూడు నెలల వ్యవధిలో కోర్సులో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. కోర్సులో చేరేవారు నేరుగా ట్రస్టు వద్దకు వచ్చి తమ దరఖాస్తులను లిఖిత పూర్వకంగా సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు ఫోన్ : 9618681199లో సంప్రదించాలన్నారు.


వీరుబాబు, రాజులను సన్మానిస్తున్న దృశ్యం

అంతర్జాతీయ ఫుట్‌బాలర్ వీరుబాబు, రాజులకు సన్మానం

విశాఖపట్నం (స్పోర్ట్సు): తూర్పుకోస్తారైల్వే, వాల్తేరు డివిజన్ కమర్షియల్ శాఖలో విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగ విరమణ చేసిన పీజేజే రాజు, అంతర్జాతీయ రైల్వే ఫుట్‌బాలర్ వీరుబాబులను టికెట్ చెకింగ్ స్టాఫ్ ఘనంగా సత్కరించారు. రైల్వే స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ పండా, స్టేషన్ కమర్షియల్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ రైల్వే శాఖకు పీజేజే రాజు, వీరుబాబు విశేష సేవలు అందించారని కొనియాడారు. న్యాయవాది పట్టా పుచ్చుకుని సాధారణ ఉద్యోగిగా రైల్వే శాఖలో చేరిన పీజేజే రాజు అనతికాలంలోనే కార్మిక నాయకునిగా గుర్తింపు పొందారన్నారు. క్రీడా కోటాలో రైల్వే శాఖలో చేరిన వీరుబాబు సంతోష్ ట్రోఫీ, డురాండ్ కప్, ఐఎఫ్‌ఏ వంటి ప్రతిష్ఠాత్మక టోర్నీలతోపాటు నైజీరియా జరిగిన వరల్డ్ రైల్వే ఫుట్‌బాల్ టోర్నీలో భారతీయ రైల్వే జట్టుకు ప్రాతినిధ్యం వహించి కీర్తి పొందాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు టికెట్ చెకింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

శివపార్వతులకు ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: స్థానిక బౌడరారోడ్డు రామలింగేశ్వర ఆలయంలో శివపార్వతులకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వి శేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. మురళీధర వీధిలోని శి వాలయం, కృష్ణాగార్డెన్స్ రామకృష్ణ ఆలయం తదితర ఆలయాల్లో స్వామివార్లకు ఇదే రీతిలో పూజలు చేశారు.


కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

ఫుట్‌పాత్ వ్యాపారులకు న్యాయం చేయండి

కలెక్టర్‌కు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వినతి

విశాఖపట్నం, జూలై 31(ఆంధ్రజ్యోతి): విశాఖ నగరంలోని రైల్వే క్వార్టర్స్‌కు ఎదురుగా ఫుట్‌పాత్‌పై గత ఇరవై ఏళ్లుగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని జీవనం సాగిస్తున్న 80 మందిని రైల్వేశాఖ అధికారులు వెంటనే దుకాణాలు ఎత్తివేయాలని వేధిస్తున్నారని, వ్యాపారులకు న్యాయం చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ కోరారు. ఈ మేరకు బాధితుల తరపున ఆయన కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

'విశ్వవ్యాప్త మార్పులకు అనుగుణంగా బోధన'

విశాఖపట్నం: ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్ తదితర కోర్సుల్లో విశ్వవ్యాప్తంగా వస్తున్న మార్పులకనుగుణంగా బోధన చేయాలని, అప్పుడే విద్యార్థులు పోటీని తట్టుకోగలరని గీతం విద్యా సంస్థల అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ వి.కె.కుమార్ గౌరవార్ధం సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. బోధనతో పాటు పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వడం, పరిశ్రమల అవసరాలను గుర్తించి కోర్సులలో మార్పులు చేయడం అవసరమని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అనేది కోర్సులలో అంతర్భాగంగా ఉన్నప్పుడే యువతకు అవకాశాలు పెరుగుతాయని గుర్తించాలన్నారు.



శిథిలావస్థలో ఉన్న సామాజిక భవనం



నాచుపట్టిన త్రాగునీరు కుళాయిలు

మారని సామాజిక భవనం తీరు..

కనీస సదుపాయాలు కరువు

కంపు కొట్టే పరిసరాలు..

దుర్భర స్థితిలో సామాజిక భవనం

మురళీనగర్ : జీవీఎంసీ 38వ వార్డు అల్లూరి సీతారామరాజునగర్‌లో ఉన్న సామాజిక భవనం దుర్భర స్థితిలో ఉంది. శిథిలమైన ఈ భవనం లోపల వెలగని దీపాలు, తిరగని ఫ్యాన్లు, కంపు కొట్టే మరుగుదొడ్లు కనిపిస్తాయి. ఈ సామాజిక భవనం జీవీఎంసీ ఆధీనంగా నడుస్తున్నది. ఈ వార్డులో ఏ ప్రభుత్వ కార్యక్రమం చేపట్టినా ఈ భవనంలోనే నిర్వహిసు ్తంటా రు. అయితే సౌకర్యాలు మాత్రం అథ మంగా ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. స్థానిక ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఓసారి ఇక్కడకు వచ్చినపుడు ఇక్కడ పరిస్థితులు చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. కనీస సదుపాయాలు కల్పించేం దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇది జరిగిన ఏడాది గడచినా స్పందించే వారే లేరు.

ఇక్కడ వంటశాల పశువుల శాలను తలపిస్తుంటుంది. వర్షం పడితే అంతే సంగతులు. నరకాన్ని మరిపిస్తుంది. మరుగుదొడ్ల పరిస్థితి చెప్పనక్కర్లేదు. వేలాడే తలుపులు, నీరు రాని పైపులు దర్శనమిస్తాయి. ఇక్కడ ఏర్పాటు చేసిన తాగునీరు కొళాయిల పరిస్థితి మరీ ఘోరం. నీరు తాగితే రోగాలు కొని తెచ్చుకోవడమే. నాచుపట్టిన కొళాయి గట్టుల మధ్య అప్పుడప్పుడు నీరు వస్తుంటుంది. జీవీఎంసీ అధికారులు నిర్వహణను స్థానిక కమిటీ సభ్యులకు అప్పగించడం, వారు సక్రమంగా నిర్వహణ చేపట్టకపోవడంతో సామాజిక భవనం దుస్థితికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.



అధ్వాన పరిస్థితిని తెలిపే భవన లోపలి భాగం

ఈ భవనానికి మరమ్మతులు చేయాలని పలుమార్లు జీవీఎంసీ అధికారులకు వినతిపత్రాలు అందించినా ప్రయోజనం లేకుండా పోయిందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సామాజిక భవనానికి సరైన రక్షణ కూడా లేదని, ప్రహరీ కూలిపోయినా పునర్నిర్మాణానికి ఎలాంటి చర్య లు చేపట్టలేదని స్థానికులు అంటు న్నారు.

సామాజిక భవనానికి మరమ్మతులు చేసేందుకు ప్రణాళికలు రూపొందించే సమయంలో స్థానికంగా ఉండే ఇంజనీరింగ్ అధికారులు బదిలీపై వెళుతుండడం, ఆ తరువాత వచ్చే వారు దీని గురించి పట్టించుకోకపోవడంతో పరిస్థితి 'ఎక్కడ వేసి గొంగళి..' చందంగా మారిం దని వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ సామాజిక భవనం మరమ్మతులకు చర్యలు తీసుకో వాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



శంకుస్థాపన చేస్తున్న బీజేపీ 39వ వార్డు అధ్యక్షుడు సనపల రామకృష్ణ

ఎస్ఆర్ నగర్‌లో రహదారి శంకుస్థాపన

మాధవదార : నగర పరిధి 39వ వార్డు మాధవధారలోని ఎస్ఆర్ నగర్ కాలనీలో రూ.7 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు సోమవారం బీజేపీ వార్డు అధ్యక్షుడు సనపల రామకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు దృష్టికి వార్డు సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దని ఎమ్మెల్యే పేర్కొన్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర నాయకులు రోణంకి విజయచంద్రుడు, వార్డు ప్రధాన కార్యదర్శి ఎస్.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహం నిర్వాహకుల అరెస్టు

తాటిచెట్లపాలెం : జనావాసాల మధ్య వ్యభిచార గృహం నిర్వహిస్తున్న ఇద్దరు నిర్వాహకులను సోమవారం ఆరెస్టు చేసినట్టు కంచరపాలెం పోలీసులు తెలిపారు. కైలాసపురంలోని సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్ సమీపంలో ఒక గృహాన్ని అద్దెకు తీసుకొని దివ్య, దుర్గశ్రీ, జి.సతీష్‌కుమార్ వ్యభిచార కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. దీనిపై సమాచారం అందడంతో పోలీసులు దాడి చేసి ఈ ముగ్గురిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

ఇద్దరు మహిళలకు గాయాలు

తాటిచెట్లపాలెం : జాతీయ రహదారిపై బిర్లా జంక్షన్ వద్ద సోమవారం ఉదయం రోడ్డుకు అడ్డంగా వచ్చిన వ్యక్తిని తప్పించే క్రమంలో మోటార్‌సైకిల్‌పై వెళుతున్న లక్ష్మి, తనూజ కింద పడి గాయాల పాలయ్యారు. వీరిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. కంచరపాలెం పోలీసులకు సమాచారం అందించారు.

ఎలక్ట్రికల్ ఏడీఈగా సింహాచలం నాయుడు బాధ్యతల స్వీకారం



కంచరపాలెం : ఈపీడీసీఎల్ రెండోజోన్ కంచరపాలెం సబ్‌స్టేషన్ ఎలక్ట్రికల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా బి.సింహాచలం నాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నగర పరిధి పెదవాల్తేర్ సబ్‌డివిజన్ ఏడీఈగా పని చేసిన సింహాచలం నాయుడు బదిలీపై కంచరపాలెం వచ్చారు. ఇక్కడ ఏడీఈగా పని చేసిన పోలాకి శ్రీనివాస్‌ను ప్రభుత్వం ప్రధాన కార్యాలయానికి బదిలీ చేసింది. ఈసందర్భంగా సింహాచలంనాయుడు మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఏడీఈగా బాధ్యతలు చేపట్టిన నాయుడును డీఈ రాంబాబు, ఇతర సిబ్బంది అభినందించారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న డీఈ శ్రీనివాసరావు

రూ.30 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు

సీతమ్మధార : గురుద్వార్ కూడలిలో గల ఐడీబీఐ బ్యాంక్ నుంచి ఎన్ఆర్ఐ ఆస్పత్రికి వెళ్లే మార్గం, 11వ వార్డు టీపీటీ కాలనీ ప్రధాన రహదారి, పీ అండ్ టీ కాలనీలో నీటి సరఫరా విభాగం కార్యాలయం ఎదురు రోడ్డు నుంచి లోటస్ పార్కు రోడ్డు నిర్మాణ పనులకు జీవీఎంసీ డీఈ శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.30 లక్షలతో సుమారు 700 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో హాట్‌మిక్స్ ప్రాసెస్ విధానంలో పనులు చేపడతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఈఈ వెంకటి, ఏఈ కుమార్‌రాజు, వర్క్ సూపర్‌వైజర్లు రవి, బద్రి, బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు శ్యామలదీపిక, సుహాసిని ఆనంద్, బీజేపీ వార్డు అధ్యక్షుడు బార్నాన సంజీవరావు, టీడీపీ వార్డు అధ్యక్షుడు గొంప ధర్మరావు, బీజేపీ నాయకులు డాక్టర్ సురేష్ సోమయాజులు, రుక్కుభాయి, టీడీపీ నాయకులు రాయిడు శ్రీను, కోట రమణ తదితరులు పాల్గొన్నారు.

గతుకులమయంగా గ్రీన్‌గార్డెన్స్ రహదారి



నడవడానికి వీలు లేని విధంగా తయారైన గ్రీన్‌గార్డెన్స్ ప్రధాన రహదారి

మర్రిపాలెం : జీవీఎంసీ 40వ వార్డు మర్రిపాలెంలోని గ్రీన్‌గార్డెన్స్ రహదారి గతుకులమయంగా మారింది. దీంతో ఆ రహదారినుంచి రాకపోకలు సాగించేవారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న పలు కాలనీల ప్రజలు మర్రిపాలెం వచ్చేందుకు ఈ రహదారి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ప్రధాన రహదారి గతుకులమయంగా మారడంతో ఆయా కాలనీలవాసులతో పాటు స్థానికులు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో ప్రయాణించే వాహనచోదకులు రోడ్డుపై ఉన్న గోతులు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలబారినపడి గాయాల పాలవుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

అధ్వానంగా మారిన రహదారి

సీతమ్మధార : నగర పరిధి 10వ వార్డు ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ఎదురుగా గల బాలయేసు చర్చ్ పక్కన గల రహదారి అధ్వానంగా మారింది. చర్చ్ పక్కనే గల కూడలిలో రోడ్డు మొత్తం కొట్టుకుపోవడంతో గొయ్యిలా మారింది. దీంతో అటుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ద్విచక్రవాహనదారులు అటుగా వెళుతూ రోడ్డు బాగా లేకపోవడంతో వాహనాలు బోల్తా పడి గాయాల పాలవుతున్నారు. స్మార్ట్‌సిటీలో ఇటువంటి రహదారులు ఏమిటంటూ వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



సీతమ్మధార బాలయేసు చర్చ్ పక్కన అధ్వానంగా మారిన రహదారి

ఆంధ్రజ్యోతి
5
పెందుర్తి
విశాఖ సిటీ। మంగళవారం 1 ఆగస్టు 2017
పెందుర్తి । సబ్బవరం । పరవాడ । వేపగుంట । లంకెలపాలెం । నరవ


ఫార్మా పునరావాస కాలనీలో మొక్కను తినేస్తున్న మేక
గొర్లెవానిపాలెం సమీపంలో నరికిన చెట్టు

వాళ్లు నాటుతారు... వీళ్లు నరికేస్తారు..

విద్యుత్ తీగలకు ఆటంకం అంటూ చెట్ల నరికివేత
పచ్చదనానికి తూట్లు...పట్టించుకోని అధికారులు

పరవాడ: పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం వనం-మనం, పచ్చదనం-పరిశుభ్రత అంటూ కార్యక్రమాలు చేపడుతోంది. గ్రామాలకు వెళ్లే రహదారులతో పాటు ప్రధాన రహదారుల కు ఇరువైపులా మొక్కలు నాటుతున్నారు. ఇప్పటి వరకు బాగానే ఉంది. తరువాతే అసలు సమస్య మొదలవుతుంది. ప్రధాన రహదారుల విద్యుత్ లైన్లు మొక్కల కొమ్మలు తాకడంతో సంబంధిత శాఖ సిబ్బంది మొక్కలను నిర్ధాక్షిణ్యంగా నరికివేస్తున్నారు. కొమ్మలను మటుకే నరకాల్సి ఉండగా, చెట్టును నరికేస్తున్నారు. మొక్కలు బాగోగులు చూడాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఇక్కడ పచ్చదనానికి తూట్లు పడుతూనే ఉన్నాయి. వనం - మనం కార్యక్రమం ఇక్కడ ప్రచార వేదికగా మారిందనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మండలాన్ని పచ్చదనంగా తయారు చేస్తామని ప్రజా ప్రతినిధులు ఉపన్యాసాలు ఇస్తున్నప్పటికీ వాటిని అమలు చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. రావాడ, వాడచీపురపల్లి, కలపాక, భరణికం, పెదముషిడివాడ, ఈబోనంగి తదితర పంచాయతీల్లో నాటిన మొక్కలే ఇందుకు నిదర్శనం. ఇందులో అత్యధిక శాతం రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ తీగలకిందే ఉన్నాయి. మొక్కలు నాటడం అందరికీ మంచిదే గాని నాటే ముందు భవిష్యత్తులో తలెత్తే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నాటితే మంచిదని ఆయా గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మొక్కలకు రక్షణ కరవు

వనం-మనం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు కొన్ని చోట్ల రక్షణ కరవైంది. మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయకపోవడంతో పశువులు, మేకలు వాటిని తినేస్తున్నాయి. దీంతో చాలా మొక్కలు పెరగకుండానే పశువులకు మేతగా మారిపోతున్నాయి. మొక్కలకు రక్షణ కల్పించాల్సిన ఉపాధి హామీ పథకం అధికారులు పట్టించుకోకపోవడంతో మొక్కలకు రక్షణ లేకుండా పోతోంది. మండల వ్యాప్తంగా చాలా వరకు మొక్కలకు రక్షణ లేకపోవడంతో కనుమరుగవుతున్నాయి.

కొమ్మలనే నరకాలి



విద్యుత్ తీగలకు అడ్డుతగులుతున్నాయన్న ఉద్దేశంతో విద్యుత్ శాఖ సిబ్బంది చెట్లను నరికేస్తున్నారు. దీని వల్ల పచ్చదనం కనుమరుగవుతుంది. కావున కొమ్మలనే నరకాలని కోరుతున్నాను.

-వర్రి నరసింహమూర్తి, పరవాడ

మొక్కలకు రక్షణేది?



ఉపాధి హామీ పథకం అధికారుల పర్యవేక్షణలో నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోయింది. చాల చోట్ల మొక్కలకు కంచె వేయకపోవడంతో పశువులు, మేకలు వాటిని తినేస్తున్నాయి. ఇలాగైతే మొక్కలు ఎలా పెరుగుతాయి. అధికారులు తక్షణమే దీనిపై దృష్టి సారించాలి.

-చీపురపల్లి ముకేశ్, పరవాడ

నేత్ర వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

సింహాద్రి ఎన్టీపీసీ జీజీఎం నవ్‌కుమార్ సిన్హా


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సింహాద్రి ఎన్టీపీసీ జీజీఎం నవ్‌కుమార్ సిన్హా

పరవాడ: నేత్ర వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని సింహాద్రి ఎన్టీపీసీ గ్రూప్ జనరల్ మేనేజర్ (జీజీఎం) నవ్‌కుమార్ సిన్హా సూచించారు. సింహాద్రి సామాజిక బాధ్యతలో భాగంగా శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో సోమవారం నాయుడుపాలెంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా తాము దృష్టి పెడుతున్నామని చెప్పారు. ప్రజారోగ్యానికి సింహాద్రి ఎప్పుడూ పెద్ద పీట వేస్తుందన్నారు. అనంతరం వైద్యురాలు శైలజ పర్యవేక్షణలో రోగులను పరీక్షించారు. మొత్తం 240 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా, వారిలో 60 మందిని కంటి శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు. మరో 60 మందికి కళ్లద్దాలు ఇచ్చేందుకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, సీఎస్ఆర్ డీజీఎం వేదేందర్, సర్పంచ్ కూండ్రపు రవణమ్మ, మాజీ సర్పంచ్ కూడ్రపు సన్యాసినాయుడు, శంకర్ ఫౌండేషన్ సిబ్బంది వెంకటరమణ, అరుణ్‌కుమార్, వెంకటరమణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


వాడచీపురపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవాహన ర్యాలీ

పరవాడ: మీజిల్స్ అండ్ రుబెల్లా (ఎంఆర్ వ్యాక్సిన్)పై వాడచీపురపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులచే సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. అలాగే కరపత్రాలను పంపిణీ చేశారు. 9 నెలల వయసు నుంచి 15 ఏళ్ల లోపు వయసు గల పిల్లలందరికీ తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని సీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి అజయ్‌చంద్ర సూచించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు పింఛన్‌దారుల సమావేశం

పరవాడ: ఈపీఎఫ్ 95 పింఛన్‌దారుల సమావేశాన్ని పరవాడ మరిడిమాంబ కల్యాణమండంలో మంగళవారం10 గంటలకు నిర్వహిస్తున్నట్టు బీఎంఎస్ నాయకుడు వాసుపల్లి సోమశేఖర్ తెలిపారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర పీఎఫ్ బోర్డు ట్రస్టీ మళ్ల జగదీశ్వరరావు హాజరవుతారని తెలిపారు. పీఎఫ్ పింఛన్‌దారులంతా సమావేశానికి విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

కంప్యూటర్ అధ్యాపకుడి నియామకం



అధ్యాపకుడితో హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది

పరవాడ: తాణం హైస్కూల్ విద్యార్థులకు కంప్యూటర్ విద్యను బోధించేందుకు గాను లుపిన్ ఫార్మా కంపెనీ అధ్యాపకుడిని నియమించింది. తాణం గ్రామానికి చెందిన హరీశ్‌ను అధ్యాపకుడిగా నియమించినట్టు లుపిన్ సీఎస్ఆర్ కో-ఆర్డినేటర్ అర్జున్ తెలిపారు. నెలకు రూ.7,500 జీతాన్ని లుపిన్ యాజమాన్యం చెల్లిస్తుందన్నారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ విషయాన్ని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు.


హిందీ టీచర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

హిందీ టీచర్‌కు సన్మానం

సబ్బవరం: ఎంతో మంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీయిలకు ఆదర్శవంతురాలుగా హిందీ టీచర్ వైజయంతీమాల నిలిచారని స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ఎస్ఎన్ మూర్తి అన్నారు. ఆపాఠశాలలో ఎనిమిదేళ్లుగా హిందీ ఉపాధ్యాయినిగా సేవలు అందించి పదవీ విరమణ(వీఆర్) చేస్తున్న జయంతీమాల సన్మానసభను సోమవారం పాఠశాల లో నిర్వహించారు. హెచ్ఎం మూర్తి మాట్లాడుతూ ఎంతో అనుభజ్ఞురాలైన జయంతీమాల పాఠశాల విద్యార్థులకు హిందీసబ్జెక్టుపై పటు సాధించేలా చేశారన్నారు. ఇంకా రెండేళ్ల సర్వీసు వుండగానే అనారోగ్య కారణంగా వలంటరీ రిటైర్మెంట్ తీసుకోవటం బాధాకరమన్నారు. ఆమె శేష జీవితంలో ఆ భగవంతుడు తోడైనడిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీడీ ఉమ, వైస్‌ప్రిన్సిపాల్ ఉమ, ఉపాధ్యాయులు బి.నారాయణమూర్తి, ఆర్.చంద్రమౌళి, మధుసూదనరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

16 మంది టీచర్ల బదిలీ

స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన 16 మంది ఉపాధ్యాయులు బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్తున్నట్టు పాఠశాల హెచ్‌ఎం ఎన్ఎస్ఎన్ మూర్తి సోమవారం విలేకరులకు తెలిపారు.


రోగులకు పండ్లు, రొట్టెలు అందిస్తున్న సంస్థ ప్రతినిధులు

ఘనంగా రౌతు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

లంకెలపాలెం: సహాయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రౌతు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా లంకెలపాలెంలో సంస్థ ప్రతినిధులు, మిత్రబృందం భారీ కేకు కట్ చేసి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం అగనంపూడి కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో రోగులు, గర్భిణులు, బాలింతలకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అప్పికొండ వెంకటరమణ, గుర్రం శంకరావు, యల్లపు సాంబశివరావు, అప్పికొండ నర్సింగరావు, రౌతు రామచంద్రరావు, రౌతు మూర్తి, గెంజి రమణ, వర్తక సంఘం అధ్యక్షుడు కొట్నీ శ్రీను, ఆస్పత్రి వైద్యులు అశోక్‌కుమార్, భారతి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం అందుబాటులోకి వచ్చేది ఎన్నడో?

- పరిష్కారం కాని స్థల వివాదం
- వినియోగంలోకి రాని భవనం
- లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా


లక్ష్మీనగర్‌లో నిర్మించిన కల్యాణ మండపం


శిథిలావస్థకు చేరిన మండపంలోని కొంతభాగం

గోపాలపట్నం: ప్రజాప్రయోజనార్థం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన కల్యాణ మండపం ఏళ్లు గడుస్తున్నా ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడటంతోపాటు మండపం శిథిలావస్థకు చేరుకుంది. వివరాల్లోకి వెళితే..నగర పరిధి 68వ వార్డు లక్ష్మీనగర్ శివాలయం ప్రాంగణంలో కల్యాణ మండపం నిర్మాణం చేపట్టాలని స్థానికులు చేసిన ప్రతిపాదనతో దశాబ్ద కాలంలో మూడుసార్లు శంకుస్థాపన జరిగిన తరువాత నాలుగేళ్ల క్రితం ఎట్టకేలకు నిర్మాణం చేపట్టారు. అయితే నిర్మాణం జరిగిన తరువాత మండపాన్ని ప్రారంభించి తాళం వేశారు. అప్పటి నుంచి నేటి వరకూ మండపం స్థానికులకు అందుబాటులోకి రాలేదు. దీంతో మండపంలోని తలుపులు, కిటికీలు చెదలు పట్టాయి. ఇక మండపంలోని గోడలు కొన్నిచోట్ల బీటలువారాయి. మరుగదొడ్లు పూర్తిగా శిథిలమాయ్యాయి. దీంతో స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మండపం కళ్లెదుట ఉన్నా అందుబాటులో లేకపోవడంతో స్థానికలు ఏ కార్యక్రమం చేట్టాలన్నా రహదారులనే ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో లక్షలాది రూపాయల ప్రజాధనంలో నిర్మించిన మండపం అందుబాటులోకి రాకుండా శిథిలావస్థకు చేరుతున్నా అధికారులు పట్టించుకో పోవడంతో స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

దేవాదాయ శాఖకు చెందిన స్థలం కావడంతో సమస్య

లక్ష్మీనగర్‌లోని శివాలయం దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నడుస్తుంది. దీంతో ఈ ఆలయ ప్రాంగణంలో ఉన్న స్థలం కూడా దేవదాయ శాఖ అధీనంలోనే ఉన్నట్టు సమాచారం. అయితే మండపం జీవీఎంసీ నిధులతో నిర్మాణం చేపట్టడం వలన నిర్వహణ ఎవరు చేపట్టాలి, ఎవరు అధీనంలో మండపం ఉంచాలి అనే పలు అంశాలపై స్పష్టత లేకపోవడంతో ఇప్పటివరకూ మండపం నిరుపయోగంగా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రాంతంలో ప్రజలకు మండపం అందుబాటులోకి తీసుకువచ్చి స్థానికుల అవసరాలకు తీసుకువస్తే బాగుటుందని స్థానికులు గతంలో పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో మండపాన్ని దేవాలయానికి అనుసంధానం చేయకుండా లక్ష్మీనగర్ రహదారికి ఆనుకుని ప్రధాన ద్వారం ఏర్పాటు చేసి స్థానికుల అవసరాలకు వినియోగించే దిశగా చర్యలు చేపడుతున్నట్టు సమాచారం. త్వరలో ఈ పని పూర్తయితే ఇబ్బందులు తీరినట్లేనని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


రహదారి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గోపాలపట్నం: నగర పరిధి 66వ వార్డు కొత్తపాలెం గ్రామంలోని సంతోష్‌నగర్, పద్మనాభనగర్ ప్రాంతాల్లో సుమారు 30 లక్షలతో చేపట్టనున్న రహదారులు, డ్రైనేజీల నిర్మాణం పనులకు వార్డు నేతలు సోమవారం శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు బి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు కృషితో వార్డులోని ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, పెండింగ్ పనులను కూడా ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ నగేష్, వార్డు నేతలు ఎన్.సోములు, మరడ ప్రదీప్, ఎం.విమల, కె.రాజ్యలక్ష్మి, చింతాడ పద్మావతి, పల్లా నూకరాజు, బల్ల రమణ తదితరులు పాల్గొన్నారు.


పాఠశాల సిబ్బందికి పుస్తకాలను అందజేస్తున్న అతిథులు

విద్యాభివృద్ధికి అందరూ కృషిచేయాలి

గోపాలపట్నం: విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని, విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ బెహరా సుభాకరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో విద్యార్థులకు మూడు వేల నోట్‌పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సుభాకరరావు మాట్లాడుతూ విద్యావంతులైన భావి భారతపౌరులే దేశపురోభివృద్ధికి, దేశ భవిష్యత్తుకు దిశా నిర్దేశకులని విద్యాభివృద్ధికి అందరూ కృషిచేసిననాడే సమాజం, తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో బెహరా విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ బెహరా విజయ చైతన్య, హెచ్ఎం స్వర్ణలత, స్థానిక నేతలు గునిశెట్టి శ్రీనివాస్, పాండురంగారావు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.


రవిప్రకాశ్‌ను సన్మానిస్తున్న వెంకటరమేష్

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

గోపాలపట్నం: అంకిత భావంతో పనిచేసేవారికి తప్పక గుర్తింపు లభిస్తుందని టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి, డీటీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాడి వెంకటరమేష్ అన్నారు. స్థానిక కొత్తపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపకుడు ఎం.రవిప్రకాష్ పదవీవిరమణ కార్యక్రమం పాఠశాలలో సోమవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటరమేష్, కొత్తపాలెం గౌరీ సేవాసంఘం, శ్రీకృష్ణదేవరాయ కాపు సేవాసంఘం సభ్యులు రవిప్రకాశ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సీహెచ్.కే.రాజేశ్వరరావు మాట్లాడుతూ సేవా తత్పరత, అంకితభావంతో విద్యాబోధన చేసే అధ్యాపకులు విద్యార్థుల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని అన్నారు.

అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

కార్మికుల ఆందోళన

శ్రీహరిపురం: గాజువాక ఆర్టీసీ డిపో వద్ద ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సుల డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లు మాట్లాడుతూ అద్దె బస్సులలో పనిచేస్తున్న అనేక మంది డ్రైవర్లకు తగిన జీతాలు ఇవ్వడం లేదని, దీనివలన ఆయా డ్రైవర్ల జీవితాలు చాలా కష్టంగా సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఓపక్క నిత్యావవసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నా తరుణంలో ఆ ధరలకు సరుకులను కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. ఆర్టీసీలో ఉద్యోగులు చేయాల్సిన పనిని కూడా హైర్‌బస్సులలో పనిచేస్తున్న వారు చేస్తున్నా ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం, నర్సీపట్నం (నాన్ స్టాప్), తిరుపతి, కడప, కర్నూలు, బస్సు డ్రైవర్లకు నెలకు 20 వేల రూపాయలు చొప్పున వేతనాలు చెల్లించాలని కోరారు. అలాగే అనేక సమస్యలు ఉన్నాయని ఈ సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని వారు కోరారు.

శివపార్వతులకు ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: స్థానిక బౌడరారోడ్డు రామలింగేశ్వర ఆలయంలో శివ పార్వతులకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. మురళీధర వీధిలోని శివాలయం, కృష్ణాగార్డెన్స్ రామకృష్ణ ఆలయం తదితర ఆలయాల్లో స్వామివార్లకు ఇదే రీతిలో పూజలు చేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు



ఎన్ఎఫ్‌బీఎస్ ప్రొసీడింగ్‌లను లబ్ధిదారులకు అందజేస్తున్న గణబాబు

గోపాలపట్నం: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తానని పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అన్నారు. గోపాలపట్నంలోని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ కేంద్రం కార్యాలయంలో జాతీయ కుటుంబ సంక్షేమ పథకం(ఎన్ఎఫ్‌బీఎస్)లో ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గణబాబు చేతులు మీదుగా ప్రొసీడింగ్‌లు అందించే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు వీఎస్ఎన్ మూర్తి యాదవ్, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సత్తిరాజు, కె.కనకుమార్, బి.ఉమ, స్థానిక నేతలు పి.రాజు, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఫుట్‌బాలర్ వీరుబాబు, రాజులకు సన్మానం


వీరుబాబు, రాజులను సన్మానిస్తున్న దృశ్యం

విశాఖపట్నం (స్పోర్ట్సు): తూర్పుకోస్తా రైల్వే, వాల్తేరు డివిజన్ కమర్షియల్ శాఖలో విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగ విరమణ చేసిన పీజేజే రాజు, అంతర్జాతీయ రైల్వే ఫుట్‌బాలర్ వీరుబాబులను టికెట్ చెకింగ్ స్టాఫ్ ఘనంగా సత్కరించారు. రైల్వే స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ పండా, స్టేషన్ కమర్షియల్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ రైల్వే శాఖకు పీజేజే రాజు, వీరుబాబు విశేష సేవలు అందించారని కొనియాడారు. న్యాయవాది పట్టా పుచ్చుకుని సాధారణ ఉద్యోగిగా రైల్వే శాఖలో చేరిన పీజేజే రాజు అనతి కాలంలోనే కార్మిక నాయకునిగా గుర్తింపు పొందారన్నారు. క్రీడా కోటాలో రైల్వే శాఖలో చేరిన వీరుబాబు సంతోష్ ట్రోఫీ, డురాండ్ కప్, ఐఎఫ్ఏ వంటి ప్రతిష్ఠాత్మక టోర్నీలతోపాటు నైజీరియా జరిగిన వరల్డ్ రైల్వే ఫుట్‌బాల్ టోర్నీలో భారతీయ రైల్వే జట్టుకు ప్రాతినిధ్యం వహించి కీర్తి పొందాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు టికెట్ చెకింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గాజువాక	9985411180	ఉక్కుటౌన్‌షిప్	9966240100
గాజువాక టౌన్	9985411688	అగనంపూడి	9160903339
కూర్మన్నపాలెం	9246673446	పెదగంట్యాడ	7386962447
అక్కిరెడ్డిపాలెం	9618114765	ఆటో నగర్	9030939948



సంతలో నేలపైనే దుకాణాలు ఏర్పాటు చేసిన దృశ్యం

- వర్షమొస్తే బురదమయం
- కనీస వసతులు కరువు
- పారిశుధ్యం అధ్వానం
- వినియోగదారులు, వ్యాపారులకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

ఇదేం సంత!

అగనంపూడి: కూరగాయలు, నిత్యావసర వస్తువుల కోసం అగనంపూడి, ఉక్కు నిర్వాసిత గ్రామాలతో పాటు సుమారు 30 గ్రామాల వాసులు స్థానిక జగన్నాథస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి బుధవారం నిర్వహించే వారపు సంతకు వస్తుంటారు. అయితే ఇక్కడ కనీస సదుపాయాలు లేక అవస్థలు పడుతున్నారు. దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ట్రస్ట్ పట్టించుకోపోవడంతో వినియోగదారులతో పాటు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా లక్షలాది రూపాయలు ఆశీలు రూపంలో ఆదాయం వస్తున్నా సౌకర్యాల కల్పనపై దేవాదాయశాఖ, ఆలయ ట్రస్ట్ అధికారులు దృష్టి పెట్టడం లేదు. దుకాణాల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో సిమెంట్ చప్టాలు నిర్మించకపోవడంతో నేలపైనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో వర్షం పడితే సంత ప్రాంగణమంతా బురదమయం కావడంతో వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అలాగే దుకాణాలపైన ఎటువంటి పైకప్పులు లేకపోవడంతో వాన, ఎండలోనే వ్యాపారాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. కొంత వ్యాపారులు సొంత ఖర్చులతో దుకాణాలపైన సిమెంట్ రేకులు ఏర్పాటు చేసుకున్నారు. స్థోమత లేనివారు ప్లాస్టిక్ కవర్లతో దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఎండ, వానలకు వీరికి కష్టాలు తప్పడం లేదు. సంతలో సౌకర్యాలు లేకపోవడం, వర్షం పడితే దమ్ముపట్టిన పొలాన్ని తలపిస్తుండడం, చేపలు, కోళ్ల వ్యర్థాలు అక్కడే పడవేయడంతో పరిసరాలు దుర్గంధభరితంగా ఉంటున్నాయి. దీంతో ఈ సంతకు రావడానికి వినియోగ దారులు వెనుకంజ వేస్తున్నారు. ఇప్పటికైనా ఇక్కడ సౌకర్యాలు కల్పిం చాలని విని యోగదారులు, వ్యాపారులు కోరు తున్నారు.

సౌకర్యాలు లేకపోయినా..

కనీస సౌకర్యాలు లేకపోయినా ఆశీల రూపంలో అధిక వసూళ్లు చేస్తున్నారు. ఏటా ఆశీలు వసూలు చేసేందుకు దేవాదాయశాఖ అధికా రులు వేలం పాటను నిర్వహించి కాంట్రాక్టర్‌కు అప్పగించి చేతులు దులిపేసుకుంటున్నారు. ఆ తరువాత వారు పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారం ఆశీలు వసూలు చేస్తున్నాడని వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. ఒక్కో దుకాణానికి రూ.20 నుంచి రూ.30 వసూలు చేయాల్సి వుండగా, రూ.50 నుంచి రూ.60 వసూలు చేస్తున్నారని వాపోతున్నారు.



కనీస సౌకర్యాలు కరువు

వారపు సంతలో కనీస సౌకర్యాలు కల్పించలేదు. మంచినీరు కరువే. సొంత ఖర్చులతో దుకాణంపై సిమెంట్ రేకులు ఏర్పాటు చేసుకున్నాం, ఆశీలు చెల్లిస్తున్నప్పటికీ సౌకర్యాలు కల్పించకపోవడం దారుణం. అధికారులు పట్టించుకోవాలి.

- శ్రీనివాసరావు, వ్యాపారి, అనకాపల్లి



పారిశుధ్యం ఘోరం

సంతలో పారిశుధ్యం క్షీణించింది. కోళ్ల, చేపల వ్యర్థాలు, కుళ్లిపోయిన కూరగాయలు ఇక్కడే పడవేస్తున్నారు. దీంతో ప్రాంగణమంతా దుర్వాసన వెలువడుతోంది. వర్షం పడితే సంతకు రావాలంటే నానా ఇబ్బందులు పడుతున్నాం. సంత ప్రాంగణం మొత్తం బురదమయం అవుతుంది.

- కరణం రాము, వినియోగదారుడు, పినమడక



డీఎన్ రావును సత్కరిస్తున్న దృశ్యం

డీఎన్ రావుకు ఘన సత్కారం

ఉక్కుటౌన్‌షిప్: పదవీ విరమణ చేసిన స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ప్రాజెక్ట్సు) డి.ఎన్.రావును సోమవారం ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ నేతృత్వంలో నాయకులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా డీఎన్ రావు మాట్లాడుతూ ప్లాంట్ ప్రగతిలో యాజమాన్యానికి కార్మిక సంఘ నాయకులు, కార్మికులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గంధం వెంకటరావు, నాయకులు నీరుకొండ రామచంద్రరావు, దేవులపల్లి సంపూర్ణం, ఎండి.రఫీ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటిన ఆర్.నాగరాజన్

ప్రతి ఉద్యోగి మొక్కలు నాటాలి

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్‌లో ప్రతి ఉద్యోగి ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఈడీ (సర్వీసెస్) ఆర్.నాగరాజన్ పిలుపునిచ్చారు. ట్రాఫిక్ విభాగం ఎంజీఎంవై యార్డ్‌లో నిర్వహించిన స్వచ్ఛభారత్ వారోత్సవాల ముగింపు సందర్భంగా విభాగంలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌లో ఒక టన్ను ఉక్కు ఉత్పత్తికి ఒక మొక్క నాటాలన్నదే సీఎండీ పి.మధుసూదన్ లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతున్నారని, ఇందుకు ప్రతి ఉద్యోగి సహకారం అందించి విరివిగా మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో జీఎం (లాజిస్టిక్స్) టీఎన్ కుమార్, కో-ఆర్డినేటర్ బీఎస్ రామకృష్ణ, యార్డ్ ఇన్‌చార్జి బి.భాస్కర్‌రెడ్డి, డీజీఎంలు డి.వి.జయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సత్యనారాయణకు సత్కరిస్తున్న దృశ్యం

రిటైర్డ్ హెచ్ఎంకు ఘన సత్కారం

పెదగంట్యాడ: జీవీఎంసీ 50వ వార్డు బాపూజికాలనీలోని ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ పదవీవిరమణ చేసిన సందర్భంగా ఆయనను సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ పులుసు జనార్దనరావు, ఎంఈవో శాంబశివరావు, ప్రభాకర్, ప్రకాష్, దీనాకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

పెదగంట్యాడ: పెదగంట్యాడ మండల పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో బదిలీ అయిన 55 మంది ఉపాధ్యాయులు నడుపూరు జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నడుపూరు హైస్కూల్‌లో 23 మంది, ఇస్లాంపేట పాఠశాలలో 19 మంది, గంగవరం పాఠశాలలో 13 మంది ఉపాధ్యాయులు బదిలీకాగా, వీరంతా సమావేశమై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. శ్రద్ధగా చదివి ఈ ఏడాది కూడా మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గిరి, కృష్ణవేణి, వేణుగోపాల్, నాయుడు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వెంకయ్యనాయుడును సత్కరిస్తున్న గాజువాక బీజేపీ నాయకులు

వెంకయ్యనాయుడికి సత్కారం

అక్కిరెడ్డిపాలెం: విశాఖకు వచ్చిన బీజేపీ ఉప రాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడును సోమవారం గాజువాక బీజేపీ నాయకులు విశాఖ విమానాశ్రయంలో కలిసి గజమాలతో సత్కరించారు. వెంకయ్యనాయుడిని సత్కరించిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు, జిల్లా నాయకులు పి.ఇంద్రసేనారెడ్డి, గాజువాక కన్వీనర్ గోళీ శంకరరావు, జి.మహేష్, దీనంకొండ కృష్ణంరాజు, జి.శంకరరావు వున్నారు.

సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తా..

- ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

పెదగంట్యాడ: నియోజకవర్గంలోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం 51వ వార్డులో పలు ప్రాంతాల్లో సుమారు రూ.2 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. దొమ్మేటివీధి, మొల్లివానిపాలెం, పాతఅయ్యనపాలెం, ముసలినాయుడుపాలెం, నీలాపువీధి, శీకువానిపాలెం, నెలిముక్కు, సీతానగరం, గొడ్డువానిపాలెం తదితర గ్రామాల్లో మల్టీప్లస్ కమ్యునిటీ హాల్స్, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏవైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగి ంచుకోవాలని సూచించారు. అంతకు ముందు వార్డు టీడీపీ నేతలు స్థానిక జంక్షన్ నుంచి వార్డు పరిసర ప్రాంతాల్లో భారీగా ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. మొల్లి పెంటిరాజు, పులి వెంకటరమణారెడ్డి, కోన చినఅప్పారావు, పెద్దాడ సోమునాయుడు, కిల్లాని ముసలయ్య, గంట్యాడ గోవిందరాజు పాల్గొన్నారు.